# THE
# ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLY DEBATES.

## OFFICIAL REPORT

*Thirty-third day of the First Session of the Andhra Pradesh Legislative Assembly*

## ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLY

*Friday, the 14th July, 1967.*

The House met at Half-past-Eight of the Clock.

[*Mr. Speaker in the Chair*]

## ORAL ANSWERS TO QUESTIONS.

### TRANSFER OF TEACHERS

381—

* 657 Q.—Sri P Sanyasi Rao (Visakhapatnam-2) :—Will the hon. Minister for Panchayati Raj be pleased to state

(a) whether it is a fact that 130 teachers have been transferred in Pendurti Panchayat Samithi, just before the elections, if so, the reasons therefor;

(b) whether such transfers have not affected the studies of the children and caused financial inconvenience to the teachers; and

(c) the reasons for posting husbands and wives at far off places against the G O, at the time of these transfers?

The Minister for Panchayat Raj (Sri T. Ramaswamy) :—(a) 103 teachers were transferred These teachers were transferred so as to accommodate the District Selection Committee candidates alloted by the Zilla Parishad, to arrange deputation of teachers for training in teaching of English, to provide promotions of teachers from Higher Grade to Secondary Grade etc.

(b) No such complaints have been received.

(c) Husbands and wives were posted in the same or in the near by schools, as far as possible

శ్రీ కె. గోవిందరావు (అనకాపల్లి):—సరిగా ఎలక్షన్సు ముందు ఎందుకు జరిగాయి

శ్రీ టి రామస్వామి.—ఎలక్షన్సు ముందు కాదు. 21–10–1966 తేదీన జరిగాయి

శ్రీ ఆర్. సత్యనారాయణరాజు (వర్పాపూర్).—అధ్యక్షా, రాష్ట్రంలో వివిధ ప్రాంతాలలో భార్యా భర్తలను వేరు వేరు స్థలాలకు ట్రాన్సుఫరు చేసిన సంఘటనలలో ఆ విధముగా చేసిన అధికారులపైన చర్యలు తీసుకొనడానికి ఆలోచిస్తారా?

Mr Speaker —Please put a separate question

Sri A Eswara Reddy (Tirupathi) —Is there any proposal with the Government to constitute an Ad Hoc Committee with the R D O as Chairman and the local M L A and the Deputy Inspector of Schools as members to transfer these teachers?

Sri T Ramaswamy —There is no such proposal, Sir

శ్రీ పి సుబ్బయ్య (ఎఱ్రగొండిపాలెం) —అధ్యక్షా, (సి) కి సమాధానం చెబుతూ "as far as possible" అన్నారు ట్రాన్సుఫరు చేయడానికి వీలులేదని జి వో. ఉండగా "as far as possible" యెందుకు అనాలి. ఆ జి వో ను సరిగా అమలు జరుపుతారా?

శ్రీ టి రామస్వామి —అంటే ఒకొక్క సారి అవకాశం లేకపోవచ్చు. ఒకే టీచరు ఉండవచ్చు లేక, యిద్దరు టీచర్సు మాత్రమే ఉన్నచోట భార్యా భర్తలను వేయడం మంచిది కాకపోవచ్చును ట్రాన్సుఫరు చేసిన సందర్భాలలో రెండు ఊర్లకు మధ్య అరమైలు, లేక ఒకమైలు, దూరం మాత్రమే ఉంటుంది.

శ్రీ సి వి. కె రావు (కాకినాడ) —మంత్రిగారు "as far as possible" అన్నారు దాని అర్థం యెంత దూరం పీలవుతుందో అంతదూరమని అనుకుంటాను అంతదూరం పోస్టుచేస్తున్నారనుకుంటున్నాను

[ నవ్వులు ]

శ్రీ టి రామస్వామి —"As far as possible" అంటే వీలయినంతవరకు అని అర్థంకాని అంత దూరమని కాదు, అధ్యక్షా

శ్రీ కె గోవిందరావు:—ఇక్కడ ప్రభుత్వం నిర్దేశించినటువంటి సూత్రాలకు భిన్నంగా ప్రభుత్వం యిచ్చిన జి. వో కు విరుద్ధముగా ట్రాన్సుఫర్సు పంచాయతి సమితులలో జరుగుతున్నప్పుడు ఆ టీచరు అపీలు చేసుకొనడానికి యెక్కడా అవకాశం లేదు. అందుచేత అపీలు చేసుకొనే అవకాశం కలుగజేస్తారా?

శ్రీ టి రామస్వామి:—ఈ పర్టిక్యులరు కేసులో అటువంటిది ఏమీ జరగలేదు. కాని జనరలుగా గవర్నమెంటుకు అపీలు చేసుకోవచ్చును గవర్నమెంటుకు కేన్సిలు చేయడానికి అధికారం ఉంది.

శ్రీ జి శివయ్య (పుట్టూరు) —ఎలక్షన్సు ముందు కాకపోయినా అక్టోబరులో జరిగింది. నాలుగు మాసాలు ముందర చేయడంవల్ల పిల్లకాయల చదువుకు యిబ్బంది కాబట్టి ఆ విధముగా చేసిన వారిపై చర్య తీసుకుంటారా?

శ్రీ టి. రామస్వామి:—అటువంటి పెద్ద యిబ్బంది కలిగినట్టు లేదు.

శ్రీ జి. శివయ్య:—ఆ విధముగా చేసినందువల్ల పిల్లకాయల చదువుకు యిబ్బంది రాదా యేమి?

శ్రీ టి. రామస్వామి,—ట్రాన్సుఫర్సు చేయవలసిన అగత్యం వచ్చింది కాబట్టి చేశారు.

### AUDIT IN KRISHNA ZILLA PARISHAD

382—

* 58 (B) Q—Sri K Ramanatham (Mudinepalli) —Will the hon Minister for Panchayati Raj be pleased to state

(a) whether the Government have any special connection with the allotment of funds, to the Krishna Zilla Parishad without audit for the last three years, and

(b) whether the Government are prepared to conduct audit at present, in case audit has not been done previously ?

Sri T Ramaswamy —(a) No, Sir.

(b) The audit of the Accounts of the Zilla Parishad, Krishna for all the years upto and including 1964-65 was conducted and audit reports have also been issued The audit for 1965-66 will be taken up by the District Inspector of Local Fund Accounts shortly.

(ఎ.) లేదు.

(బి) కృష్ణా జిల్లా తాలూకు అకౌంట్సు యొక్క ఆడిట్ 1964_66 సంవత్సరం వరకు ఆ సంవత్సరంతో కలిపి ఆడిట్ చేయడం అయినది. రిపోర్టు పంపించడం అయినది 1965_66 సంవత్సరం తాలూకు ఆడిటు త్వరలోనే తీసుకోబడుతుంది.

శ్రీ ఆర్. మహానంద (దర్శి):—జిల్లాపరిషత్తు అకౌంట్సు కంకరెంటు ఆడిటు కోసము క్రొత్తగా యల్. ఎఫ్. ఆఫీసులు శాంక్షను చేయాలనే ప్రభుత్వం ఆలోచనలో ఉన్నదా?

శ్రీ టి. రామస్వామి:—ఆలోచనలో ఉంది.

శ్రీ ఆర్. మహానంద —ఫైనాన్సు డిపార్టుమెంటు రికమెండు చేసినది పంచాయతిరాజ్ డిపార్టుమెంటులో పెండింగులో ఉన్నదని విన్నాను. దానిగురించి తొందరగా చేస్తారా?

శ్రీ టి. రామస్వామి.— అది ఆలోచనలో ఉంది.

శ్రీ ఎస్. రాఘవరెడ్డి (వర్థెకల్):—ఆడిటు నివేదిక వచ్చిందా? అందులో ఏమి లోపాలు సూచించారు.

శ్రీ టి రామస్వామి:—కొంచెం సీరియసుగా ఉన్నవి రెండు లోపాలు చెప్పారు. రెండు హైస్కూల్సు హెడ్మాస్టర్సు కొంత డబ్బు మిస్ అప్రోప్రియేటు చేశారు. 1,069 రూపాయలు, 98 రూపాయలు మిసప్రొప్రియేటు చేసినట్లు కనిపించింది. కలెక్టరుగారికి యాక్షను తీసుకోవాలని వ్రాశాము.

### MISAPPROPRIATION OF FUNDS IN KAKINADA ENGINEERING COLLEGE

383—

* 1086 Q— Sri C. V. K. Rao :— Will the hon. Minister for Education be pleased to state :

(a) whether the funds of Kakinada Engineering College Hostel, were being misappropriated, if so, the total amount and the persons involved in this, and

(b) whether the Government has taken any action in the matter, if so, the stage at which the matter lies ?

The Minister for Education (Sri T V Raghavulu) —(a) Yes Sir An amount of Rs 2,59,650-83 P is reported to have been defaulcated during the period 1961 to 1964 and the persons involved are the Manager of the Hostel and certain other persons who worked as Clerks in the Kakinada Government Engineering College Hostel during the above period.

(b) The investigation by Crime Branch, C I. D has since been completed and further action is being taken in the matter

(ఎ) అవునండి 2,59,650.83 రూపాయలు తాత్కాలికంగా ద్రవ్యాపహరణ జరిగినట్లు 1961-64 పీరియడులో కాకినాడ యింజనీరింగు కళాశాల హాస్టలులో దుర్వినియోగం జరిగినట్లు సి.ఐ డి. యిన్వెస్టిగేషనుద్వారా తేలినది దానికి సంబంధించినవారు హాస్టలు అకౌంటెంటు, మ్యానేజరు యిద్దరు గుమాస్తాలు వీరందరుకూడా దీనిలో ఉన్నారు.

Mr Speaker —Were the misappropriated amounts repaid?

శ్రీ టి. వి. రాఘవులు:—ఏమీ రీ పే కాలేదు.

మిస్టర్ స్పీకర్ —తాత్కాలిక అపహరణ అన్నారు

శ్రీ టి వి రాఘవులు. మొట్టమొదట యిన్వెస్టిగేషను చేసినప్పుడు అనుకున్నారు. తరువాత వచ్చే సూచనలు ఏమీలేవని తేలినది.

శ్రీ సి. వి. కె. రావు ·—అధ్యక్షా, ఈ డబ్బుఅంతాకూడా విద్యార్థులు డిపాజిట్ చేసుకున్నటువంటి డబ్బు. వర్కర్సు జీతాలకు యివ్వవలసిన డబ్బు యిన్ని లక్షలు అపహరించినవారిపైన చర్య తీసుకున్నారా? తదుపరి డబ్బు కలెక్టు చేసినవారికి యిప్పించేటట్లు చేస్తారా?

శ్రీ టి వి. రాఘవులు:—ఆ విషయం ఆలోచిస్తాము. దీనికి సంబంధించి కేసుపెట్టారు. అది ఫస్టుక్లాసు మాజిస్ట్రేటు దగ్గర ఉన్నది.

శ్రీ సి. వి. కె రావు·— హాస్టలు వార్డను క్రింద ఒక ప్రొఫెసరు ఉంటారు. వారిమీద యెందుకు చర్య తీసుకోలేదు.

శ్రీ టి. వి. రాఘవులు.—హాస్టలుకు ప్రిన్సిపాలు వార్డను కాని వారికిమాత్రం day-to-day అడ్మినిస్ట్రేషనుతో సంబంధం లేదు అపీలు అధికారం మాత్రం ఉంది. లెక్చరరు డిప్యూటీ వార్డను ఆయనను సస్పెండు చేయడం వారుకూడా కేసులో ఉన్నారు.

శ్రీ జి. శివయ్య:—అధ్యక్షా. 2 లక్షల రూపాయల చిల్లర తినివేస్తే 64 లోనో, 61 లోనో complaint చేసే ఇంతవరకు జాప్యము చేస్తున్నారెందుకు? [illegible] జాప్యముచేస్తున్నారా? [illegible] విధిలేక జాప్యము చేస్తున్నారా?

The case has been clearly proved. Why have you not taken action till to-day? Why are you delaying the action?

శ్రీ టి. వి. రాఘవులు:—కొంచెము వారికి ఉద్రేకము ఉందండి. నేను అంటే మా మేనత్త మొగుడు కాదు. వారికి ఏమైనా బంధువేమో నాకు తెలియదు నేను ఏమీ జాప్యము చేయడము లేదు. Investigation జరిగాలి నిందితునికి కూడ మన criminology లో రక్షణ ఉంది అనేక కారణాలున్నవి. Legal evidence దొరికేవరకు investigation చేయించాలి C.I.D. ద్వారా. స్పెషల్‌గా investigation చేయడము ఆఫీసర్ను పంపించి ఈ లెక్కలు అన్నీ పరిశోధనము జరిగింది. నేను ఏదో జాప్యముచేస్తున్నానని చెప్పడము గౌరవసభ్యులకు మర్యాద కాదు. ఇది జరిగిన period లో నేను ఎక్కడవున్నానో, వారు ఎక్కడవున్నారో తెలుసును.

Sri G. Sivayya —I am extremely sorry to hear these words from the Minister. I only stressed the point 'You' means not a single individual. I mean the Ministry. In a case like this I want to help the Government to put down corruption. If I do not have a chance in this way how can help this Government? Excuse me Sir. I only spoke in the interests of the State. 'You' means not personally Sir. I mean the Government, the Police Department, or which ever Department it is. In a cas like this I want the Government to move quickly.

శ్రీ సి. వి. కె. రావు:—అధ్యక్షా, నిందితునికుకూడ రక్షణవుండని అనడము ఏమైనా ధర్మముగా వున్నదా? నిందితునకు criminology act క్రింద రక్షణ వుందని మంత్రిగారు అనడం ఏమైన ధర్మముగా వున్నదా? నిందితునకు ఎక్కడ రక్షణవుంది. ఏ Act క్రింద వుంది?

శ్రీ టి. వి. రాఘవులు —నిందితునిపై నేరము ఋజువు అయ్యేవరకు కూడ అతను నేరము చేయలేదు అనే presumption ఇవ్వాలి. Fair trial ఇవ్వాలి. Benefit of doubt వుంటే వారికి ఇవ్వాలి. ఇటువంటి రక్షణలు వున్నాయి.

శ్రీ కె. గోవిందరావు :—అధ్యక్షా. సభ్యులు ఎందుకు ఉద్రేకపడ్డారని వారు చెప్పారు. There is some genuine ground for which one can become worried. కాని వారు అడిగినా మంత్రిగారు ఉద్రేకపడిపోయి ఆ విధంగా సమాధానము ఇవ్వడము ఏమీ బాగాలేదు. సమాధానము convince చేసి చెప్పాలి. కాని ఏ కారణమువల్ల ఆలస్యము అయినది అనేది. వారుకూడ ఉద్రేకపడితే ప్రయోజనము ఏమిటి?

Mr. Speaker —I do not know..

శ్రీ సి. వి. కె. రావు —'మేనత్త మొగుడుకు' దీనికి సంబంధము లేదు. దానిని expunge చేయించండి.

శ్రీ జి. లచ్చన్న (సోంపేట) :—మేనత్త భర్త అన్నమాటలో unparliamentary ఏమీలేదని అనుకొంటున్నాను.

శ్రీ పి సుబ్బయ్య —అధ్యక్షా, ఇక్కడ ఎవరూ తొందరపడనక్కర లేదు ప్రజల డబ్బు దుర్వినియోగము అయినది. దానిని వారు ఎట్లా recover చేస్తారు. ఆ నిందితులపైన వారు ఎట్లా action తీసుకొంటారు ? ఈ 2 విషయాలలో మేము నిందితుణ్ని ఈ విధముగా శిక్షిస్తున్నాము డబ్బును ఈ విధంగా రాబడుతున్నాము వారికి చెందచేస్తున్నాము అని చెప్పడము సబబుకాని ఒకరికొకరు exchange కావడములో ఏమీ ఫలితమురాదు అసలు ఆ వాడుకొన్న వారికి ఆస్థిపాస్థులున్నవా ? రాబట్టడానికి ఏమి చర్యలు తీసుకొంటున్నారు ? Criminal case ఎట్లాగూ జరుగుతుంది అనుకోండి.

Breach of trust, misappropriation అవుతుంది. కాబట్టి రాబట్టడానికి ఏమి చర్యలు తీసుకొంటున్నారు ?

Mr Speaker — Is he raising any discussion or point of order Please put a supplementary question The Minister has got to answer that question I do not like Members going on in their own way Unless I call the name of an hon Member I do not know why the Minister is getting up and answering questions I have been telling that unless I call the name of a member no Minister should get up and answer The Minister is not expected to answer any question put in the House unless I call the name of that Member It is only that way we can observe discipline in the House Otherwise it would be impossible It is not as though Sri Raghavulu is himself responsible for misappropriation of funds, Sri Sivayya There is no reason for him to get unnecessarily excited That is why I say He could have put the question calmly and got the answer There is no need to get excited After all he is interested in the matter I too feel There was delay for nearly five years in the matter of investigation. It is true that the law gives or provides certain safeguards for the accused That is only when we launch prosecution in the court But before that for the police or anybody to take five years time for investigation of the case there is something wrong I do not deny that Please put the question calmly and try to get the answer Do not get excited and try to quarrel with the Minister I have more experience with criminal work than any one in the House

శ్రీ పి సుబ్బయ్య .—అధ్యక్షా, రూ 2,5980 ల చిల్లర అక్కడ misappropriation జరిగింది. తరువాత criminal case వగైరా జరుగుతున్నది. అది misappropriation, breach of trust క్రింద. ఈ లోపుగా ఆ డబ్బు రాబట్టడానికి ఎలాంటి చర్యలు తీసుకొంటున్నారు ? వారికి ఆస్థులున్నవా ?

శ్రీ టి. వి. రాఘవులు .—ఆ ఫిగట్టా నా దగ్గరలేదు.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య (సత్తెనపల్లి) .—అధ్యక్షా, 2 లక్షలు అనే ఇప్పటికి ఒక సంవత్సరము, అర సంవత్సరము, 2 నెలల్లో జరిగినదిగా కన్పించడము లేదు. ఎక్కువ రోజుల్లో జరిగినట్లుగా వుంది Principal Warden అంటున్నారు. ఆయన checking గాకుండా reguldr గా accounts చూడాలి. ఆయనకు దీనితో బాధ్యత వుందా ? ఎప్పుడైనా కనుక్కొన్నారా ? లేక పోలీసు కనుక్కొన్న తరువాత బయటపడినదా ? దానిలో ఆయనకూడ involve అయివున్నారా ?

శ్రీ టి వి. రాఘవులు :— మొట్టమొదటి సారి principal ను. తరువాత హాస్టల్ అకౌంటెంట్ గా వున్న లెక్చరరును వీరిని suspend చేయడము జరిగింది. Suspension period పొడిగించడము జరిగింది. దానిమీద Principal High Court కు వెళ్ళడము జరిగింది గవర్నమెంటు వారు యిచ్చిన ఆర్డర్సును పురస్కరించుకొని ఒక విషయమువుంది Principal అనే వారికి చాల ఎక్కువ బాధ్యత వుంటుంది కనుక ఇంత పెద్ద హాస్టలు నిర్వహణ ఇచ్చినట్లయితే అతని legitimate duties suffer అవుతాయి అందుచేత అతను day to-dav administration లో జోక్యము కల్పించుకోడానికి వీలులేదు. డెప్యూటీ వార్డన్ చేయాలి. ఈ పనులన్నీ అపిలేట్ జూరిస్‌డిక్షన్ అతనికి వుంది. App llate Powers వున్నవి. Over all control వుంది. అంతేకాని నిత్యము ఏమి జరుగుతోంది అని, accounts, purchase ఇవన్నీ చూడవలసిన పనిలేదని ఒక ఆర్డరువుంది ఆ ఆర్డర్సును పురస్కరించుకొని హైకోర్టుకు వెళ్ళినారు రెండవది ఈ principal కే అనుమానము వచ్చి కొంతమందిని తీసివేసి, దర్యాప్తు చేయించి రిపోర్టు చేశారు అందుచేత principal కి criminal abil.ty లేదని investigation లో తేలినది తరువాత గవర్నమెంటు యిచ్చిన ఆర్డరును పురస్కరించుకొని అతనికి మరల ఉద్యోగము యివ్వడము కొద్ది రోజుల క్రితమే జరిగింది.

శ్రీ బి. రత్నసభాపతి (రాజంపేట) :— అధ్యక్షా. Students deposit మొత్తముతో నుండి misappropriation అన్నారు cases పెట్టారు. దానిమీద విచారణ [illegible] ప్రస్తుతము deposits వాపసు ఇవ్వాలి కనుక వేరే sources నుండి తెప్పి [illegible] ఇస్తున్నారా? కోర్టులో వుందన్నారు. కోర్టులో case decide అయినదా? Decide అయితే జడ్జిమెంటు ఏమిటి?

శ్రీ టి. వి రాఘవులు :— ప్రస్తుతము కోర్టులో వున్న case ఇంకా decide కాలేదు వాపసు చేయవలసిన duty గవర్నమెంటు మీద వున్నది. అది వేరే ఆలోచిస్తాము, తప్పకుండా ఇస్తాము.

Mr Speaker — It is a Government institution. Even though the amounts were misappropriated the deposits will certainly be refunded

శ్రీ యస్. రాఘవరెడ్డి :— అధ్యక్షా. డెప్యూటీ వార్డెన్ మొత్తము బాధ్యుడు అని చెబుతున్నారు. Day to-day administration అయన in-charge లో వుందని చెబుతున్నారు. అయనపై చర్య తీసుకొన్నారా? అయనకు వున్న అప్పీళ్ళు లేమిటి? Recovery చేయడానికి ఏమైన వీలున్నదా?

శ్రీ టి వి రాఘవులు :— వారు లెక్చరర్. వారినికూడ దాదాపు 9 మాసాలలో ఎంతో suspend చేశారు ఇంకా suspension లో వున్నారు వారిమీద case వుంది వారుకూడ ముద్దాయి.

## APPEARING FOR M A. & M. COM PRIVATELY

384—

* 92 Q— Sri Ch Rajeswara Rao (Sircilla) — Will the hon. Minister for Education be pleased to state :

(a) whether it is a fact that the graduates of Osmania University have through a memorandum, requested the Vice-Chancellor of Osmania University to permit them to appear privately for M A, and M Com examinations,

(b) whether it is a fact that the Andhra University is allowing the Graduates to privately appear for M A. and M Com examinations, and

(c) if so, will the Andhra Pradesh Government use its good offices with the Osmania University and advise it to permit the private candidates to appear for M A, and M. Com examinations?

Sri T V Raghavulu —(a) Yes, Sir.

(b) Yes Sir

(c) The matter is reported to be under examination by the Osmania University

శ్రీ ఆర్, మహానంద ·—అధ్యక్షా, Higher Secondary Multipurpose Schools లో 12th class pass అయినవారు professional courses కి పోవడానికి తక్కువ marks వచ్చినవని మరల చదవడానికి అవకాశము వున్నదాలేదా ?

శ్రీ టి వి రాఘవులు —వా దగ్గరవున్న ప్రశ్న M A Private appearance కు చదవడమనేది వారు ఏమిటో 7th form అంటున్నారు

శ్రీ ఆర్ మహానంద —అధ్యక్షా, కనీసము consider అయినా చేస్తారా ? లోగడ జి ఓ. 1247 dated 22 May 1963 ప్రకారం fail అయినవారు చదవడానికి అవకాశమువుంది కాని pass అయినవారు professional courses కి పోవడానికి హెచ్చు marks తెచ్చుకోడానికి చదివే అవకాశంలేదని వుంది. దానినేమైనా మార్చడానికి ప్రయత్నము చేస్తారా ?

శ్రీ టి వి. రాఘవులు :—M A. Private appearance వల్ల చదవడమనేది ప్రశ్న. వారు ఇంకొకటి అడుగుతున్నారు. I require separate notice, Sir

ENQUIRY AGAINST B. RAJGOPAL RAO EX-M. P.

385—

* 57 Q —Sri S Jagannadham (Narasannapeta) — Will the hon. Minister for Co-operation be pleased to state

(a) whether it is a fact that a memorandum was submitted to Hon'ble the Chief Minister in June, 1966 or thereabouts by some Legislators and Samithi Presidents of Srikakulam district demanding judicial enquiry against Sri B. Rajagopal Rao, Ex-M. P. of Srikakulam district for misuse of huge funds in the Co-operative Sugar Factory, Amadalavalasa, and

(b) if so, the action taken thereon ?

The Minister for Co-operation (Sri K. Vijayabhaskara Reddy):— (a) Yes Sir, during September, 1966.

(b) The matter is under consideration.

శ్రీ జి. లచ్చన్న :—ఏ తేదిన కంప్లయింట్ ఇచ్చారు ? ఎవరెవరు లెజిస్లేటర్స్ సంతకాలు పెట్టారు ?—Under consideration అంటే ఏ విధమైన చర్య తీసికో లేదా ?

శ్రీ కె విజయభాస్కరరెడ్డి :—సెప్టెంబరు 66లో చైర్మన్ జిల్లా పరిషత్, కొంతమంది సమితి ప్రెసిడెంట్స్ ముఖ్యమంత్రిగార్కి మెమొరాండం ఇచ్చారు. దానిలో వున్న ఎలిగేషన్స్ గురించి జాయింట్ రిజిస్ట్రారు ఎంక్వయిరి చేసి స్టాట్యుటరి ఎంక్వయిరి under section 51 చేయవలసిన అవసరం వుందని గవర్నమెంటుకు వ్రాశారు అది ప్రభుత్వ ఆలోచనలో వుంది.

శ్రీ టి. సి. రాజన్ —Huge amount అని వుంది. అది ఎంతో చెప్ప గలరా ?

శ్రీ కె. విజయభాస్కరరెడ్డి :—మొత్తం amount చెప్పలేను కాని కొన్ని ఎలిగేషన్స్—అముదాలవలస షుగర్ ఫ్యాక్టరీలో కొన్ని విషయాలున్నాయని, ఆడిటన్‌ను కొట్టారని, షుగర్ ఫ్యాక్టరీలో అమ్మోనియం సల్ఫేటు మిస్సింగ్ అని ఎలిగేషన్స్ ఉన్నాయి. ఎంక్వయిరి జరిగింది. దానిగురించి ఏమి చేయాలో ఆలోచనలో వుంది.

శ్రీ పి. సుబ్బయ్య :—పోయిన శాసన సభలో ఇది చర్చకు వచ్చింది. మిస్ ఎప్రొప్రియేషన్ వుందని దానిపై ఎంక్వయిరి జరపాలని అప్పుడు అనుకొన్నారు. 51 సెక్షన్ క్రింద ఇప్పటివరకు ఎంక్వయిరి జరగలేదంటే విచిత్రంగావుంది. యికనైనా వెంటనే ఎంక్వయిరి చేయించి ఆయన మీద చర్య తీసికోటానికి ప్రయత్నిస్తారా?

శ్రీ కె. విజయభాస్కరరెడ్డి :—తొందరగానే చర్య తీసికోవాలని అను కొన్నాము. కాని కొన్ని విషయాలలో court stay ఇవ్వటం జరిగింది. Court interfere అయినపుడు ఏమి చేయాలనేది ఆ టెక్నికల్ ఫార్మాలిటీస్ అన్నీ పూర్తి చేయవలసి వుంది త్వరగా చేయాలనే ఉద్దేశం మాకూ వుంది.

శ్రీ కె. గోవిందరావు :—మొదట జరిగిన ప్రిలిమినరి ఎంక్వయిరీలో తేలిన విషయాలేమిటి ?

శ్రీ కె. విజయభాస్కరరెడ్డి :—వారు తెల్పిన విషయాలలో కొంతవరకే నిజం వుంది. స్టాట్యుటరి ఎంక్వయిరి చేస్తే అన్ని విషయాలు సక్రమంగా బయట పడతాయని రీజనల్ జాయింట్ రిజిస్ట్రార్ చెప్పారు.

శ్రీ టి నాగిరెడ్డి (అనంతపురం) :—కోర్టులో కొన్ని విషయాలున్నాయన్నారు. కోర్టులో వున్న విషయాలను మినహాయించి మిగిలిన విషయాలపై ఎంక్వయిరి జరపాలని ఎందుకు order వేయకూడదు ?

శ్రీ కె. విజయభాస్కరరెడ్డి :—తొందరగా చేయాలనే ఉద్దేశం వుంది. ఏమి చేసినా టెక్నికల్ ఫార్మాలిటీస్ అన్నీ ముగించి చేయాలి. అందువల్ల జాగ్రత్తగా చేస్తున్నాము.

శ్రీ జి లచ్చన్న :—ఈ కంప్లయింట్ వచ్చి ఎన్నాళ్ళు అయినది.

శ్రీ కె. విజయభాస్కరరెడ్డి — September 1966లో—

శ్రీ జి. లచ్చన్న —దాదాపు సంవత్సరం కావస్తున్నది. కోర్టులో వుందన్నారు. Sugar Factory కి సంబంధించి కోర్టులో వున్నదా, Central Bank కు సంబంధించి వున్నదా? Sugar Factory కి సంబంధించి Pendingలో వున్న అంశాలు ఏమిటి?

శ్రీ కె విజయభాస్కరరెడ్డి .షుగర్ ఫ్యాక్టరీకి సంబంధించిన విషయాలు నాకు తెలియవు. రిజిష్టారు అక్టోబరు 1966లో ప్రిలిమినరీ ఎంక్వయిరి జరిపి ప్రభుత్వానికి రిపోర్టు పంపారు ప్రభుత్వం తీవ్రంగా ఆలోచిస్తున్నది. తొందరలోనే చర్య తీసికోటానికి ప్రయత్నిస్తున్నది.

శ్రీ సి. వి కె. రావు —శ్రీ బి. రాజగోపాలరావుగారు ఏ పార్టీకి చెందిన వారండి?

శ్రీ కె. విజయభాస్కరరెడ్డి —నేను చెప్పవలసిన అవసరం లేదు మిత్రునకు తెలుసు.

## NOMINATION OF DEFAULTING CO-OPERATIVE SOCIETY PRESIDENT

386 -

*1364 Q — Dr T S Murthy (Warangal) — Will the hon Minister for Co-operation be pleased to state

(a) whether the Government have nominated the President of defaulting Co-operative Society of Thatikudu village whose Society was superseded as vice-President in his individual capacity to the Warangal District Marketing Co-operative Society,

(b) whether it is a fact that this same individual continues to be President of the Taluk Marketing Co-operative Society of Warangal on a stay granted by the Department in spite of his Society being sperseded, and

(c) if so, will Government explain the reasons for this extraordinary step which brings the Co-operative movement itself into contemp t?

Sri K Vijayabhaskara Reddy — (a) While nominating the first set of Board of Directors of the Warangal District Co-operative Marketing Societies, Sri V Raghava Reddy was nominated as Vice-President of the said Society by the Registrar of Co-operative Societies

(b) Yes Sir, but the Agr cultural Co-operative Credit Society, Tatikonda II which Sri V Raghava Reddy represents in the Warangal Co-operative Marketing Society has not been superseded

(c) The question whether the individual concerned incurred a disqualification to be the President of the Warangal Co-operative Marketing Society, whether any one of the other directors on the Board of Directors of the Warangal Co-operative Marketing Society can take charge from him, and such other questions are being examined by the Regional Joint Registrar, Secunderabad. Pending that

examination, this individual is allowed to continue as President of the Co-operative Marketing Society.

డాక్టర్ టి ఎస్ మూర్తి :—ఇప్పటికి కాటికొండ ప్రైమరి సొసైటి default అయి నాలుగు సంవత్సరాలైంది వారు దానికి డెలిగేట్‌గా ఎలెక్ట్ అయి ఇక్కడకు వచ్చారు ఈ విషయంలో అనేక సార్లు oral గా written గా వారికి రిప్రజెంటేషన్ వచ్చింది 4 సంవత్సరాలు అయినప్పటికీ యింకా examine చేస్తూ వారిని అట్లాగే వుంచటానికి కారణం ఏమిటి? 24 (A) క్రింద వారు వుండటానికి వీలు లేదు. Disqualification వున్నప్పుడు యాటోమాటిక్‌గా తీసివేయకుండా ఇంతవరకు వుంచడానికి కారణం ఏమిటి?

శ్రీ కె. విజయభాస్కరరెడ్డి :—డా. మూర్తిగారు ఇంతకుముందు నా దృష్టికి తీసుకువచ్చారు కనుక వెంటనే నేను చర్య తీసికొన్నాను. దురదృష్టవశాత్తు దానిలో 12 మంది డైరెక్టర్లు వుంటే 11 మంది disqualify అయి వున్నారు ప్రెసిడెంట్ disqualify అయితే Vice President కు Charge ఇవ్వాలంటే Vice President కూడ disqualify అయి వున్నారు. ఈమధ్యనే అది మా దృష్టికి వచ్చింది. ఆ ఉద్యోగస్థులు రిజిష్ట్రారు దృష్టికి తేవలసి వుంది కాని తేలేదు. 12 మందిలో 11 మంది disqualify అయితే ఎవరికి చార్జి ఇవ్వాలనే సమస్య వచ్చింది అందరికి disqualify అయితే Officer in Charge ను వేయాలనే ఆలోచన ప్రభుత్వానికి వుంది. ఎంత తొందరలో వేయటానికి వీలుంటే అంత తొందరగా వేయటానికి ప్రయత్నిస్తాము.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య :—Disqualify అయినా, membership పోయినా వెంటనే తీసేస్తారే. రిజిష్ట్రారుకు కూడా తెలియదని మంత్రిగారు చెబుతున్నారు రిజిష్ట్రారుకు తెలియకుండా క్రింద వారిలో కోపరేషన్‌తో జరుగుతున్నదా? అసలు ఎడ్మినిస్ట్రేషన్ నడుస్తున్నదా లేదా?

శ్రీ కె విజయభాస్కరరెడ్డి :—దీనిలో అంత తీవ్రమైన సమస్య ఏమీ లేదు. అది సూపర్‌సీడ్ అయిన సొసైటి కాదు. ఎన్నికలు జరపాలనే ఉద్దేశం వుంది. ఏమైనా disqualifications వున్నవారు దానిలో వుండటం మంచిది కాదు. తొందరలో Special Officer ను వేసి ఎన్నికలు జరపాలనుకొంటున్నాము.

డాక్టర్ టి. ఎస్. మూర్తి :—Disqualify అయిన వారిని రిజిష్ట్రార్ డైరెక్టర్ తీసివేసిన తరువాత మళ్ళా రిజిష్ట్రారు స్టే ఇచ్చారట. దానికి చెప్పిన కారణం 11 మంది disqualify అయ్యారు కనుక ఎవరికి అప్పగించాలి అని. 11 మంది disqualify అయినప్పుడు Special O l cer ను వేయాలి కాని ఇదొకసాకుగా చెప్పి ఇదో justification క్రింద పెట్టటానికి కారణం ఏమిటి?

శ్రీ కె. విజయభాస్కరరెడ్డి :—ఆ ఉద్దేశం కాదు. రిజిష్ట్రారుగారు సమగ్రంగా ఆలోచించి తొందరగా officer incharge ని వేయటం మంచిదని తొందరగా చర్య తీసికోటానికే ఆ చర్య తీసికొన్నారు కాని వేరే ఉద్దేశం లేదు.

శ్రీ ని. రత్నసభాపతి :—స్పెషల్ ఆఫీసర్‌ను వేసేటప్పుడు ఈ Society లో స్పెషల్ ఆఫీసర్ ఒక్కరే వుంటారా, కమిటి వేస్తారా. కమిటి వేస్తే disqualify

అయిన మెంబర్లు కూడ వుంటున్నారా ? అదే విధంగా ఇతర చోట్ల కమిటీలు వేసే ఆలోచన ప్రభుత్వానికి వున్నదా ? కోర్టు డెసిషన్ ప్రకారం disqualify అయిన member oath default అయినట్లు వుంది. మరి వారిని కమిటిలో వేయడంలో ధర్మం ఏమి వుంది ? అది ఎడ్మినిస్ట్రేటివ్ ప్రిన్స్‌పల్ ప్రకారం మంచిదా ?

శ్రీ కె. విజయభాస్కరరెడ్డి :—Disqualify అయిన వారు పర్మనెంట్‌గా డిబార్ కారు ఏవో టెక్నికల్ పాయింట్స్ మీద disqualify కావచ్చు అక్కడ వుండే పరిస్థితుల బట్టి రిజిస్ట్రారుకు జాయింట్ రిజిస్ట్రారు కాని, ప్రభుత్వం కాని నాన్ అఫిషియల్స్ కొందరు వుంటే బాగా జరుగుతుందనే అభిప్రాయం తెలిపారు. వారు వుండటంలో నష్టం లేదు.

డాక్టర్ టి. ఎస్ మూర్తి :—Disqualify అయిన President గారు వున్న సొసైటీలు చాలా మిస్ ఎప్రొప్రియేషన్స్ చేశారు. దానిపై investigation జరిగి prove అయిన తరువాత Court కు వెళ్ళబోయేముందు out of Court settle చేయటానికి ప్రయత్నించారు. ఈ ప్రెసిడెంట్‌గారు సొసైటికి లక్ష 50 వేలు బాకి వున్నారు వారు DCM ఏజెంటుగా CMS ప్రెసిడెంటుగా ఫెర్టిలైజర్స్ కొన్నారు. లక్ష 50 వేల ఎరువులు ఎక్కడకి పోయాయో తెలియటం లేదు. వారి నుండి ఆ డబ్బు వసూలు చేయటానికి ప్రయత్నిస్తారా ?

Sri K Vijaya Bhaskara Reddy .—I want notice.

TRANSPORT FACILITIES AT TIRUPATHI

387—

*993 Q.—Sri Y Chennaiah (Repalle) — Will the hon. Minister for Endowments be pleased to state

(a) whether the transport facilities for passengers going from down hill to up hill at Tirupathi are quite inadequate, and

(b) if so, the steps taken by the Government to improve the transport facilities?

The Minister for Endowments (Sri R. Ramalinga Raju) –(a) Transport facilities are not quite adequate

(b) The number of buses to be run on the Tirupati-Tirumala Ghat Road is being increased. More taxis and a few vans are also proposed to be pressed into service for the convenience of pilgrims and the whole system of transport is being re-organised with a view to improve the transport facilities for the pilgrims. రవాణా సౌకర్యాలు చాలినంతగా లేవు. తిరుమల తిరుపతి ఘాట్ రోడు మీద [illegible] బస్సుల సంఖ్య హెచ్చింపబడుతున్నవి. యాత్రికుల సౌకర్యార్థము [illegible] టాక్సీలను నడపడానికి సంకల్పించబడింది. యాత్రికుల రవాణా సౌకర్యాలను అభివృద్ధి చేసే దృష్టితో, మొత్తం రవాణా సౌకర్యాలే పునర్వ్యవస్థీకరించబడినది.

PUSHKARNI AT TIRUPATHI

388—

*994 Q.—Sri Y. Channaiah:— Will the hon Minister for Endowments be pleased to state:

(a) whether it is a fact that water in "Pushkarini" at Tirupathi where lakhs of pilgrims take their bath, is so spoiled that it is not fit for bathing, and

(b) if so, the steps taken by the Gonernment to improve the same?

Sri R. Ramalinga Raju – (a) Yes, Sir.

(b) The following steps have been taken by the Tirumala-Tirupathi Devasthanam to keep the water in the Pushkarini clean.

1 Pilgrims are requested not to wash their clothes or use soap in the Pushkarini. This condition is enforced as far as practicable,

2 Floating matter, such as flowars, leaves, paper etc. is removed daily;

3. The surface water is depleted and refilled with fresh water periodically?

4. Bleaching powder and copper sulphate is added periodically to dis-infect the water.

As the above measures are found to be inadequate to keep the quality of the water at the desired standard, action is also being taken by the Tirumala Tirupathi Devasthanam to install a refilteration plant to draw the water from the Pushkarini, filter it and pump it back into the Pushkarini after due filteration. అవునండి, పుష్కరిణిలో నీటిని శుభ్రముగా ఉంచుటకు తగిన చర్యలు తీసుకొనబడుతున్నవి. దేవస్థానంవారు, పుష్కరిణిలో గుడ్డలను ఉతకరాదని, సబ్బు ఉపయోగించరాదని, యాత్రికులను కోరినారు. వీలైనంతవరకు వీటిని అమలు జరుపుతున్నారు. పువ్వులు, కాగితములు మొదలైనవి నీటిపై తేలేవన్నీ ఏ రోజుకు ఆ రోజు తీసివేయబడుతున్నది. ఎప్పటికప్పుడు పై నీరు తీసివేయబడి, శుభ్రమైన నీటిని ఉంచబడుతోంది. నీటిని శుభ్రపరచడానికి, బ్లీచింగ్ పౌడరు, కాపర్ సల్ఫేటు కలుపబడుచున్నది. అవసరమైన ప్రమాణాములో నీటిని ఉంచడానికి చర్యలు చాలనందున, తిరుమల తిరుపతి దేవస్థానం వారు, పుష్కరిణి నీటిని తీసుకొని వచ్చి, తగినంతగా వడబోసి, తిరిగి పుష్కరిణికి పంపడానికి ఒక రిఫిల్టరేషన్ ప్లాంటును నెలకొల్పడానికి చర్య తీసుకొనబడుచున్నది. 6, 7 మాసాలలో పూర్తి అవుతుంది

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య .—అందులో అంతా మునిగి స్నానాలు చేస్తున్నారు. వారానికి ఒకసారైనా ఆ నీరు తీయకపోతే ఎట్లాగ ; ఆ నీరు త్రాగుతున్నారు కూడ. దానివల్ల జాడ్యాలు వస్తున్నాయి. తిరుమల తిరుపతిలో ఉన్న మురికిఅంతా అక్కడే కేంద్రీకృతమై ఉంది.

శ్రీ ఆర్. రామలింగరాజు :—అందుకొరకే ఈ రీఫిల్టరేషన్ ప్లాంటు ప్రతి 12 గంటలకు క్రొత్త నీటిని పంపే అవకాశం ఏర్పడుతుంది.

శ్రీమతి జె ఈశ్వరీబాయి (ఎల్లారెడ్డి) :—ఆ గుండంలో స్నానాలు చేస్తారు గుడ్డలు ఉతుకుతారు. అక్కడ మురికి ఉంటుంది. దానిని తీసివేసే ఏర్పాట్లు చేస్తారా ?

శ్రీ ఆర్. రామలింగరాజు — Refiltaration వల్ల ఆ నీరు పరిశుభ్రతగా ఉంటుంది.

శ్రీమతి జె ఈశ్వరీబాయి:—అందులో గుడ్డలు ఉతకకుండా చేయండి

శ్రీ ఆర్. రామలింగరాజు :—గుడ్డలు ఉతకకుండా ఏర్పాట్లు చేయడం జరిగింది. మలినం కూడ తీసివేస్తున్నారు

శ్రీ టి. పాపారావు (నగరికటకం) —కంచిలో కూడ ఇలాగేఉంటే అందులో చేపలు వేసి, కుళ్ళు లేకుండా చేశారు. ఆ పద్ధతి యిక్కడ ఎందుకు పెట్ట కూడదు ?

శ్రీ ఆర్. రామలింగరాజు :—ఆ ఏర్పాట్లు కూడ జరుగుతోంది.

U G C SCALES

389—

*275 Q — Sarvasri Vavilala Gopalakrishnayya, T S Murthi.— Will the hon Minister for Education be pleased to state

(a) whether the Librarians in Government colleges were sanctioned University Grants Commission scales of pay as per G O Ms No 2031, Education, dated 22-7-1965, and

(b) if so, will it be extended to the Government Engineering Colleges also, if not, the reasons therefor and if so, when?

Sri T. V Raghavulu — (a) No, sir.

(b) The staff borne on Andhra Pradsh Educational Services and Andhra Pradesh Educational Subordinate Services and working in Engineering colleges are eligible for the University Grants Commission scales of pay and the other staff for the All India Council for Technical Education scales of pay. Since the Librarians in the Engineering colleges are not borne on Andhra Pradesh Educational Subordinate Services they are not eligible for the University Grants commission scales of pay automatically.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య :—Non-teaching staff కు కూడా యివ్వాలని చెప్పారు. వీరు non-teaching staff కాకుండా అడ్మినిస్ట్రేషన్ స్టాఫ్ కాకుండా ఎక్కడకు పోతారు ?

శ్రీ టి. వి. రాఘవులు :—యు. జి. సి. చెప్పినదానిని పురస్కరించుకొని చెబుతున్నాము.

డాక్టర్ టి. ఎస్. మూర్తి :— U G C. యూనివర్శిటీలకు ఇచ్చింది కాబట్టి లైబ్రేరియన్సుకు extend చేశారు. Technical Education Service ఉన్నదని మొగ్గుటకు యివ్వలేదు. వారు ఇంజనీరింగు College లో పనిచేస్తున్నారు. వారు టెక్నికల్ ఎడ్యుకేషన్ డైరక్టరుగారి క్రింద ఉన్నారని మానివేశారు. అందుచేత ఆ ముగ్గురకు కూడ extend చేస్తారా ?

శ్రీ టి వి. రాఘవులు :—ఆర్ట్సు, సైన్సు కాలేజీలలో పనిచేస్తున్న వారికి ఆ జి. ఓ. వర్తింప చేశారు. అందులో పనిచేసే లైబ్రేరియన్సుకే వర్తిస్తుంది.

శ్రీ జి. లచ్చన్న :— ఆ జి ఒ. ఏమిటో చదివి వినిపిస్తారా ? లేకపోతే table మీద పెట్టించగలరా ?

శ్రీ టి. వి. రాఘవులు —ఆ G. O కాపీని గౌరవసభ్యులకు పంపిస్తాను.

## MERGER OF HIGHER EDUCATION DIRECTORATE & D P I

390—

*1288 Q. - Sri P O. Satyanarayana Raju (Put by Sri Vavilala Gopalakrishnayya) -- Will the hon Minister for Education be pleased to state;

**(a) whether it is a fact that the Government propose to merge the Directorates of Higher Education and Public Instruction, and**

**(b) if so, when is the merger to take place?**

Sri T. V. **Raghavulu:**— (a) No, Sir.

(b) Does not arise

శ్రీ జి. శివయ్య :—ఈ economy drive లో రెంటిని ఏకంచేసి ఇంటిగ్రేటుచేస్తే, డిపార్టుమెంటుకు వచ్చే నష్టం ఏమిటి ?

శ్రీ టి వి. రాఘవులు :—ఇంతవరకు ఒకటిగానే ఉంది. పనిభారం హెచ్చుగా ఉండడంవలన రెండుగా చేయడం జరిగింది.

శ్రీ బి. రత్నసభాపతి :—గుంటూరు, వరంగల్లు మొదలైన చాలచోట్ల యూనివర్శిటీ సెంటర్సు తెరవాలని అనుకొంటున్నారు. ఇప్పుడు ఉన్నటువంటి కాలేజీలు ఆ యూనివర్శిటీలకు పోతాయి. ఈ దృష్ట్యా D P. I. higher education ఉండడం అవసరమా ? ఈ దృష్ట్యా ఈ రెంటిని కలుపుతారా ?

శ్రీ టి. వి రాఘవులు :—యూనివర్శిటీలకు పోస్టు గ్రాడ్యుయేట్సు పోతాయి కాబట్టి అనే బేసిస్ సరికాదు.

శ్రీ ఆర్. రాజగోపాలరెడ్డి (లక్కిరెడ్డిపల్లి) :—జిల్లా విద్యా పరిపాలన ఇప్పటికే డీ సెంట్రలై జేషన్ అయిఉంది. D E O. ల క్రింద ఉన్నది. అందుచేత యిక్కడ బైఫర్కేటు చేయడం అవసరం ఏమిటి ? ఈ రెండు డైరక్టరేట్లను club చేయకూడదా ?

శ్రీ టి. వి. రాఘవులు :—Higher Education Directorate వారు College education చూస్తారు. వారికి జిల్లాలతో సంబంధం లేదు.

శ్రీ ఎన్. రాఘవరెడ్డి :—పనిభారంవల్ల రెండు చేశామని అన్నారు విభజించిన తరువాత త్వరగా జరుగుచున్నదా? ఆ పని inspection భాగమా? లేక కాగితాలు వేగంగా నడుస్తున్నవా?

శ్రీ టి. వి. రాఘవులు :—అన్నిరకాలుగా పరిపాలన సౌలభ్యంగా ఉంది.

శ్రీమతి జె. ఈశ్వరీబాయి :—మనదగ్గర ఎంతమంది డైరక్టర్లు ఉన్నారు? వారి క్రింద ఎంతమంది స్టాఫ్ ఉన్నారు, వారికి ఎంత ఖర్చు అవుతున్నది?

శ్రీ టి. వి రాఘవులు :—ప్రత్యేక ప్రశ్న వేయండి.

శ్రీ సి. వి. కె రావు :—పనిభారంవల్ల రెండుగా సెపరేటు చేశాము అన్నారు. పని ఎగవేయడానికి కూడ అవకాశం ఉంటుంది. Co-ordination ఉండి సక్రమంగా నడవాలంటే మొత్తం డిపార్టుమెంటు ఒకే సంస్థగా ఉండాలని మంత్రిగారు అంగీకరిస్తారా?

శ్రీ టి వి. రాఘవులు :—అదివారి అభిప్రాయం కావచ్చు. పని ఎగవేయడం ఉండదు. Conflict ఉండదు

శ్రీ టి. నాగేశ్వరరావు (మంగళగిరి) :—Education integrated whole గా ఉండాలి ఈ విభజన తరువాత, చాలావాటిల్లో differences వచ్చాయి. State Institute of Education, రిసెర్చి సంస్థలు డైరక్టర్ ఆఫ్ హైయ్యర్ ఎడ్యుకేషన్ క్రింద ఉన్నది. ఆ పెర్సనల్ వచ్చి D. P. I. క్రింద ఉన్నారు. వీరికి సమోధ్య కుదరడం లేదు. యూనిఫారమ్‌గా ఉండడానికి ఆలోచిస్తారా?

శ్రీ టి. వి. రాఘవులు :—Education integrated whole అని అంటున్నారు. దాని ఉద్దేశ్యం ఏమో మరి సబ్జక్టుమీద స్పెషలైజేషన్ జరుగుతోంది. వారి భావం ఏమిటో తెలియలేదు.

శ్రీ ఎ. మాధవరావు :—పని సులభం అని మంత్రిగారు అన్నారు. ఇప్పటి వరకు స్కాలర్‌షిప్పులు ఇవ్వలేదు. ఎలా పని సులభమని మంత్రిగారు చెబుతారు?

శ్రీ టి. వి రాఘవులు :—స్కాలర్‌షిప్పులు అనే ఒక్క విషయం తీసుకొని అలా అనకూడదండి ఆ స్కాలర్‌షిప్పులు D P I కు సంబంధించినవో, social welfare కు సంబంధించినవో, అది చెప్పలేదు

శ్రీ సి హెచ్. రాజేశ్వరరావు :—క్రొత్త సిస్టమ్ ప్రకారం, పదవ క్లాసు తరువాత రెండుసంవత్సరాల ఇంటర్‌మీడియెట్ రాబోతున్నది దానిని Secondary education లో చేరుస్తారా? Higher education లో చేరుస్తారా?

శ్రీ టి. వి. రాఘవులు :—వారు అడిగిన ప్రశ్నలోనే సమాధానం ఉంది.

శ్రీ సి హెచ్ రాజేశ్వరరావు :—అధ్యక్షా ! యిప్పుడు ఉన్న system మారు తోంది. సెకండరీ ఎడ్యుకేషన్ అంటే 10th క్లాసు వరకూ ఉంటుంది ఆ తరు వాత రెండు క్లాసులను Intermediate అంటున్నారు. అది Higher Education కు పోతుందా? ఏ D P I క్రిందకు వస్తుంది? దీని గురించి ఎప్పుడు ఆలోచిస్తారు? ఆలోచించారా?

శ్రీ టి. వి. రాఘవులు :—Intermediate అంటారండి.

శ్రీ సి హెచ్. రాజేశ్వరరావు:—అప్పుడు Intermediate D.P.I. అంటారా? ఇప్పుడు మనదగ్గర రెండు Directorates వున్నాయి. Secondary Education కు, Collegiate Education కు, Intermediate అనేది ఎందులో వుంటుంది ?

శ్రీ టి. వి రాఘవులు :—Secondary, Collegiate అని కాకుండా వేరే వేరే Board ను వేయాలని, విశ్వ విద్యాలయాలకు సంబంధించినటువంటి వారు ఉండాలని అంటున్నారు. దాని నిర్వహణ అమలులోనికి రాలేదండి అప్పుడు ఆలోచిద్దాం.

శ్రీ టి నాగిరెడ్డి :—ఈ Directorates ను రెండు చేసినప్పుడు ప్రభుత్వం దీన్ని గురించి ఆలోచించి ఒక రిపోర్టును చర్చించి వుంటుంది. ఆ తరువాతనే రెండు చేసి ఉంటుంది పని భారం ఎక్కువైందనో Technical గా ఉపయోగమనో ఆ రిపోర్టులో వుండివుంటుంది. ఆ వివరాలను Table మీద పెడతారా?

శ్రీ టి. వి. రాఘవులు:—అటువంటి రిపోర్టు ఏదైనా వుంటే పంపిస్తానండి.

శ్రీ [illegible]:—అటువంటి report ఉన్నది అనేటటువంటిది వుందో లేదో కూడా మంత్రిగారికి తెలియదు మన ప్రభుత్వంలో ఒక కొత్త సాంప్రదాయం బయలు దేరింది. చాలా డైరెక్టరేట్లు బయలు దేరుతున్నాయి Women Welfare Directorate, Social Welfare Directorate, Higher Education Directorate అనేటటువంటివి ఎన్నో వున్నాయి వాటిలో జరిగేపని ఏమిటి అని జాగ్రత్తగా పరి శీలించి దీనిలో కష్టనష్టాలు ఏమిటి అని review చేసిన తరువాత devide చేస్తాము. అటువంటి review రిపోర్టు వుందా. అంటే వుందో లేదో తెలియదనేది అనాలోచిత మనుకోవాలా అజాగ్రత్త అనుకోవాలా?

శ్రీ టి. వి. రాఘవులు:—కమిటీ వుందండి. ఆ కమిటీ యొక్క రిపోర్టును అనుసరించే ఆ directorates మధ్యను work distribute చెయ్యడం జరిగింది.

శ్రీ జి. లచ్చన్న:—Secondary Educationకు ఒక Directorate, Higher Education కు ఒక Directorate అని వుండగా ఈ మధ్యంతర చదువు గురించి మధ్యంతర Board ను ఏర్పాటు చెయ్యాలని ఆలోచిస్తున్నారు. ఈ విధంగా చేసినందు వల్ల ప్రభుత్వం నియమించిన Administrative Reforms Committee సూచనలకు విరుద్ధం ఔతుందనే ఆలోచన ప్రభుత్వానికి వుందా?

శ్రీ టి. వి రాఘవులు :—అప్పుడు సమగ్రంగా ఆలోచన చేసే చేస్తాం.

శ్రీ కె. గోవిందరావు.—Intermediateకు ఒక Board వెయ్యాలనే ఆలోచన వున్నది అన్నారు. అదే విధంగా pre-primary కి కూడా ఒక Board వేయిస్తారా,

శ్రీ టి. వి రాఘవులు --ఇప్పటికి అటువంటి ఆలోచన లేదు.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య —Training College Higher Education క్రింద వున్నాయి. కానీ అందులో Training అయినవారు Secondary Education Director క్రింద పనిచెయ్యాలి. వాళ్ళ కాలేజీలకు పనికిరారు. కాబట్టి ఈ ప్రతిష్టంబనకు ఏదైనా solution వుందా?

శ్రీ టి వి రాఘవులు·—దానివల్ల ఆచరణలో చిక్కులు లేవండి.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య —క్రిందటిసారి వచ్చిందండి అది stand still అయింది. Education Director select చేసి పంపించారు Higher Education Director నాకు సంబంధం లేదు అన్నారు. నాది selection అన్నారు, పంపిన certificates కూడా వెనుకకు పంపలేదు.

Sri T V Raghavulu —I have nothing to add

EDUCATION MINISTER'S CONFERENCE

391—

*1101 Q.— Sarvasri Vavilala Gopalakrishnayya, G Sivaiah.— Will the hon Minister for Education be pleased to state:

(a) the details of deliberations of the recent Education Ministers' Conference at New Delhi in April, 1967, and

(b) what was the decision about the mother language and three languages formula and implementation of U G C Scales?

Sri T V Raghavulu.— (a) The recent Education Ministers' Conference at New Delhi was an all India conference and does not pertain to this State only. Moreover, the deliberations were exploratory in character and final decisions can only be taken after several formalities are over

(b) So far, as the mother language and the three language formula are concerned the matter has been referred to a committee and the Committee is still to meet and deliberate over the matters.

So far as U G. C Scales are concerned, these were not discussed in the meeting but the U. G C scales have been implemented in Government and aided colleges in this State

శ్రీ టి. నాగిరెడ్డి·—Conference లో agenda ఏమిటి? agenda లో discuss చేసిన subject ఏమిటి? ఏమేమి discuss చేశారు అనేది High level లో జరుగుతుందనుకొంటాను. కనీసం subject ఏమిటి? agenda ఏమిటి?

శ్రీ టి. వి. రాఘవులు:—దేశావసరాలకు విద్యను correlate చెయ్యటం, జాతీయ భావం పెంపొందించుట, విద్యా పాటవం పెంచుటకు ఉపాధ్యాయులు వారి స్థితిగతులు మెరుగుపరచుట వంటివి అనేక విషయాలు చర్చించారు.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య:—Mother Tongue and 3 language అన్నారు. అంటే 4 languages discuss చేశారా? 2 languages discuss

చేశారా? Education Ministers అంతా 2 langauges సరిపోతాయి అంటే మన State 3 languages కావాలనడం జరుగుతోంది. ఎందువల్ల ?

శ్రీ టి. వి. రాఘవులు — దాన్ని గురించి ఒక Committee వేశారండి ఆలోచన చెయ్యడం, అటువంటి నిర్ణయాలు తీసుకోవడంలేదు కొన్ని కొన్ని భావాలను మాత్రం వ్యక్తం చెయ్యడం జరిగింది.

శ్రీ కె. గోవిందరావు:—agenda లోవి ఏమీ చెప్పలేదండి.

శ్రీ టి వి రాఘవులు·— Agenda లో ఉన్నటువంటి అంశాలు నేను ఇప్పుడే మనవిచేశాను

శ్రీ కె బుచ్చిరాయుడు (కొవ్వూరు) :—Three languages formula గురించి Government యొక్క opinion ఏమిటి? మన state తరఫున మీరు చెప్పిన అభిప్రాయం ఏమిటి?

శ్రీ టి వి రాఘవులు:—లోగడ మన రాష్ట్రం ఈ విషయంలో ఏ విధానం అనుసరించిందో ఇకముందుకూడా అదేవిధానం అనుసరిస్తుందని అనుకుంటున్నాను.

ఒక గౌరవ సభ్యుడు —అధ్యక్షా, విద్యామంత్రుల సమావేశంలో విద్యా పాటవాన్ని పెంపొందించుటకు చేసిన సిఫార్సులు ఏవైనా వున్నాయేమో సెలవిస్తారా?

శ్రీ టి. వి. రాఘవులు·—కొఠారి కమిషన్ చేసిన రిపోర్టును దృష్టిలో పెట్టుకొని చర్చలు జరిగాయి.

శ్రీ టి. నాగిరెడ్డి:— వారు అట్లా సమాధానం యిస్తే ప్రశ్నలు వెయ్యడానికి వీలు లేదు వారి agenda ఏమిటో అడిగితే వారు ప్రపంచంలో వున్నటువంటివి చర్చించామని చెప్పడంలో అర్థం లేదు

Mr Speaker —Education demand will be taken up immediately after this demand is over He may raise any points and I will see that the Minister gives complete information If he does not give complete information, then I will consider what I should do next

Sri T Nagi Reddy —You might order him to give complete information, but I am questioning the method of his answering The point is, we wanted to find what were the specific agenda items that were discussed విద్యాపాటవాన్ని అభివృద్ధి చేయుటకు కొఠారి కమిషన్ report రెండు రోజులలో discuss చేశారా? There must be some specific agenda for that conference or meeting What was the specific agenda for which the meeting was called for? If it is secret, let him say "It is secret: I am not going to divulge it" That is the end of the matter Otherwise, let him put it on the Table of the House.

శ్రీ టి. వి రాఘవులు:— ఇప్పుడు నేను ఏమీ ఎక్కువగా చెప్పలేదండి. మేము discuss చేసినవి agenda లో వున్నటువంటి విషయం మనవిచేశాను.

Mr Speaker — Was any agenda communicated previously before the meeting took place?

శ్రీ టి. వి రాఘవులు —వారు స్థూలంగా చెప్పింది కొఠారి కమిషన్‌ను దృష్టిలో పెట్టుకొని ఆ conference పెట్టారు Explanatory Notice అని నేను మనవి చేశాను

Mr Speaker —So no agenda was communicated previously General గా కొఠారి కమిషన్ రిపోర్టు discuss చేశారా?

Sri T Nagi Reddy —Very good, Sir I never knew that Conference is called without an agenda

### SECONDARY AND PRIMARY EDUCATION

392—

* 1442 Q —Sri G Sivaiah —Will the hon Minister for Education be pleased to state

(a) whether the Government propose to appoint a Commission on the model of University Grants Commission to study the problems of Primary and Secondary education and its working in the State, and

(b) if not, the reasons therefor ?

Sri T V Raghavulu .—(a) No, Sir.

(b) It is not considered necessary to appoint a Commission.

### SCHEMES FOR HIGHER EDUCATION

393—

* 1248 Q.—Sri P Gunnayya (Pathapatnam) :— Will the hon. Minister for Education be pleased to state .

(a) whether any schemes for the development of Higher Education in the State have been prepared during the years 1965–66; and 1966–67;

(b) if so, the number of night colleges established under the management of Sri Venkateswara and Osmania Universities for the study of higher education,

(c) the number of colleges under the managements of Universities, Government and private bodies respectively, and the number of colleges established for women out of them; and

(d) the number of Physical Education Colleges for both women and men respectively ?

Sri T V. Raghavulu —(a) Developmental schemes to the tune of Rs 64 11 lakhs have been prepared and implemented for Higher Educations during 1965–66 During 1966-67 developmental schemes to the tune of Rs. 70.70 lakhs have been formulated and implemented.

| (b) | Sri Venkateswara University. | Osmania University. |
|---|---|---|
| Evening Colleges. | Nil | 3 |

(c) The number of colleges for General Education as on 1-8-66 management wise (both day and Night) is given below :

| | Andhra University | Sri Venkateswara University | Osmania University | Total |
|---|---|---|---|---|
| Government. | 10 | 12 | 13 | 35 |
| Aided | 32 | 12 | 29 | 73 |
| University | 1 | 1 | 10 | 12 |
| Total. | 43 | 25 | 52 | 120 |

(ii) The number of colleges established for Women out of the above colleges is as follows :

| | Andhra University | Sri Venkateswara University. | Osmania University | Total |
|---|---|---|---|---|
| *Women's College* | | | | |
| Government | 2 | 2 | 1 | 5 |
| Aided. | 6 | 1 | 6 | 13 |
| University. | | | 1 | 1 |
| Total. | 8 | 3 | 8 | 19 |

(d) There is only one college of Physical Education (both for Men and Women) in the State established at Hyderabad under the management of the Government

శ్రీ ఎన్ రాఘవరెడ్డి: — ఇప్పుడు మంత్రిగారు సమాధానం చెబుతూ, మొదటి దానికి యిన్ని లక్షలు ఖర్చుపెట్టామని చెప్పారు. ఇందులో అడిగిన ప్రశ్న ఏమంటే ఏవేని పథకాలు తయారుచేయబడినవా అంటే యిన్ని లక్షలు ఖర్చుపెట్టామని చెప్పారు. ఇన్ని లక్షలు ఖర్చుపెట్టి చేయబడిన పథకాలు ఏమిటో, దానిగురించి జరిగిన progress ఏమిటో వివరాలు చెప్పాలి కాని, యిన్ని లక్షల ఖర్చుపెట్టామని చెబితే అది అభివృద్ధి ఎట్లా అవుతుందండి?

శ్రీ టి వి రాఘవులు:—ఆ పథకాలను అనుసరించే నేను సంఖ్యా వివరాలు కూడా యిచ్చానండి; కొంచెం ప్రశ్న అంతా కలిపి సమన్వయం చేసుకొంటె అర్థం అవుతుందండి.

శ్రీ టి. నాగిరెడ్డి — ఈ Higher education plan లో, గుంటూరులోను, అనంతపూర్ లోను post graduate courses పెట్టాలని ఒక scheme వున్నది కదా? ఆ scheme గురించి అంచనా వేశారా? దానిని ఈ సంవత్సరంలో అమలుజరుపుతారా? ఈ 61 లక్షల ఖర్చులో ఈ scheme కూడా యిమిడి వున్నదా?

శ్రీ టి. వి. రాఘవులు:—గుంటూరులో Post-graduate Centre గురించి, తగినటువంటి చర్య తీసుకుంటున్నారండి.

శ్రీ టి. నాగిరెడ్డి:—అనంతపురం సంగతి?

శ్రీ టి. వి. రాఘవులు:—అనంతపురం లేదండి.

శ్రీ సి హెచ్. రాజేశ్వరరావు.—అధ్యక్షా, ఈ ప్రశ్నలో "Whether any schemes for the development of higher education in the State had been prepared during the years 1965-66 and 1966-67?" అని అడగడం జరిగింది. వారు యిచ్చిన answer లో women education కు సంబంధించిన Colleges విషయం చెప్పారు ఇవి అన్నీ 1965-66 వ తరువాత సంవత్సరంలో కొత్తగా యేర్పాటు చేయబడ్డవేనా? లేక యిదివరకు continuous గా వున్న Colleges లో కొత్తగా classes గాని కొత్త chairs గాని యేర్పాటుచేసారా?

శ్రీ టి. వి. రాఘవులు — 1965-66 66-67 కు సంబంధించి యివి అన్నీ సంఖ్యా వివరాలు ఇచ్చానండి అదివరకు వచ్చినవాటికి improvement ఉన్నదండి. కొత్తగా కూడా వున్నాయండి

డాక్టర్ టి. ఎస్. మూర్తి:—Post-graduate Development Centre లో అనంతపురం, వరంగల్ కూడా వున్నాయాండి? వరంగల్ గురించి ఏమి చేసారండి?

శ్రీ టి. వి రాఘవులు:—వివిధ దశల్లో వున్నాయండి కొన్నింటికి land acquisition జరుగుతున్నదండి. కొన్ని కొంచెరే ముందు పోయినాయండి. ఈ స్థితిలో వున్నాయి.

ఒక గౌరవ సభ్యుడు:—ఈ No of Colleges లో ఒకటి Women's College అని చెప్పారు. Future లో అక్కడక్కడ Women's Colleges open చేసే దృష్టి ప్రభుత్వానికి వున్నదా?

శ్రీ టి. వి. రాఘవులు:—ఆలోచిస్తామండి.

COTTAGE INDUSTRIAL SCHOOLS

394—

* 369 Q.—Sri P Gunnayya.—Will the hon. Minister for Education be pleased to state.

(a) the district-wise number of Cottage Industrial Schools in the State;

(b) the strength of the said schools,

(c) the amount of scholarships granted during 1965 66 and 1966-67 respectively.

(d) whether the Government have any proposal to establish more Cottage Industrial Schools during 1967-68, and

(e) if so, the district-wise number of such schools?

Sri T V Raghavulu —

(a)

| | Name of the District | No. of schools reorganised. |
|---|---|---|
| 1 | Srikakulam | 3 |
| 2 | Visakhapatnam | 10 |
| 3 | East Godavary | 24 |
| 4 | West Godavary | 22 |
| 5 | Krishna | 9 |
| 6 | Guntur | 18 |
| 7 | Nellore | 4 |
| 8 | Kurnool | 2 |
| 9 | Cuddapah | 2 |
| 10 | Anantapur | 1 |
| 11 | Chittoor | 1 |
| 12. | Hyderabad. | 10 |
| | | 106 |

(b)

| | Name of the District | Total strength of the students |
|---|---|---|
| 1 | Srikakulam | 117 |
| 2 | Visakhapatnam | 709 |
| 3. | East Godavary | 1658 |
| 4 | West Godavary | 2105 |
| 5. | Krishna | 560 |
| 6. | Guntur | 961 |
| 7. | Nellore | 206 |
| 8. | Kurnool | 65 |
| 9. | Cuddapah | 158 |
| 10 | Anantapur | 12 |
| 11. | Hyderabad | 1128 |
| 12 | Chittoor | 62 |

(c) A statement is laid on the Table of the House.

(d) No, Sir

(e) Does not arise

## PAPER LAID ON THE TABLE OF THE HOUSE

*Vide onswer to L A Q No 394.* (*396)

STATEMENT SHOWING THE PARTICULARS OF SCHOLARSHIP SANCTIONED TO THE INDUSTRIAL SCHOOLS DURING THE YEARS 1965-66 and 1966-67

| S.No. | Name of the Industrial School. | Total amount sanctioned during the year 1965-66. | Total amount sanctioned during the year 1966-67. |
|---|---|---|---|
| | | Rs | Rs. |
| *Visakhapatnam* · | | | |
| 1 | Prabhat Ratna cottage Industrial Training Institute, Payakaraopet | 19,908 | 8,401 |

| 1 | 2 | 3 | 4 |
|---|---|---|---|
| 2 | Indira Industrial Training School, Vizianagaram | 6,052 | 7,392 |
| *East Godavari District.* | | | |
| 1 | Konaseema Bosubabu Cottage Industrial School Amalapuram | 22,360 | 1,093 |
| 2 | N D P Industrial Training Institute, Ananparty | 34,952 | 11,641 |
| 3 | Jayaprakash Cottage Industrial School, Sakhinetipalli | 36,726 | 4,976 |
| 4 | Sarangadhara Ind indstrial School for Women, Rajahmundry | 14,318 | 224 |
| 5 | Laxmi Industrial Training School, Ramchandrapuram | 14,748 | 8,036 |
| 6 | Gandhi Industrial School, Razole | 20,266 | 1,234 |
| 7 | Kamala Nehru Memorial Cottage Industrial School, Razole | 8,248 | . |
| 8 | Sidardha Cottag Industrial School, Ambajipet. | 3,291 | 1,120 |
| 9 | Nehru Memorial Industrial School, Ravulpadu | 2,265 | 4,256 |
| *West Godavari.* | | | |
| 1 | Sri Venkataratnam Memorial Cottage Industrial Training School, Tauku | 28,238 | .. |
| WEST GODAVARI DIST | | | |
| 2. | Bapuji Industrial School Palakol | 2,684 | 896 |
| 3. | Andhra Cottage Industrial School, Jinnur | 10,437 | 11,424 |
| 4. | Kumari Sandhyarani Technical Training School for Women, Eluru. | 26,458 | 4,032 |
| 5. | Laxmi Memorial Cottage Industrial Training Centre, Penumantra | 17,828 | 15,904 |
| 6. | Jayalakshmi Cottage Industrial School, Elamanchili. | 16,912 | 594 |
| 7. | Jyothivruthi Vidya Kendram, Tadepalligudem | 9,904 | 2,856 |
| 8 | Kanakayya Memorial Cottage Industrial School, Achanta. | 14,772 | 7,180 |

| 1 | 2 | 3 | 4 |
|---|---|---|---|
| 9. | Ravindranath Tagore Cottage Industrial School, Veeravasaram | 52,962 | 26,326 |
| 10. | Venkateswara Industrial School, Narsapur | 51,550 | 30,688 |
| 11. | Niranjan Cottage Industrial School, Samisragudem. | 8,818 | 4,632 |
| 12. | B R Ambedkar Memorial Cottage Industrial School, Ganapavaram | 8,706 | 4,552 |
| 13 | Mahalaxmi Cottage Industrial School, Nadipudi | 6,447 | 660 |
| 14 | Suryakantham Cottage Industrial Training School, Relangi | 6,664 | 6,048 |
| 15 | Swamiji Cottage Industrial School, Maruteru. | 14,796 | 6,048 |
| KRISHNA DISTRICT. | | | |
| 1. | St. Marys Technical School, Machavaram | 8,736 | 4,388 |
| 2. | Sri M. R. Appa Rao Bahadur Cottage Industrial School, Gudivada. | 15,562 | 7,616 |
| GUNTUR DISTRICT | | | |
| 1 | Nehru Memorial Industrial School, Guntur. | 27,510 | 1,568 |
| 2 | Industrial Training School, Nagulapadu | 1,134 | — |
| 3. | Balramireddy Cottage Training School, Chebrole | 26,878 | 4,700 |
| 4 | A. E. L C. Industrial School, Guntur | 5,670 | 4,884 |
| 5. | Adarsa Technical Training School, Nidubrolu. | 23,254 | 3,584 |
| 6 | Nehru Sanketika Vidya Nilayam, Tenali. | 7,664 | 2,912 |
| 7 | Sarada Niketanam Indusirial School, Guntur. | 216 | 224 |
| 8. | St Joseph Girls Industrial School, Guntur | 4,178 | 3,056 |
| 9 | Yuvathi Vruthi Vidya Layam, Repalli | 1,414 | 224 |
| 10. | Bapuji Sevasamithi Technical Training Industrial School, Modukur | 714 | — |
| NELLORE DISTRICT. | | | |
| 1 | Kasturidevi Industrial School, Nellore, | 1,628 | — |

శ్రీ సి హెచ్. రాజేశ్వరరావు:—అధ్యక్షా; Cottage Industries లో training ఇచ్చే schools ఇన్ని వున్నాయని చెప్పారు మంత్రిగారు వీటిలో ఏ ప్రత్యేకమైనటు వంటి cottage industries కి సంబంధించినటువంటి education యిస్తున్నారండి?

శ్రీ టి. వి రాఘవులు:—Cottage industry అంటే కుటీర పరిశ్రమండి

Mr Speaker —It is not the translation that he wanted.

ప్రజల న్యాయమైన హక్కుల రక్షణకు నిలబడిన, వేలాది రైతుకూలీలపై, ప్రజా సేవకులపై తీవ్రమైన క్రిమినల్ కేసులతో నిర్బంధ విధానము కొనసాగించుతూ ప్రజలను ఖూనీచేస్తూ, పౌరహక్కులను కాలరాస్తున్న భూస్వాములను స్వేచ్ఛగావదలి, వారి మారణాయుధాలు స్వాధీనము చేసికొనని భూస్వామ్య అనుకూల కాంగ్రెసు ప్రభుత్వ విధానానికి నిరసనగా

To reduce the allotment of Rs. 9,61,69,000 for Police by Rs 100

to criticise the Government for not putting an end to the Police Raj.

The Cut motion were negatived.

Mr Deputy Speaker —The question is

To reduce the allotment of Rs 9,61,69,000 for Police by Rs. 100

to criticise the Government that the Police administration in Hyderabad City is not properly conducted and administered as in other parts of Andhra Area and the City Police looks to me most inefficient in Law and Order

To reduce the allotment of Rs, 9,61,69,000 for Police by Rs. 100

to criticise the Government that the Police Officers are not active to supervise the subordinate Officials regularly and not effective in the prompt action.

To reduce the allotment of Rs 9,61,69,000 for Police by Rs 100

to criticise the Government for not listing the grade of Inspectors of Police to Gazetted rank, in view of the Tahasildars and B.D Os are up-graded as Gazetted Officers

To reduce the allotment of Rs 9,61,69,000 for Police by Rs. 100

to criticise the Government for not increasing the salaries of Police constables and other such categories as Rs 100/ as basic salary in view of the present economic conditions.

To reduce the allotment of Rs 9,61,69,000 for Police by Rs 100

హుజూర్‌నగర్ తాలూకాలోని వెల్‌దండ గ్రామములో, పోలీసు క్యాంపు ఏర్పాటుచేసి ఆ గ్రామముపై పోలీసురాజ్యము సాగిస్తూ ప్రక్కనే యున్న కొక్కిరేని గ్రామములో కాంగ్రెసు వారిని ప్రోత్సహించి రైతులయొక్క ఏడు బావుల మీది మోటలని కూలగొట్టుటకు అవకాశమిచ్చిన కాంగ్రెసువారి దుష్ట పన్నాగాన్ని నెరవేరుస్తున్న ప్రభుత్వ విధానానికి నిరసనగా.

To reduce the allotment of Rs. 9,61,69,000 for Police by Rs 100

నల్లగొండ జిల్లాలో 1500 మంది ప్రజాకార్యకర్తలపై కేసులు బనాయించి సంవత్సరాల తరబడి విచారణ పేరుతో కోర్టులకు త్రిప్పుచున్న పోలీసు నిర్బంధ విధానానికి నిరసనగా.

To reduce the allotment of Rs. 9,61,69,000 for Police by Rs 100

ఖమ్మం పోలీసు సర్కిల్ ఇన్స్పెక్టర్ రాజకీయకక్షతో అనేక అక్రమ కేసులు పెట్టి వారిని నష్టపెట్టుచున్నాడని ఆ పోలీసు డిపార్టుమెంటు దృష్టికి తేబడినప్పటికి ఎలాంటి చర్యగైకొనని ప్రభుత్వ విధానానికి నిరసనగా.

To reduce the allotment of Rs 9,61,69,000 for Police by Rs 100

ఖమ్మం జిల్లాలో భూస్వాములు గత రెండు సంవత్సరాలనుంచి, అనేక గ్రామాలలో రైతు వ్యవసాయ కార్మికులను అణచుటకు సాగిస్తున్న అనేక దౌర్జన్యాలను అరికట్టమని కోరినప్పటికి ముఖ్యంగా పోలీసు డిపార్టుమెంటు వారితో మిలాఖతైనప్పటికి, ప్రభుత్వం ఎలాంటి చర్యగైకొననందుకు నిరసనగా.

To reduce the allotment of Rs 9,61,69,000 for Police by Rs 100

ఇల్లెందు తాలూకా పోలీసు సబ్‌యిన్స్పెక్టరు అచ్చట కోల్‌మైన్ కార్మికులపై జరుపుతున్న దౌర్జన్యాలను అరికట్టమని ఉన్నతాధికార్ల దృష్టికి తేబడినప్పటికి ఎలాంటి చర్యగైకొనని ప్రభుత్వ విధానానికి నిరసనగా

To reduce the allotment of Rs 9,61,69,000 for Police by Rs. 100

ఖమ్మం తాలూకా, పెదగోపతి గ్రామంలో సాధారణ ఎన్నికల సందర్భములో పోలింగు రోజున కమ్యూనిస్టు పార్టీ ప్రచార నిమిత్తమై వెళ్ళిన కొదుమూరు కార్యకర్తలను హత్యచేయుటకై ఆ గ్రామ భూస్వామి గుండాలతో కలసి దాడిచేసినా, తిరిగి కౌంటరుగా చిత్రించి ఆదేకార్యకర్తలపై కేసులు బనాయించారు పోలీసులు భూస్వాములతో కలిసి అర్ధరాత్రివేళ నిద్రలో ఉన్న స్త్రీ పురుష వ్యత్యాసం లేకుండా అరెస్టులు గావించిన ప్రభుత్వ దమన నీతికి నిరసనగా.

To reduce the allotment of Rs. 9,61,69,000 for Police by Rs 100

ఖమ్మం తాలూకా కాచిరాజుగూడెంలో భూస్వాములు ముఖ్యంగా రైతు వ్యవసాయ కార్మికులపై గత రెండేళ్ళనుంచి సాగించిన దౌర్జన్యాలను అదుపులో పెట్టమని అనేక విజ్ఞప్తులు పెట్టినప్పటికి పోలీసు డిపార్టుమెంటు ఎలాంటి చర్యగైకోనందువ ఆ గ్రామంలో పగలు హత్యగావించ బడేవరకు దౌర్జన్యాలు సాగిసందున. ప్రభుత్వ పాక్షిక వైఖరికి నిరసనగా.

To reduce the allotment of Rs 9,61,69,000 for Police by Rs. 100

నల్లగొండ జిల్లా, ఈదులూరు, వెలిదొండ మొదలగు గ్రామాలలో ఏ గొడవ లేకున్నా పోలీసుక్యాంపులు పెట్టి ప్రజలను నిర్బంధిస్తున్నందుకు.

To reduce the allotment of Rs 9,61,69,000 for Police by Rs 100

నల్లగొండ జిల్లాలో భూస్వాములు లైసెన్సులు కలిగిన తుపాకులతో గత రెండు సంవత్సరాలుగా ప్రజలను కాల్చి చంపుచున్నా తెండసేలమ్మ్రి ఈదులూరు, పోలుమల్ల మొదలగు చోట్ల వారినుండి తుపాకులు స్వాధీన పర్చుకొనిన ప్రభుత్వ విధానానికి నిరసనగా.

To reduce the allotment of Rs 9,61,69,000 for Police by Rs 100

Government failed to provide Quarters to the Police People at Kurichedu in Nellore District

To reduce the allotment of Rs 9,61,69,000 for Police by Rs 100

To criticise the Government in not rooting out corruption among Police Officials and in not having direct recruitment of Police Sub-Inspectors

The cut motions were negatived.

Mr Deputy Speaker :— The question is

"That the Government be granted a sum not exceeding Rs 9,61,69,000 under Demand No XIII–Police"

The motion was adopted

DEMAND NO XVII–EDUCATION Rs 34,06,26,000

Sri T V. Raghavulu .—Sir, I beg to move

" That the Governmant be granted a sum not exceeding Rs 34,06,26,000* under Demand No. XVII–Education"

Mr. Deputy Speaker .—Motion moved.

Sri A Madhava Rao — Sir, I beg to move:

To reduce the allotment of Rs. 34,06,26,000 for Education by Rs. 116

In as much as the Osmania Univerty prescribed a rule that no person who has not passed the matric examination at the first chance, thereby depriving the bulk of the pupils from college education.

Mr. Deputy Speaker.- Cut motion moved

Sri K Ramanadham, — Sir, I beg to move .

To reduce the allotment of Rs 34,06,26,00) for Education by Rs 100

ఆంధ్రప్రదేశ్ అగ్రికల్చరల్ యూనివర్శిటీ ఉద్యోగులందరిని క్రమబద్ధం చెసి సమానముగా చూడనందుకు గాను ప్రభుత్వమును విమర్శించుటకుగాను

To reduce the allotment of Rs 34,06,26,000 for Education by Rs 100

To criticise the Government for not raising the pay scales of the teachers

---

* A Note on Demand No XVII – Education is printed as appendix.

To reduce the allotment of Rs 34,06,26,000 for Education by Rs 100

To criticise the Government for not establishing a polytechnic at Kaikalur, in Krishna District because of the area is very backward in all respects

Mr Deputy Speaker — Cut motions moved

Sri S Jagannadham — Sir, I beg to move:
To reduce the allotment of Rs 34,06,26,000 for Education by Rs 100

To urge upon the Government to change the present examination system in the Schools.

To reduce the allotment of Rs. 34,06,26,000 for Education by Rs 100

To urge upon the Government to issue certificates to all the VII form failed students to the effect that they have passed S S L C. examination so as to enable them to prosecute their studies in colleges.

To reduce the allotment of Rs 34,06,26,000 for Education by Rs 100

To urge upon the Government to abolish English teaching in Elementary schools, in view of the Cabinet decision to introduce Telugu as medium of instruction in Colleges

To reduce the allotment of Rs 34,06,26,000 for Education by Rs 100

Failure of the Government to provide full equipment to High Schools in the State,

To reduce the allotment of Rs 34,06,26,000 for Education by Rs 100

to urge upon the Government to provide free education to all students upto S S. L. C or 7th Form in Schools

Mr. Deputy Speaker.— Cut motions moved.

Sri Ch Rajeshwara Rao.— Sir, I beg to move

To reduce the allotment of Rs. 34,06,26 000 for Education by Rs. 100

For objecting the young boys to the rigours of experimentation in educational system causing heavy mental taxation to the young boys and girls.

To reduce the allotment of Rs. 34,06,26,000 for Education by Rs. 100

For the failure of the State Government in opening a polytechnic in Karimnagar District despite repeated promises by the state Government since the last decade.

To reduce the allotment of Rs 34 06,26,000 for Education by Rs. 100

For the failure of the Government in seeing to the fact that teachers for the respective subjects are allotted to each and every school with a view to give good education to the students

To reduce the allotment of Rs. 34,06,26,000 for Education by Rs 100

For effecting the transfers of teachers out of consideration not related to the quality of education and the needs of the schools concerned.

To reduce the allotment of Rs. 34,06,26,000 for Education by Rs 100

For the failure of the education department in conducting the regular inspection of schools with a view to improve the academic and administrative positions of the schools.

Mr Deputy Speaker.— Cut motions moved.

Sri R Satyanarayana Raju·—M L A. Sir, I beg to move·

To reduce the allotment of Rs. 34,06,26,000 for Education by Rs 100

Free Education పేరుతో పాఠశాలలో విద్యార్థుల వద్ద అనవసర ఫీజులు వసూలు చేస్తున్నారు ఈ రీత్యా ఫ్రీ ఎడ్యుకేషన్ ఆచరణలో లేదనే చెప్పాలి, ఇందుకు అరికట్టే చర్యలు తీసుకోనందున.

To reduce the allotment of Rs. 34,06,26,000 for Education by Rs. 100

విద్యాశాఖలో డైరక్టరేట్లు గతంలో కంటె అదనంగా పెంచివేసారు. అన్నీ రద్దు చేసి ఒకే డైరక్టరేటు క్రింద నడిపించాలి. ఇందుకు చర్యలు లేనందున విరసనగా.

Mr. Deputy Speaker — Cut motions Moved.

Sri P. seshavatharam ·— Sir, I beg to move:

To reduce the allotment of Rs. 34,06,26,000 for Education by Rs. 100

ప్రస్తుతం విద్యా పరిమాణం దిగజారిపోయినది. విద్యా సంస్థలయందు ప్రభుత్వం వారు శ్రద్ధ వహించుటలేదు.

Mr Deputy Speaker:— Cut motion moved.

Sri B Narsimha Reddy:—Sir, I beg to move ·

To reduce the allotment of Rs. 34,06,26,000 for Education by Rs. 100.

ఇప్పటికి మాతృ భాషలో బోధనా పద్ధతి అన్ని అంతస్థుల్లో ప్రవేశ పెట్టకుండా త్రిభాషా విధానాన్ని కొనసాగిస్తూ, బాలబాలికలు, యువతీయువకుల మనోవికసానికి బదులు, ఉన్నమతిని పోగొడుతున్న ప్రభుత్వ విధానానికి నిరసనగా.

Mr Deputy Speaker — Cut motion moved

Sri G. Sivaiah, :—Sir, I beg to moved :—

To reduce the allotment of Rs. 34,06,26,000 for Education by Rs 100

To criticise the Government for not raking into consideration of the construction of High School building at Puttur, Chittoor District.

To reduce the allotment of Rs 34,06,26,000 for Education by Rs. 100.

to criticise the Government for not considering to sanction money for the High School Buildings at Vadamalpet, Sorakayapet, Kattakirda, Venkatapuram, Kuppombadur, Vedurkuppam, Sreerangarajapuram, Kattirapalli and Taduku in Puttur Taluq, Chittoor District.

To reduce the allotment of Rs. 34,06,26,000 for Education by Rs. 100

to criticise the Government to open a High School at Pachikapallem and Nallavengavapalli in Puttur Taluk, Chittoor District.

To reduce the allotment of Rs. 34,06,26,000 for Education by Rs. 100.

to criticise the Government for not opening a Teachers' Training College and a Law College at Tirupati

To reduce the allotment of Rs 34,06,26,000 for Education by Rs. 100.

to criticise the Government for not properly supplying scientific materials for laboratories, furniture, and adequate staff to the High Schools in Puttur Taluk in Chittoor District.

To reduce the allotment of Rs. 34,06,26,000 for Education by Rs. 100.

to criticise the Education department for not opening one elementary school for each village or hamlet when there are 25 school going aged children in general in the State, and Puttur Taluk in Chittoor District in particular

Mr. Deputy Speaker.—Cut motions moved

Sri Vavilala Gopalakrishnayya.—Sir, I beg to move

To reduce the allotment of Rs. 34,06,26,000 for Education by Rs. 100.

to criticise the Government for not issuing certificates to the candidates of 'Cinema Operators' Examination'.

To reduce the allotment of Rs. 34,06,26,000 for Education by Rs 100

to criticise the Government for not implementing Telugu as medium of instruction.

Mr Deputy Speaker —Cut motions moved

Sri K. Muniswamy —Sir, I beg to move

To reduce the allotment of Rs 34,06,26,000 for Education by Rs 100.

to criticise the Government for not giving selection grade for teachers frequently

To reduce the allotment of Rs 34,06,26,000 for Education by Rs. 100.

to criticise the Government for not implementing Kotari Commission's recommendations in the Department.

To reduce the allotment of Rs 34,06,26,000 for Education by Rs. 100.

to criticise the Government for not raising the scales of pay for teachers in the Department.

To reduce the allotment of Rs 34,06,26,000 for Education by by Rs 100

to criticise the Government for not opening I T I. at Gullumpet Nellore District

To reduce the allotment of Rs. 34,06,26,000 for Education by Rs 100

to criticise the Government for not opening teachers' Training School at Sathyavedu, Chittoor District

Mr. Deputy Speaker :—Cut motions moved.

Sri R Mahananda.—Sir, I beg to move .

To reduce the allotment of Rs 34,06,26,000 for Education by Rs 100

Government failed to provide adequate funds to Tarlupadu and

Tallur Samithis in Nellore District to open Upper Primary Schools, even on contribution basis by the Villagers

Mr Deputy Speaker :—Cut motions moved.

Sri C Vengaiah —Sir, I beg to move .

To reduce the allotment of Rs. 34,06,26,000 for Education by Rs. 100,

to criticise the Government in not keeping up to standard in education and in not furnishing institution for necessary Technical Education

Mr Deputy Speaker :—Cut motions moved

Sri Kotari Munuswamy, —Sir, I beg to move

To reduce the allotment of Rs 34,06,26,000 for Education by Rs 100

to criticise the Government for not providing residential quarters to teachers in the villages

To reduce the allotment of Rs. 34,06,26,000 for Education by Rs 100

to criticise the Government for not giving promotions on merit basis in the Department

Mr Deputy Speaker :—Cut motion moved

Sri R Satyanarayana Raju —Sir, I beg to move :

To reduce the allotment of Rs. 34,06,26,000 for Education by Rs 100

విద్యాశాఖలో 10 శాతం కోత విచక్షణారహితంగా అమలు జరుపుతున్నారు ఈ రీత్యా 15 వేల ఉపాధ్యాయులు రిట్రెంచ్‌మెంటుకు గురవతున్నారు విద్యాశాఖామాత్యులు రిట్రెంచి తాత్కాలికంగా అవుచేసామంటారు ఆ చరణలో అనేక చోట్ల తొలగించారు యిందుకు నిరసనగా.

Mr Deputy Speaker :—Cut motions moved:

Sri S Jagannadham :— I beg to move

To reduce the allotment of Rs 34,06,26,000 for Education by Rs. 100.

to urge upon the Government to abolish the slip test examination system in schools

Mr Deputy Speaker :—Cut motion moved.

శ్రీ బి. రత్నసభాపతి :— అధ్యక్షా, మంత్రిగారు ఈ శాఖపైన ఒక statement యిచ్చారు. ఆ statement చదువకముందు చాల వివరాలు యిస్తారు అనే ఆశతో ఉన్నాము. కాని statement చూసినతరువాత చాల నిరుత్సాహకరమైన వ్యవహారం అయింది. నిన్న సాయంత్రం ఈరోజు ప్రశ్నల list యిచ్చినప్పుడు చాల వివరాలు యిందులో ఉన్నాయి. వీటిపైన వారు specific గా సమాధానం యిస్తారు. ఈ demand పైన చర్చ జరిపేటప్పుడు మాకు కావలసిన విషయాలు అన్నిటిపైన వారు సమాధానం యిస్తారు అనుకొన్నాము. కాని ఈరోజు వారు యిచ్చిన సమాధానాలు, statement లో తెలిపిన విషయాలు ఎంత అసందిగ్ధంగా ఉన్నాయో అదే విధంగా ఉన్నాయి. ఇట్లాంటి statement, ఇట్లాంటి సమాధానాలు యిస్తే మేము చేయ

గలిగింది ఏమీలేదు దాదాపు 20 సంవత్సరాలుగా స్వతంత్రం వచ్చినది మొదలుకొని విద్యాశాఖపైన ఎక్కువ శ్రద్ధ చూపించడం జరుగుతూ ఉన్నది 20 సంవత్సరాలలో మనం చేసిన వ్యవహారం ఏమిటిఅని ఒక సమీక్ష మనకు ఉంటేనే తప్ప ఎంతవరకు సాధించాము అన్న విషయం తెలుకోడానికి, ప్రతిపక్ష సభ్యులుగాని, ప్రభుత్వ పక్ష సభ్యులుగాని దేశంలో ప్రజలుగాని మనం చేయవలసిన వ్యవహారం ఏది అని తెలుసుకోవడం దుస్సాధ్యం అని నేను మనవిచేస్తున్నాను. మొట్టమొదట మనం ఆలోచన చేయవలసిన విషయం ఒకటి ఉన్నది ప్రజాస్వామ్యం అన్నది ప్రజల విద్య విజ్ఞానం పైన ఆధారపడి ఉంటుంది intelligent participation విషయాలు తెలుసుకొని, అర్థంచేసుకొని మనం అందులో participate చేస్తేనేగాని ప్రజాస్వామికము వర్ధిల్లడం కష్టం అనే విషయం మనకు తెలుసు మీకుకూడ తెలిసినటువంటి విషయమే. గ్రీక్ దేశం చరిత్రలో చదివి తెలుసుకొన్న విషయం. అరిస్టోటల్ అన్నటువంటి విద్యా విజ్ఞానవంతులు, తత్వవేత్తలు, మహాపురుషులు ఒక విషయం చెప్పారు That community will have the lowest stage when it neglects its education ఆ దృష్ట్యా విద్యావిజ్ఞానం పెంపొందిస్తేగాని ప్రజాస్వామికం బ్రతకదు 20 సంవత్సరాలనుంచి అనుభవిస్తున్న స్వతంత్ర దేశంలో ఎంతవరకు మనం విద్య సాధించాము అన్నది ఆలోచనచేస్తే నిజంగా చాల ఘోరంగా ఉన్నది. ఈ రోజున మన జనాభాలో అక్షర జ్ఞానంవున్న శాతం 21 అని తెలియజేశారు ఇది ఇదివరకు గవర్నమెంటు యిచ్చిన రిపోర్టులను, ఇతర రిపోర్టులను గమనిస్తే, పరిశోధిస్తే తెలిసే విషయం. **అధ్యక్షా, 21 శాతం మాత్రమే ఇన్ని సంవత్సరాల తరువాతకూడా అక్షరాస్యత మన** జనాభాకు మనం కలిగించామంటే, యిది ఎంత ఘోరమైన విషయమో గమనించ వలసినదిగా నేను కోరుతున్నాను. 47 వ సంవత్సరంనుండి యిప్పటివరకూ మనం కొన్ని కోట్ల రూపాయిలు ఖర్చుపెట్టినప్పటికి, ప్రాథమికంగానైనా మనం అక్షర జ్ఞానాన్ని ప్రజలకు కలిగించలేకపోయినామంటే యీ నాడు మనమెంత ఘోరమైన పరిస్థితిలో వున్నామో యిది నిరూపిస్తుంది. ఇతర దేశాలను చూడండి. మన దేశాన్ని ఆదర్శంగా పెట్టుకుని స్వాతంత్ర్యాన్ని సంపాదించిన ఇండొనీషియాను చూడండి. మన దేశంలో 14, 15 రాష్ట్రాలు వున్నవి, ఇండొనీషియాలో మూడువేల చిల్లర ద్వీపాలు వున్నవి అక్కడకూడా ఎన్నోరకాలైన భాషలు, ప్రజలు, సెక్షన్సు వున్నాయి. మన దేశాన్ని ఆదర్శంగా పెట్టుకుని స్వాతంత్ర్యమును సంపాదించిన దేశాలలో వారు నిరక్షరాస్యతను ఎంతవరకూ నిర్మూలించగలిగారో చూస్తే మనకు చాలా ఆశ్చర్యం కలుగుతుంది. మనవారు ఎందుకని అటువంటి ప్రయత్నాలు చేయలేకపోయినారు? ఈ పరిస్థితికి కారణం ఏమిటి? 63 వ సంవత్సరానికి వారు 82 పర్సెంట్ లిటరసి సంపాదించగలిగారు ఇన్ని సంవత్సరాలుగా యింత ఖర్చుపెట్టినప్పటికీ, యింత ప్రయత్నం చేసినప్పటికీ సాధించగలిగింది ఏమిటి? ఇరవై సంవత్సరాలుగా కాంగ్రెసు వారు అధికారాన్ని మొనాపొలీగా తీసుకున్నప్పటికి, కోట్లకొలది రూపాయిలు ఖర్చు పెట్టినప్పటికీ ఎందువలన ప్రాథమికమైన అక్షర జ్ఞానాన్నికూడా ప్రజలకు కలిగించలేక పోయినారు? దీనికిగల కారణం ఏమిటి? ఎప్పుడైనాసరే యీ విషయాన్నిగూర్చి ఆలోచించారా? అని నేను అడుగుతున్నాను దీనికి సమాధానం కావాలి. దీనిపై ఎప్పుడైనా రెవ్యూ చేశారా? అని అడుగుతున్నాను. అటువంటి రెవ్యూ ఎందువలన

జరగలేదు? లేక, లిటరసీ పెరిగితే తమ అధికారానికి ప్రమాదం చేకూరుతుందని అనుకున్నారా? అని నేను సూటిగా అడుగుతున్నాను.

అధ్యక్షా, మనం 1950 వ సంవత్సరంలో కాన్‌స్టిట్యూషన్ తయారు జేసు కున్నాం. అప్పుడే డైరెక్టివ్ ప్రిన్సిపుల్స్ ఏర్పాటుచేయడం జరిగింది. పది సంవత్స రాలలోపు పిల్లలందరికీ కంపల్సరీగా విద్యను గరపవలయుననే నిర్ణయంకూడా అప్పుడే తీసుకొనడం జరిగింది. ఇప్పటికి దాదాపు 17 సంవత్సరాలైంది, ఎంతవరకూ యీ కంపల్సరీ విద్యావిధానాన్ని సాధించారు? అని అడుగుతున్నాను. మనకు ఇచ్చిన స్టేట్‌మెంటులో యీ సంవత్సరం 40 వేల మంది పిల్లలను కంపల్సరీ విద్యావిధానం క్రిందకు తీసుకువస్తామని తెలియజేశారు. ఇది ఎస్టిమేషన్ మాత్రమే. ఎంతమందిని తీసుకువస్తారో చెప్పడం కష్టం. ఎందుకంటే యింతవరకూ మన ప్రభుత్వం సాధించిన దానినిబట్టిచూస్తే యీ సందేహం తప్పకుండా కలుగుతుంది. కాన్‌స్టిట్యూ షన్‌లో, డైరెక్టివ్ ప్రిన్సిపుల్‌గా దీనిని ఏర్పాటు చేసుకున్నామనే విషయాన్నికూడా యీ ప్రభుత్వం మరచిపోయింది. 61 లో ఆక్టు పాస్ చేశారు. ఆ తరువాత, సాధించింది ఏమిటి? చాలా ఆశ్చర్యం కలుగుతుంది మనకు ఆ రిపోర్టుచూస్తే. సాధించింది ఏమీలేదు. 65-66 వ సంవత్సరం రిపోర్టును చూస్తే 6-11 సంవ త్సరాల మధ్యవున్న పిల్లలలో 47 లక్షల 93 వేల మందిని దీని క్రిందకు తీసుకు రావడం జరిగిందని చెప్పారు. అలాగే ఒకటినుండి అయిదవ తరగతి వరకు 37 లక్షల మంది పిల్లలకు విద్యాభ్యాసానికి అవకాశం కలిగించామన్నారు. ఇది చాలా స్పెక్టాక్యులర్ అచీవ్‌మెంటుగా కనబడుతుంది. అదే రిపోర్టులో మనకు చాలా ఆశ్చర్యక రమైన విషయాలు కనబడతాయి. వాస్తవాన్ని ప్రభుత్వం మభ్యపరచడానికి ఎంతో ప్రయ త్నించింది. ఒకటవ తరగతినుండి అయిదవ తరగతివరకు చదువుతున్న పిల్లలు 37 లక్షల మంది పిల్లలు. ఇందులో ఒకటవ తరగతినుండి అయిదవ తరగతికి వచ్చేటప్పటికి వారి సంఖ్య ఎంతవున్నది? 34 శాతంకు వచ్చింది. అంటే ఏమిటి? ఒకటవతరగతిలో 37 లక్షలమంది పిల్లలువుంటే అయిదవ తరగతికి వచ్చేటప్పటికి మూడు లక్షలమంది అవుతున్నారు. దీనికి కారణం ఏమిటి? ఈ ఫిగర్సు ప్రభుత్వం యిచ్చిన రిపోర్టు లోనే వున్నాయి. ఈ స్టేట్‌మెంట్‌లో వుండకపోవచ్చు. ప్రభుత్వం యిచ్చిన రిపోర్టులోనే వున్నాయి. దీనినిబట్టి పరిస్థితి ఎంత నిరుత్సాహంగా వుందో గమ నించండి. కాబట్టి, కంపల్సరీ విద్యావిధానం సరిగా అమలుజరుపడంలేదన్న మాట. దీనికి కారణం ఏమిటి? ప్రజలకు చెప్పకుండా ఎందుకు మభ్యపెడుతున్నారు? ఆ రకంగా మభ్యపెట్టడం మనలను మనమే మోసం చేసుకోవడం, మనకు మనమే ద్రోహం చేసుకోవడం అవుతుందని మనవి చేస్తున్నాను.

అలాగే ప్రైమరీ ఎడ్యుకేషన్ ఎలా వుందో చూడండి. ప్రైమరీ ఎడ్యు కేషన్ విధానాన్ని స్వతంత్రం వచ్చినతరువాత యీ ప్రభుత్వం ఎన్నిసార్లు మార్చినదో నాకు జ్ఞాపకం కూడా లేదు. ఈనాడున్న పరిస్థితి మాత్రం చాలా ఘోరంగా వుందని మనవిజేస్తున్నాను. ఇది అందరికీ తెలిసినదే, మన పిల్లలు ఏ విధంగా బాధపడు తున్నారో మనందరకూ తెలిసినదే. ఒకటవ తరగతినుండి చూస్తే - టీచర్సును ఏ విధంగా చెప్పమంటున్నారో నాకు అయితే తెలియదుగాని, టీచర్సు మాత్రం

ఏ విధంగానూ చెప్పలేని పరిస్థితిలో వున్నారు. ఒకటి నుండి ఏడవతరగతి వరకూ అప్పర్ ప్రైమరీ స్కూలు విధానంగా ప్రవేశపెట్టారు. టీచర్సుకూడా గైడ్సు కొని, చదివి చెప్పవలసిన పరిస్థితి వచ్చింది అయినా వారు చెప్పలేకపోతున్నారు. పిల్లలూ గైడ్సు కొంటున్నారు. ఈ విధానం వలన ఉపయోగం ఏమిటి? పిల్లలు ఎలా అర్థం చేసుకోవాలి? ఎలా తాము చదివింది జీర్ణం చేసుకోవాలి? ఇదంతా ఏమీ అర్థంగాని పరిస్థితిలో వుంది ఒకటి, రెండు తరగతుల పిల్లలకుకూడా వారు మోయ్యలేనన్ని పుస్తకాలు పెట్టడం వారి శక్తిని పరీక్షించడానికా? లేక ఫిజికల్ ఎక్సర్‌సైజా? అని అడుగుతున్నాను.

ఇంకొక ఘోరమైన విషయంవుంది ప్రతి వూరులోను ప్రతి పట్టణంలోనూ ఏడవ తరగతి వరకూ ఉచిత విద్యావిధానాన్ని ప్రవేశపెట్టాలనే సదుద్దేశాన్ని ప్రభుత్వం చెప్పింది. ఇంక ప్రతి పట్టణంలోనూ పరిస్థితి ఎలావుందో గమనించండి? ఈ సిటీలో కార్పొరేషన్ స్కూల్సు ఎన్ని వున్నవో నాకు తెలియదుగాని. గవర్నమెంటు స్కూలులో సీటు దొరకడం మాత్రం దుర్లభం అయిపోయింది. బిడ్డ గర్భంలో వుండగానే రిజర్వు చేసుకోవలసిన దురవస్థ ఏర్పడింది దీనివలన ప్రైవేటుస్కూల్సు విరివిరిగా పెరిగిపోయాయి. వాటికి రికగ్నిషన్ లేకపోయినా, యీ బాధపడలేక తల్లిదండ్రులు ఆ స్కూల్సుకుపోయి పిల్లలను చేర్పించవలసిన ఆగత్యం ఏర్పడింది. ఇంక, అక్కడ 18 రూపాయిలకుపైగా కట్టాలి. ఇది ఎంతమందికి సాధ్యమవుతుంది? తీరా కష్టపడి చేర్పించినా వాటికి రికగ్నిషన్ లేకపోవడం వలన బిడ్డల భవిష్యత్తు ఎలా వుంటుందో చెప్పలేము. ఈ విధంగా వుంది మన విద్యావిధానం.

ఇది ఒకసారి మళ్లా ప్రభుత్వం తీవ్రంగా ఆలోచించవలసిన విషయం. స్కూలులో ఏదోవిధంగా సీటు వచ్చిందనే తృప్తి వచ్చినప్పటికీ ఉద్యోగస్థులుగా వున్న తల్లిదండ్రులకు ట్రాన్స్ఫరు అయితే అక్కడ రికగ్నిషను వున్న స్కూలులో సీట్సు దొరకడం దుర్లభంగా వుంటోంది ఇది చాల ఘోరమైన విషయం ప్రభుత్వం దీర్ఘంగా ఆలోచించవలసివుంది లేకపోతే యిట్లాగే యీ అధ్వాన్న పరిస్థితి శాశ్వతంగా వుండేటట్లు చేస్తారా? సెకండరీ ఎడ్యుకేషను వుంది అందులోకూడా చాల మార్పులు తెచ్చారు, విధానాలు మారాయి ఈ డిపార్టుమెంటువారు చేసిన మార్పులు. చేస్తున్న అడ్మినిస్ట్రేషనును బట్టి దీర్ఘంగా ఆలోచనచేస్తే నాకు ఒక కంపారిజన్ తోస్తున్నది. ప్రొహిబిషను చట్టం పెట్టారు. అడ్మినిస్ట్రేషను జరుగుతోంది దానివల్ల ప్రజలకు ఎంత మేలు కలిగిందో, ఎంతతృప్తి కలిగిందో అంతేతృప్తి యీ విషయంలో కూడ కలిగింది. ఏ స్కూల్సు చూచినా పాఠశాలలోమట్టుకు విద్య చెప్పడంలేదు అక్కడ జరిగేది సున్న. ప్రతి టీచరుకూడ ట్యూషనులు చెప్పుకుంటున్నారు. మా జిల్లాలో నాకు ఒక అనుభవంవుంది. కొంతమంది టీచర్సు స్టూడెంట్సు తమదగ్గర ట్యూషను పెట్టుకోకపోతే వారు ఎంత బ్రిలియంటుగా వున్నా కూడ ఫెయిల్ అయ్యే పరిస్థితి వుంది ఇటువంటి దురవస్థవుంది. ప్రతి స్కూలులోను — యీ ట్యూషనులు ఒక అలవాటైపోయింది. ఈనాడు మల్టీపర్పస్ విధానం పెట్టారు. అందులో పర్పస్ లేనిదే మల్టీ ఎక్కడ నుంచి వస్తుంది? కాని, ఎగ్జామినేషన్సులో పిల్లలు పాస్ కావడానికి ఎన్ని అవకాశాలు కావాలో అన్నీ కలిగిస్తున్నారు. క్లాసు టెస్టులో 25

పర్సెంటు మార్కులు, యాన్యువల్ ఎగ్జామినేషనలో 75 పర్సెంటు మార్కులు విద్యార్థి తెచ్చుకోవాలి కాని ఆ 75 పర్సెంటులో యాన్యువల్ ఎగ్జామినేషన్సులో—సున్న వచ్చినప్పటికి, క్లాసు టెస్టులో పాస్ అవుతాడు కనుక ఖచ్చితంగా పాస్ కావడానికి అవకాశం వుంది ఇటువంటివనేకం జరుగుతున్నాయి దీనిని గురించి మొన్న మొన్ననే వరంగల్లులో జరిగిన వ్యవహారం మీ దృష్టికి తెస్తాను క్లాసు టెస్టులో 25 పర్సెంటు—23 పర్సెంటు కూడ యివ్వలేదని, తక్కువ మార్కులు యిచ్చారని విద్యార్థులు టీచరును తన్నడంకూడ జరిగింది ఇది మన దృష్టికి వచ్చిన ఒక నిదర్శనము, ఒకచోట, ప్రతి స్కూలులోను పేరెంట్సుగాని, పిల్లలుగాని టీచర్సు ఇంటికి వెళ్ళి మార్కులు వేయించుకోడానికి నానా రకాలుగా ప్రయత్నం చేయడం జరుగుతోంది ఇది సామాన్యంగా ప్రతి స్కూలులోను జరుగుతూనే వుంది క్లాసు టెస్టులు, యాన్యువల్ టెస్టు అనేది థీరిటికల్‌గా చెబితే చెప్పవచ్చు కాని ప్రాక్టికల్‌గా ప్రాగ్మాటిక్‌గా ఏ విధంగా లాభంగా వుంటుందో నాకు అర్థం కావడంలేదు. మనం ఇంటర్నేషనల్ స్టాండర్డ్సు కావాలంటున్నాము. పరీక్షలలో పాస్ చేయించాలనే ప్రయత్నంకూడ చేస్తున్నాము దీనిని ఇతర దేశాలలో జరిగే విధానాన్ని బట్టి చూస్తే ఇది చాల శోచనీయంగా వుంది. ఇతర దేశాలలో ఫెయిల్యూర్స్ తక్కువ, పదిశాతం కంటె ఎక్కువ ఉండవు, ఫెయిల్యూర్స్ తక్కువ వుండాలనే తాపత్రయంవల్ల వారికి ఆ పదిశాతం అనేది రావడంలేదు అక్కడ విద్యాబోధన చక్కని స్టాండర్డ్సులో జరగడంవల్ల పాస్ కావడం ఎక్కువ అవుతోంది కాని, మన దేశంలో పర్సెంటేజ్ ఆఫ్ పాసెస్ ఎక్కువ చేయాలనే తాపత్రయంతో 80 పర్సెంటును మించి వుండాలనే తాపత్రయంతో మోడరేషను బోర్డు పెట్టాము. ఎగ్జామినర్సుకు లిబరల్‌గా మార్కులు వేయమని చెబుతున్నాము చదువుసరిగా లేకపోయినప్పటికీ, స్టాండర్డ్సు అధోగతిలో వున్నా, స్టాండర్డ్సు పడిపోయాయని ఒక ప్రక్క విద్యావేత్తలు చెబుతున్నప్పటికీ కూడ అది మరచిపోయి పర్సెంటేజ్ ఆఫ్ పాసెస్ ఎక్కువ చేయాలనే తాపత్రయంతో చేయడంవల్ల విద్యాబోధన దౌర్భాగ్యంగా వుంది లాంగ్వేజి ప్రాబ్లెం ఇరవై సంవత్సరాలుగా పరిష్కారం చేయలేని దురవస్థలో వున్నాము. ఈ రాష్ట్రానికిగాని, దేశానికిగాని కావలసినది ఏమిటి? మనమే యీ భాషాసమస్యను కఠినమైన సమస్యగా చేస్తున్నాము. 200 సం॥ రాజకీయ, ఆర్థిక, సాంఘిక — అన్నివిధాలా మనలను బానిసలుగా చేసిన ఇంగ్లీషు భాషను స్వతంత్రం వచ్చిన తరువాత కూడ వుంచవలసిన అవసరం ఎందుకు వచ్చిందని అడుగుతున్నాను నిజంగా చూచుకుంటే, 6 పర్సెంటు 7 పర్సెంటుకంటె ఎక్కువగా ఇంగ్లీషుభాషను అర్థంచేసుకునే జనాభా మనదేశంలో లేదు. దాదాపు 13 సంవత్సరాలు మన బాలురనెత్తిన వారికి అర్థంకాని ఇతర భాషను రుద్ది, వారి జీవితాలను వేస్టుచేస్తున్నామా, లేదా అనేది ఆలోచించాలని కోరుతున్నాను ఇప్పుడు త్రి లాంగ్వేజి ఫార్ములా పెటారు మొన్న పార్లమెంటు మెంబర్సుతో ఒక కమిటీ ఏర్పాటు చేశారు వారు దీర్ఘంగా ఆలోచించి రెండు భాషలతో ఒక పథకం రూపొందించారు. దానిప్రకారం మాతృభాష ఒకటి, తరువాత ఇతర రాష్ట్రాలలో వున్న కావలసిన భాష రెండవది. దానిని మనం ఎందుకు అనుసరించడంలేదు? దానిపైన ప్రశ్న వచ్చినప్పుడు మంత్రిగారు క్లియరుగా చెబుతారని ఆశించాను. కాని తప్పించుకున్నారు. మన నిర్దుష్టమైన విధానం—దృక్పథం ఏమిటి? మనం మాతృ

భాషను ప్రధానమైన భాషగా చేసుకొని అభివృద్ధి చేయడానికి ప్రయత్నంచేస్తున్నామా లేక ఇంగ్లీషుభాషనే అఫీషియల్ లాంగ్వేజిగా చేస్తున్నామా? ఒక నిదర్శనం చెబుతాను ఇండోనీషియాలో స్వతంత్రం రాకముందు లేనటువంటి ఒక భాషను సృష్టించుకొని కొద్దికాలంలోనే ప్రచారంలోకి తెచ్చి అఫీషియల్ లాంగ్వేజిగా చేశారు. దానిపేరు బహాసా ఇండోనీషియా దేశం మొత్తంపైన 3 వేల చిల్లర ద్వీపాలకు భాష తయారైంది మనదేశంలో వున్న ఒక భాషను తీసుకొని దేశభాషగా, అధికార భాషగా చేయడానికి అభ్యంతరం ఏమిటి? దక్షిణాదిలో హిందీపైన అనుమానాలు వుండవచ్చు వారు మనపైన ఎక్కువ సవారీ చేయడానికి అవకాశం వుంటుందను కోవచ్చు అదికాకపోతే ఇంకొకటి, అదీకాకపోతే మరొకటి తీసుకోవచ్చు. మన దేశంలో అన్ని భాషలకూ సంబంధించిన సంస్కృతం వుంది మనమంతా దానిని సులభంగా నేర్చుకోడానికి దానిని సింప్లిఫై చేసి దేశభాషగా చేయవచ్చుకదా? అటువంటి ప్రయత్నంకూడ ఎందుకు చేయలేదు? మాతృభాషకు సంబంధించి పిల్లలకు ప్రధానంగా ఏ భాష నేర్పాలనేది నిర్ణయించవలసిన అవసరం వుంది 20 సం లుగా ఆ ప్రయత్నము చేయలేదు ఇప్పటికీ చేయకపోవడంవల్ల చాల నష్టం కలిగింది. దానివల్ల విద్యాబోధనలోను, విజ్ఞానంలోను అన్ని విధాలా వెనుకబడిపోయాము ప్రత్యేకించి త్వరితంగా చేయవలసినదేమంటే—మాతృభాష తెలుగుభాషను రాష్ట్రానికి సంబంధించి అఫిషియల్ లాంగ్వేజిగా నిర్ణయిస్తూ, ఇతర రాష్ట్రాలకు సంబంధించి మనదేశంలోవున్న భాషను హిందీగాని, సంస్కృతం—సింప్లిఫైడ్ ఫారములో అందరికీ ఉపయోగపడే టట్లు, అందుబాటులో వుండేటట్లు రూపొందించాలని కోరుతున్నాను మరొక చిన్న విషయం చెప్పి ముగిస్తాను Technical training institutes, Physical training institutes గురించి ఒక మాట చెప్పి ముగిస్తాను ఇదివరకు విజయవాడలో ఒక Physical Education College ఉంటూ వచ్చింది. అది ఆంధ్ర ఏరియాకు ఉపయోగపడుతూవచ్చింది హైదరాబాదులో రెండూ చేర్చి ఒకటి చేసారు ఇక్కడ జరిగే వ్యవహారం చాలా ఘోరంగా ఉన్నది. ఆంధ్ర ఏరియాలో రెండు భాగాలు ఇక్కడ ఒక భాగం seats పంపకం జరుగుతున్నాయి విజయవాడ కాలేజిలో సంపూర్ణంగా ఆంధ్ర ఏరియాకు ప్రాతినిధ్యం ఉంటూ వచ్చినది. ఒక్కటిగా చేయడం వల్ల అదీ ఇదీ కూడ పోయింది. ఇపుడు parity వచ్చింది శాసనసభ్యులం చాలా అవస్థ పడుతున్నాము ఆంధ్ర ఏరియాలోనివారికి వారికి seats లేకుండా పోతున్నాయి. NCC, ACC పెంపొందించి physical గాను mental గాను దోహదం చేయాలనుకుంటున్నపుడు physical training ను restrict చేసి చదువుకోవాలనుకునే వారికి అవకాశం లేకుండా చేయడం న్యాయం కాదు విస్తృతం చేసే అవకాశం ఉందేమో చూడాలని కోరుతూ ఈ అవకాశం యిచ్చినందుకు కృతజ్ఞత తెలియ చేస్తున్నాను

Sri K V Vema Reddy (Kadiri) —Sir, I rise to support the demand In supporting the Demand I wish to make a few observations I touch only the salient features of it At the outset, it may be relevant to congratulate the Hon'ble Chief Minister and the Minister in charge of Education for adequately allocating the finances for Education Fortunately the axe of retrenchment has not fallen on

Education. As you know, Sir, Education plays a vital role in the national development and sovereignty vested in the people And it fosters the spirit of enquiry, conscience and sense of responsibility and the genius for a good Government Under the three Plan periods, Education made a vital progress so far as Higher Elementary Education, Secondary Education and Elementary Education are concerned As a matter of fact, no doubt a spectacular progress was made during the three Plan periods in the expansion of Education But it has only touched the fringes of the problem of illiteracy The liquidation of illiteracy is a long process and it cannot be achieved overnight In this attempt to liquidate illiteracy we have done our best and the Government has done its best But still it has a black spot on the educational map of Andhra State So far as one puts it, destiny is shaped in the schools which are the training grounds for a better citizenship Today, not only our State but other countries as well present a spectacle of indiscipline in various spheres of activities, especially in educational institutions The Students have taken up strikes even for trivial reasons And who are behind these strikes ? As a matter of fact, I may be excused if I say that the politicians are behind these strikes. The students are devoid of logic and reasoning. They are swayed by emotions and slogans and are swayed by the anti social elements who are bent upon destroying the fabric of democracy in this country

It is for the Government and the people and the leaders to see and allow the students to pursue their studies and equip themselves for a successful career in life As a matter of fact, the teacher plays a vital role in the implementation of discipline and enforcing disicipline in schools and colleges The teacher is the builder of the nation and he has to develop a big state of mind and he has to develop from time to time. As a matter of fact, he is to-day very frustrated and discontented No doubt, the Government is trying to improve the emoluments by increasing their salaries But it is not enough The paucity of funds comes in the way As a matter of fact the Government is anxious to implement the recommendations of the Kothari Commission But it involves heavy expenditure Unless the Centre comes to the aid of the State Government, the position of the teachers cannot be improved. The teachers are cast with the duties to enforce discipline in the schools and colleges and to mould the image of the boys into the future good citizenship and develop the idel and moral calibre.

So far as the educational system is concerned, to-day it is not realistic. It is more academic. It does not relate to the needs of the development of industries or agriculture. It deserves revolution. As a matter of fact, education must be more practical. As you know, Sir, recently about a few days back Rural Agriculture University was started. Some progress has been made in the matter of research in the various aspects in the matter of Agricultural sector contributing to increase in production. Education must be more realistic and frequent change in the system of education in the curriculum really paralyses the whole educational structure. It is for the educationist to be very cautious while introducing changes in the system of education.

Coming to Anantapur district, it has a congenial and cultural atmosphere for Women's education and also it has a college which was opend three decades ago associated with high traditions and better equipment There was demand for several years for starting the post-graduate courses I am sure, the Government will consider it favourably

So far as the Library movement is concerned, as a Chairman of the Local District Library, it is my duty to say that the Library movement has made sufficient progress There is need to develop the reading habit in the people But, very few libraries are opened in the villages The Government has to allocate more grants for opening more libraries though it is a non Plan scheme, but still it has got greater effect and the reading public are very desirous to have more libraries

So far as Elementary education is concerned, it is the most important As a matter of fact, it is being managed and controlled by the Panchayat samithis At the Panchayat level, the working of the Elementary schools in these samithis is far from satisfactory I know of some cases where some of the teachers in some places absent themselves for a number of days and draw salaries There is no proper supervision and control over them Even in 1952, the Government wanted to take over Elementary education I am sure that unless better supervision is made, the elementary schools will not be improved As regards separate Directorates, a separate Directorate has been constituted for Secondary Education a few years ago But, it is not so useful. The Director of Public Insatruction can be in charge of the entire education, both Higher Education, Secondary and Elementary There are Deputy Direcctors with Assistant Directors in charge of Elementary Education and Secondary education Thank you, Sir.

శ్రీ కె గోవిందరావు:—అధ్యక్షా.

విద్య నిగూఢ గుప్తమగు విత్తము. రూపము పురుషాళికిన్
విద్య యశస్సు. భోగకరి. విద్య గురుండు. విదేశ బంధువున్
విద్య విశిష్ట దైవతము. విద్యకు సాటి ధనంబు లేదిలన్

అని భర్తృహరి యేనాడో చెప్పాడు కాని యీనాడు అట్టి విద్యకు యీనాడు డబ్బు లేదు. డెమోకల్సు స్వోర్డు దానిపైన పడుతుంది. అంతేకాదు. డబ్బు లేకపోతే యీ రోజు విద్య లభ్యము కాదు విద్య ఉన్నా యీనాడు ఉన్న పరిస్థితి ఉద్యోగం లేదు. ఇవ్వాళ ఉన్నటువంటి పరిస్థితి ఒక విధముగా సమ్మప్పు చేయాలంటే మొదటి అడ్మిషన్సు దగ్గరనుంచి ప్రారంభించి అనేక కష్టనిష్ఠురాలకు లోనై పోలెడు డబ్బు ఖర్చు పెట్టి డిగ్రీ సంపాదించిన తరువాత ఒక యువకునియొక్క విద్యార్థి దశ అంతా అయిపోయిన తరువాత యే దశలో ఉన్నాడో ఒక దృష్టాంతంగా నాకు వచ్చిన ఉత్తరం ఒక ఇంజనీరింగు చదువు చదివిన విద్యార్థి దగ్గరనుంచి వచ్చిన ఉత్తరంలో ఒక వాక్యం చదివి వినిపిస్తాను.

"I am vacant from nearly one year as a Graduate passing the B A Examination in First Class I take no chance as the State Government is unable to provide any post, on the other hand there is retrenchment So please kindly see that any post irrespective my Degree in any Department be given to me" This is the position, Sir

మనం యీ రకంగా ఉన్న తరువాత యింత ఫ్రస్ట్రేషను పిల్లలలో యెందువల్ల? ఎంతో అవస్థపడి కష్టపడి చదువుకున్న తరువాత నాధ్యేయం ఇది అనే పరిస్థితి ఫ్రస్ట్రేషనులో దిగిపోతే యే దశలో విద్యా విధానం ఉందో, దేశ పరిస్థితులు గమనించడానికి ఉదాహరణగా మాత్రమే యిది మనవిచేస్తున్నాను విద్యా సంవత్సరం ప్రారంభం అయినది. యెక్కడ చూసినప్పటికి, యేకాలేజీకి పోయినప్పటికి సుమారు 20 నుంచి 25% స్టూడెంట్సుకి అడ్మిషన్సు దొరకడం లేదని బాధలు పడిపోతున్నారు కేవలం కాలేజీలలోనే కాకుండా ఫస్టుఫారం అడ్మిషన్సు దగ్గరనుండి విపరీతమైన బాధ కలుగుతున్నది కారణం తమకు తెలుసును ఈ రోజున పెట్టిన డెమోకట్సు స్వోర్డు యే నేషనలు యెమర్జన్సే వచ్చినా యెడ్యుకేషను మీదనే పడుతుంది యే చికాకు వచ్చినా యెడ్యుకేషనుకు స్పేరు చేయలేని పరిస్థితిలో వున్నాము ఇది విచారకరము క్రొత్త సెక్షన్సు వోపెను చేయడానికి వీలులేదని హైదరాబాదు సిటీలో కాలేజీలో సీట్సు దొరకడం అసాధ్యము. యెక్కడకు వెళ్ళినా యిదే పోజిషను బెజవాడగాని, విశాఖపట్టణంగాని యే ఊరికి వెళ్ళినప్పటికి క్రొత్త సెక్షన్సు శాంక్షను లేదు కాబట్టి అడ్మిషన్సు దొరకడం లేదు అంతేనా. కొన్ని కొన్ని చోట్ల ఈ కట్టు యెంత వికృతరూపాన్ని దాల్చిందంటే అప్పరు ప్రయిమరి 6 వ క్లాసు పెట్టిన తరువాత 7 వ క్లాసు పెట్టాలంటే శాంక్షను లేదు, లేకపోతే పిల్లలందరు యేమి కావాలి? ఈ రకమైన పరిస్థితి రోజు రోజు తయారవుతున్నది, 20 సంవత్సరాలు దూరం ప్రయాణం చేసిన తరువాత విద్యా విధానం ఏ దశలోఉందని చెప్పడానికి మాత్రమే చెబుతున్నాను ఇవ్వాళ పిల్లలకు అడ్మిషన్సు దొరుకుతాయో లేదో నేటివిటీ సర్టిఫికేటు తెచ్చుకొనడానికి యెన్ని బాధలు పడుతున్నారో వేరే చెప్పవలసిన అవసరం లేదు నేను అడుగుతున్నాను. కనీసం తహశీల్దారు చేయాలి యం యల్ ఏ చేయాలి శాసనసభ్యులు నేటివిటీ సర్టిఫికేటు యివ్వడానికి పనికిరారా? Cannot you do this much favour to Assembly Members and to students for convenience ఈ రోజున యీ విధముగా మొత్తంపైన స్టూడెంట్సుయొక్క బాధలు వర్ణనాతీతంగా ఉన్నాయి

శ్రీ టి ఏ. రాఘవులు:—శాసనసభ్యులు యివ్వవచ్చు.

శ్రీ కె. గోవిందరావు:—నేను చెబుతున్నాను. కొన్నింటికి ఏ అండ్ బి అని కొన్నింటికి ఉన్నది. ఏ అండ్ బీ అని కొన్నింటికి ముఖ్యంగా ఇంజనీరింగు సీట్లకు ఉన్నది ఇంజనీరింగు యిద్దరూ యివ్వాలి. ఈ రకమైన పద్ధతిలో కట్టు చేయడం న్యాయమేనా అని అడుగుతున్నాను. మన లిటరసీ విషయంలో యిందాక మిత్రులు చెప్పారు. పర్ క్యాపిటా యెక్సుపెండిచరు యెంత చేస్తున్నామనేది యెక్కువ చెప్పవలసిన అవసరం లేదు. ఒకటి మాత్రం మనవిచేస్తాను. కొఠారి కమీషను వారు యిచ్చిన రిపోర్టులో కొన్ని ఫిగర్సు యిచ్చారు. వారు "It is assumed that the total

expenditure on education would rise on constant prices It is very unlikely from Rs 12 per capita in 1965–66 to about Rs. 50 per capita in 1985–86. Even this is no comparison to other countries," అన్నారు జపానులో 244 రూపాయలు పర్ క్యాపిటా యెక్సుపెండిచరు, ఫ్రాన్సులో 298 రూపాయలు, యూ యస్ యస్.ఆర్ లో అంతా 378 వగైరా వగైరా యీ విధముగానేను యిది కూడా కాంస్టంటు ప్రయిసెసు అంటే మనం సుదూరమైన పరిస్థితిలో ధరలు యేరోజుకారోజు మారిపోతున్నవి కనుక ధరల నిలకడ సమస్య లేదు ఇంకా మన గాప్వైడరు అండువైడరు అవుతున్నది తప్ప దగ్గరకు రావడం లేదు అని మనవిచేస్తున్నాను తరువాత యీ పరిస్థితులలో పోనీ యితర దేశాలతో కంపేరు చేసుకోలేకపోతే కనీసం మన దేశంలో యితర రాష్ట్రాలతో కంపేరు చేసుకోగలిగిన స్థితిలో ఉన్నామ ? మన బడ్జెటులో 34 కోట్లు యిచ్చాము. అయిదవ వంతో లేక ఆరవ వంతో యిస్తున్నాము కేరళలో మూడవ వంతు యిస్తున్నారు. మన కంటె పంజాబులో యెక్కువ స్పెండు చేస్తున్నారు. మహారాష్ట్రలో స్పెండు చేస్తున్నారు అటువంటి పరిస్థితిలో మన రాష్ట్రంలో మాత్రం అయిదవ వంతుకు మించి యెప్పుడూ పోవడం లేదు. 20 సంవత్సరాల నుంచి ప్రజలందరలో కూడా జాతీయ చైతన్యం, జాతీయ వికాశాన్ని కలిగింది దేశభక్తిని ప్రబోధించే విద్యా విధానం తయారవుతుందని యెంతగా ఆశిస్తున్నప్పటికి కూడా ప్రజల కలలు అలాగే ఉండిపోయాయి. ఆచరణలో రోజురోజుకు దూరంగా పోతున్నాము కొఠారీ కమీషను రిపోర్టు వచ్చింది. అమలు జరుపుతారని అనుకున్నాము. అది యెంత సుదీర్ఘమైన రిపోర్టు నేను కూడా కొంతవరకు చదివాను. చాలా బాగుంది. యెన్ని కమిటీ రిపోర్టులు రాలేదు ? యెన్ని కమిటీలు వేయలేదు రాధాకృష్ణన్ కమిటీ, ఏ. ఎల్ నారాయణ కమిటీ, కుప్పుస్వామి కమిటీ రిపోర్ట్సు లేవా ? ఆ రిపోర్టులు యేమి చేస్తున్నాము ? సెల్ఫులో దాస్తున్నాము. బూజు పడుతున్నాయి అందు చేత యీ రోజుకైనా కొఠారి కమీషను రిపోర్టు అమలు జరుపుతారని నమ్మకం యేమిటి ? ఒక సెమినారు జరిపారు సెమినారు జరపడం తప్ప మిగతా రాష్ట్రాల మాదిరిగా సీరియసుగా తీసుకుని కొఠారీ కమీషను రిపోర్టును అమలు చేయడానికి బిగినింగు చేసే ప్రయత్నం ఉందా అని అడుగుతున్నాను అందుకు యీ మాత్రం కేటాయించారు యీ బడ్జెటులో ? లేదు. మదరాసు ముఖ్యమంత్రి స్టేటుమెంటు చేస్తూ టీచర్సు స్కేల్సు గురించి 2 కోట్లు ప్రొవైడు చేస్తున్నాము నెంబరు యివ్వాలని ఒక డైరెక్షను తీసుకుని కొఠారీ కమిషను రిపోర్టు అమలు జరపడానికి ప్రయత్నం చేస్తున్నప్పుడు మనం యేమి చేస్తున్నాము ? అది కనిపించ లేదు. అందుచేత సీరియసునెస్సు యిప్పటికైనా ఉన్నదా అని అడుగుతున్నాను పార్లమెంటులో కమిటీ వేశారు దానిని అమలుపరచడానికి అసెంబ్లీ నుండి యెందుకు కమిటీ వేయకూడదు. యెంతవరకు ప్రాక్టికలుగా ఉంటుందో యెంతవరకు ఆచరణయోగ్యమో మన రాష్ట్రంలో అమలు జరపడానికి లెజిస్లేచరు నుంచి కమిటీ యెందుకు వేయకూడదు ? దాని గురించి ఆలోచన లేదు బోధనా భాష గురించి ఒక మిత్రుడు చెప్పాడు. అయ్యో యెంతకాలం ఇంగ్లీషు వ్యామోహంలో కొట్టుకుని పోవడం ? త్రిభాషా సూత్రం, ద్విభాషా సూత్రం ఉండగా కొఠారీ కమీషను రికమెండేషన్సుకు విరుద్ధముగా యిందుకు తీసుకుంటున్నారని అడుగుతున్నాను 3,63,000 రూపాయలు 1967-68

సంవత్సరంలో యింగ్లీషు భాషను బోధనా భాషగా అభివృద్ధి చేయడానికి ట్రెయినింగు యినిస్టిట్యూటు బెంగుళూరులో ఉన్నదాని గురించి మూడు లక్షలు ఖర్చు పెట్ట బోతున్నారు. యేమిటి యీ డైరెక్షను ? మూడవ క్లాసునుంచి ఇంగ్లీషును పెట్టడం యేమిటి ? యెంత కాలం బానిసత్వం కంటిన్యూ చేయదలచుకున్నారు ? శాశ్వతంగా చేయదలచుకున్నారా ? దురదృష్టం యెంతవరకు వచ్చిందంటే మనకు మాట్లాడడం చేతకాదు హౌడూయూడూ అని యింగ్లీషులో ఆలోచించి అయ్యా బాగున్నారా అని ట్రాన్సులేటు చేసుకొనే దుస్థితిలో ఉన్నాము నా ప్రక్కన ఉన్న జనసంఘం ఆయిన కూడా యింగ్లీషులో బాగా మాట్లాడగలడు గాని తెలుగులో మాట్లాడడం అలవాటు లేదు ఇటువంటి స్థితిలోకి పెట్టబడ్డాము. యెన్నితరాలు కంటిన్యూ చేయదలచు కున్నారు ? యూనివర్సిటీలో సైంటిఫిక్కు టెర్మినాలజీ మాతృభాషలో నిర్ణయించే వరకు మాతృభాషలో యూనివర్సిటీలో బోధన చేయడానికి వీలు లేదు పేపరు మీద అంగీకరించినా అమలు జరపడం తేలికైన విషయం కాదు క్రిందినుంచి మూడవ క్లాసునుంచి ప్రారంభించి తీసుకువెళ్ళితే అక్కడ మాతృభాష యెట్లా పెట్టగలరు ? పెట్టలేరు హూలు డైరెక్షను బోధనా భాష జాతీయవికాసానికి, దేశభక్తిని పెంపొందించడానికి, జాతీయ చైతన్యం అభివృద్ధి చేయడానికి పనికి వచ్చే విధానంలో నడవడం లేదని సవినయంగా మనవిచేస్తున్నాను మన రాష్ట్రంలో education కు సంబంధించి ఒక Act వున్నదా అంటే లేదు. Land revenue ఎలా వసూలు చేసుకొని పోతున్నాము అంటే బోర్డు స్టాండింగ్ ఆర్డర్సు ప్రకారం నడిపించుకొని పోతున్నాము. Education కు అది కూడ లేదు. A.E.R అని పేశారు పాత జి.ఓలు కొత్త జి ఓలు ఏమీ లేవు. జి ఓలు రాజ్యము జరుపుతున్నాము Private management కి గవర్నమెంటుకు ఒక case వస్తే తగాదాలువస్తే కోర్టుకు వెళితే A E R చట్టబద్ధము కాదు. Educational Act లేదు. Case dismiss చేస్తున్నాము అని గవర్నమెంటు కేసు పోవడము సహజము మనము చెబుతున్న వాటికి, ఆచరణకు చాల వ్యత్యాసము రోజురోజుకు పెరిగి పోతున్నది అవేది మనవి చేస్తున్నాను.

యూనివర్శిటీల విషయము. ఈ విషయములో కూడ spare చేయలేదు. సాంకేతిక విద్య కావాలని, పారిశ్రామికాభివృద్ధి కావాలని ఎంతో చెప్పుకొంటున్నాము ఆచరణలోకి వచ్చేటప్పటికి యూనివర్శిటీలకు ఇచ్చే black grants లో కూడ 10% cut దానివల్ల జరిగినది ఏమిటి ? అనేకమంది లెక్చరర్సు 14, 15 గంటలు పని చేస్తున్నది 18 గంటల నుంచి 22 గంటలకు work load ని పెంచారు, దానివల్ల retrenchment జరుగుతున్నది. ఆంధ్ర యూనివర్శిటీలో సర్దుబాటు చేశామన్నారు. మిగిలిన యూనివర్శిటీలలో సర్దుబాటు చేశారో లేదో, తెలియదు ఇది న్యాయమేనా అని అడుగుతున్నాను. ఉన్నతమైన, సాంకేతిక విద్యకు అవసరమైన యూనివర్శిటీల పైన ఈ రకమైన cut చేయడము న్యాయమేనా ఉన్న ఈ 3 Universities ఒక్కొక్కటి ఒక ఎస్టేటు లాగ తయారై పోయినవి. ఎక్కడ ఏ curriculum పెడు తున్నారో, ఏ రకమైన examinations పెడుతున్నారో, అక్కడున్న సిలబస్ ఏమిటో తెలియదు. దేనికదే ఒక రాజ్యము. ఒకే గవర్నమెంటు క్రింద వున్నప్పుడు

Universities ని co-ordinate చేయడానికి plans ఏమిటి? దానికి సరియైన పద్ధతి లేదు Research విషయము చూడండి. Post graduate courses విషయములో సరియైన ఆలోచన లేదు Nuclear energy వుంది Nuclear physics Oceanagraphy ఆంధ్ర యూనివర్శిటీలో వున్నది దీనిని develop చేయడానికి కావలసిన పద్ధతులు ఆలోచిస్తున్నారా దీనికి కావలసిన సదుపాయాలు కలుగ చేస్తున్నారా అంటే ఆ దృష్టి మనకు లేదు. ఒక గ్రూప్‌లో నడిచి పోతున్నాము గానుగ ఎద్దు నడిచినట్లు వెళ్లి పోవడము తప్ప industrial growth కి అవసరమైన శ్రద్ధ తీసుకొనడము లేదు Central Government Regional Laborataries వున్నవి. యూనివర్శిటీలో జరుగుతున్న research కొంత వుంది దానికి, దీనికి ఏమైన co-ordination వుందా అంటే లేదు ఎవరి ఎస్టేటు వారిది. ఇది ఏమైన మంచి పద్ధతా అని అడుగుతున్నాను

Culture గురించి చాల వ్రాశారు. చాల అకాడెమీలు వున్నవి. ఏమీ చేయడము లేదా అంటే చేస్తున్నవి చేయడము లేదు అని అనడము లేదు ఒక ఉదాహరణ చెబుతాను సాహిత్య అకాడెమీ తరఫున జరుగుతున్న రీసెర్చిస్కాలర్‌ను ఒక సందర్భములో నేను కలిశాను వారు ఏమి రీసెర్చి చేస్తున్నారని అడిగితే ఒక గ్రంధము తీసుకొని అందులో మొత్తము ఎన్ని అరసున్నలు వున్నవి, ఎన్ని సకార పొల్లులున్నవి లెక్కలు తీస్తున్నట్లు చెప్పారు. అంత కన్న సముద్రపు ఒడ్డుకు వెళ్లి ఇసుక రేణువులు ఎన్ని వున్నవో లెక్క పెట్టడము మంచిది అని ఏదో హాస్యానికి అన్నాము. మన రీసెర్చికి ఇచ్చే స్థానము యిది. Culture ని promote చేయడానికి గట్టిగా ప్రయత్నము చేస్తున్నామా అంటే అటువంటి ఆలోచన ఏమీ లేదు. అకాడెమీలు అన్నింటిలో political patronage తప్ప తగినంతగా వికాసానికి పనికి వచ్చే పద్ధతులలో సాగుతున్నవని చెప్పడానికి అవకాశము దొరకడము లేదు. Primary, Secondary Education విషయములో ఎంత తక్కువ చెబితే అంత మంచిది జిల్లా పరిషత్తులకు ఈ schools management ను ఇచ్చాము. Teachers transfers విషయము ఒకటి మనవి చేస్తాను Transfers విషయములో ఇంతకు ముందు సెక్రటరీల కంట్రోలులో వుంటే ఇప్పుడు చైర్‌మన్లకు ఇచ్చారు. ఈ మార్పు ఎందుకు చేశారో తెలియదు ఇలా చేసినందు వల్ల అదనపు లాభము ఏమిటో తెలియదు. వారి క్రింద విద్య ఎంత పెంపొందుతుందో తెలియదు. టీచర్సు ఎన్ని అవస్థలు పడుతున్నారో లెక్క లేదు. టీచర్సును అన్యాయముగా transfer చేసినపుడు అప్పీలు చేసుకొనే అవకాశము వారికి లేదు. చైర్‌మన్ల చేతులలోనుంచి తీసివేసి మొత్తము ప్రభుత్వమే దీనినంతను ఎందుకు చూడకూడదు. దీనిని serious గా ఆలోచించాలని కోరుతున్నాను Text books ఇస్తున్నాము నేను సరిగా చెప్పలేను కాని నాకు బుక్ సెల్లర్సు దగ్గరనుంచి 2 హిందీ పుస్తకములు వచ్చినవి. ఒక పుస్తకము రేటు 75 పైసలు, ఇంకొక పుస్తకము రేటు 70 పైసలు ఒకే క్లాసు పుస్తకము మొత్తము పేజీలు 86 మీదవున్న హెడ్డింగ్ ఒకటే అంతా ఒకటే ఒకదాని ఖరీదు 75 ఇంకొక దాని ఖరీదు 70 పైసలు. ఆయన ఉత్తరము వ్రాస్తూ ఒకటి white market, ఒకటి బ్లాక్ మార్కెటా అని వ్రాశారు. ఎందుకు వ్రాశారు అన్నేది వేరు

అసలు ప్రధాన విషయము ప్రెస్‌లోవున్న అధికారులకు, distributing agencies కి ఏమైన లావాదేవీలు వున్నవేమో మాకు తెలియదు. జాగ్రత్తగా విచారణచేయించాలని కోరుతున్నాను ఎవరుముందు పరుగెత్తుకొనివస్తే వారిదగ్గర ఎక్కువచార్జి చేయడము వగైరాలు ఏమైనవున్నవా What is this, why such a thing could happen ఎన్నివేల పుస్తకాలు వెళ్లిపోయినవో ఎంతకు అమ్మినారో ఎంత లాభము చేసుకొన్నారో తెలియడములేదు Economic, social, cultural from all sides we are facing a crisis ఈ crisis లో మన విద్యా విధానము casualty అయిపోతున్నది. అందువల్ల విద్యా విధానముమీద Cut ఏ రకముగాను వుండకపోవడమే కాకుండా సాధ్యమైనంతవరకు మేముచెప్పిన సూచనలను దృష్టిలో పెట్టుకొని అభివృద్ధి చెయడానికి ప్రయత్నము చేస్తారని ఆశిస్తూ శలవుతీసుకొంటున్నాను.

శ్రీ టి నాగేశ్వరరావు:—అధ్యక్షా, విద్యాశాఖామంత్రిగారు ప్రవేశపెట్టిన ఈ డిమాండును బలపరుస్తున్నాను. నిర్బంధ ప్రాథమిక విద్య అమలులో కొన్ని లోపాలున్నవి. స్కూలుకు వెళ్లడానికి age వున్న బాలికల enrolement చూసినప్పుడు నిజముగా ఎంతమంది హాజరు అవుతున్నారో వేరేచెప్పనక్కర లేదనుకొంటాను అందరికి తెలిసినదే 40 మంది rolls మీద వుంటే కనీసము 30 మంది అయినా సరాసరి attendance వుండేలా చూచి టీచర్ను నియమిస్తే బాగుంటుంది. Private schools కు ఎగబడ్డానికి కారణమేమిటి ? ప్రభుత్వ పాఠశాలలలో ప్రమాణాలు తగ్గిపోవడమే కారణమని మనవి చేస్తున్నాను అందువల్ల ఈ వైపు కూడ ప్రభుత్వ దృష్టిని సాగించాలి. ప్రతి పంచాయతీ సమితి ఏరియాలో primary education కు సంబంధించి fimls strips తో పాటు film strips projector కూడ provide చేస్తే బాగుంటుంది ఇది స్కూలుకు తీసుకునివెళ్లి పిల్లల ఎదుట ప్రదర్శిస్తే ఒక విధంగా పిల్లలు ఆకర్షించబడుతారు Entertainment, enlightenment రెండూ వుండాలి. పంచాయతీ సమితి ఏరియాలలో ప్రయోగాత్మకముగా nu sery schools, adult education centre ఏర్పాటుచేస్తే బాగుంటుంది.

ఇక సెకండరీ ఎడ్యుకేషన్‌కి సంబంధించి జిల్లా పరిషత్తులలో educational bias బొత్తిగా కన్పించడము లేదు. Transfers విషయములో జరుగుతున్న అవకతవకలు తెలిసినవే. Education funds పూర్తిగా ప్రభుత్వము ఇవ్వడము మూలాన financial responsibility ని వారు బొత్తిగా feel అవడములేదు పంచాయతీరాజ్ సంస్థలు పైన కొంత పెర్సంటేజి financial liability పెట్టకపోతే develop కాదేమో అని అనుకొంటున్నాను Without financial discipline we can not expect the educational outlook on the part of local bodies Now that the district administration isstreamlined. D.E.O ఆఫీసు ఇన స్పెక్టరేటువున్నవి దానిలోనే ఒక wing ఏర్పాటుచేసి; అవసరమైతే సెకండరీ ఎడ్యుకేషన్ గవర్నమెంటు కంట్రోల్ లోకి తీసుకొంటే బాగుంటుందేమో ఆలోచించాలని మనవి చేస్తున్నాను Higher secondary education విషయములో A number of high schools have been upgraded to the higher secondary pattern without any appreciable improvement in their accommodation, equipmement and qualified teachers అయితే ఈ మధ్య మన స్టేట్ ఒక విధానం ఆలోచించింది. సెవెన్ ఇయర్స్

ఇంటిగ్రేటెడ్ ఎలిమెంటరి ఎడ్యుకేషన్, త్రి యియర్స్ సెకండరీ ఎడ్యుకేషన్, టు ఇయర్స్ హైయ్యర్ సెంకరీ ఎడ్యుకేషన్ ఇన్ ఆల్ 12 యియర్స్ స్కూలింగ్ ఆ క్రెడిట్ మనకు దక్కుతుంది. మొట్టమొదట మన స్టేటుచేసిన సూచన ఆలిండియా మోడల్ అయినది కొఠారికమీషనుకూడా ఈ విధంగా నిర్ణయించింది. అన్ని సబ్జెక్సు విధిగా 8వ క్లాసునుండి 10వ క్లాసువరకుచెప్పాలి కాని లెక్కలువిషయంమాత్రం నేను ఒక సూచన చేస్తున్నాను రెండు రకాల లెక్కలున్నాయి ఎలిమెంటరీ మాధమెటిక్స్ కంపోజిట్ మాధమెటిక్స్ అని చెబుతున్నారు అది మానివేసి అందరకూ ఒకే టైప్ మేధిమాటిక్స్ ఎలిమెంట్స్ ఆఫ్ మాధిమాటిక్స్ చెబితే పై క్లాసెస్‌కు సులువుగా వుంటుంది It has to be admitted that care has to be taken by the Government to spend a little more to attract talented men and women to the teaching profession by offering better scales of pay at the secondary and primaly tevels. యు. జి సి స్కేల్స్ వున్నాయి. కాలేజ్ ఎడ్యుకేషన్‌కు ఎట్రాక్టివ్‌గా వుంది ప్రాధమిక సెకండరి ఎడ్యుకేషన్‌లోమాత్రం సరైన టాలెంటెడ్ టీచర్స్ ఎట్రాక్టు కావడంలేదు. వారి స్కేల్స్ ఆఫ్ పె తక్కువగా వుండటంవల్ల యు. జి. సి స్కేల్స్ ఆఫ్ పె ఎఫిలియేటెడ్ కాలేజెస్‌కు 1–4–66 నుండి వర్తింపచేయడం చాలా సంతోషం. అయితే ఒక టెండన్సి ఈ మధ్య ఏర్పడింది క్వాలిఫికేషన్ ఎగ్జమ్షన్ టు అన్ క్వాలిఫైడ్ పీపుల్ ఇస్తున్నారు. అలా యిస్తూ వారికి యు జి సి స్కేల్సు ఎప్లయి చేస్తున్నారు. వేర్ ఈజ్ ది జెస్టిఫికేషన్? ఎగ్జెమ్టు చేసిన పర్శనలుకు యు. జి. సి. స్కేల్సు ఇవ్వడం బాడ్ ప్రాక్టిస్. ఆ విధంగా ఎకడమిక్ స్టాండర్డును లోవరు చేయవద్దని సూచిస్తున్నాను రెండు సంవత్సరాల హైయ్యర్ సెంకండరి ఎడ్యుకేషన్‌కు సంబంధించి ఈ స్టేటులోని వైస్‌ఛాన్సలర్స్, ఎడ్యుకేషన్ మినిష్టరుకు డిస్కషన్స్ జరిగినప్పుడు ఉత్తమమైన నిర్ణయానికి వచ్చారు. That is to call it intermediate examination and to open junior colleges, wherever neccessary. తరువాత same syllabus, same examination through out the state వుండాలని అభిప్రాయానికి వచ్చినట్లు తెలుస్తోంది దీనికి పటుత్వం రావాలంటే టు ఇయర్స్ ఇంటర్‌మీడియట్‌లో heterogenous కాంబినేషన్స్ పెట్టకుండా బేసిక్ సైన్సు బేసిక్ హ్యూమానిటిస్ మాత్రమే బోధించాలి. There should be only one science group, *Viz.* Mathematics, Physical Sciences and Biology No science should be taught at this level without mathematics, Likewise, on the humanities side, basic humanities like history, economics, commerce, politics, etc must be taught only along with geography and mathematics Such combinations will ensure sound knowledge of basic subjects, keeping both the teachers and the taught studius The manner in which our education is being conducted reveals to the public only one fact, Viz there seems to be more of administiation than education, at present The system of education must be strong and unimpeacheable The teachers must be intelligent and the administration smooth Only then we will have good education ఇక విభజన డైరెక్టరేట్ ఆఫ్ హైయ్యర్ ఎడ్యుకేషన్, అండ్ డి. పి. ఐ. గురించి నేనొక అబ్జర్వేషన్ చేశాను. The entire education is an integrated whole Our education Minister is a learned person. I am very sorry it is only unfortunate that he could not comprehend the

exact purport సెకండరీవిద్య కళాశాలలను విభజించడానికి వీలులేదని గుర్తించాలి. It is a combination, but not bifurcation As such, there should be no division of administrative responsibility There should be unified administrative control. That is what I meant, if there is h avy work, a joint Director for Collegiate Education may be added and he should be under the D P I

శ్రీ డి వెంకటేశం (కుప్పం) — అధ్యక్షా, విద్యాశాఖామంత్రిగారు ప్రవేశ పెట్టిన డిమాండుకు సంబంధించి ప్రాథమికవిద్య గురించి ఎక్కువ ప్రాధాన్యత ఇవ్వ లేదని నేను సూచిస్తున్నాను ఇదివరలో ప్రాథమికవిద్య వుండేది. పైగా ప్రభుత్వం కంపల్సరీ యెడ్యుకేషన్ అని ప్రారంభించింది 6 సంవత్సరాలనుండి 11 సంవత్స రాలకు లోబడిన బాలబాలికలు చదువుకొనితీరాలనిచెప్పి అందుకు వీలుగా మిడే మీల్స్ అని పెట్టి విద్యార్థీ విద్యార్థినులకు ఆకర్షణీయంగా ఈ నిర్బంధవిద్య స్కీమును ప్రవేశ పెట్టారు కాని అది ప్రవేశపెట్టేటప్పుడు ముఖ్యమైనసమస్యను ప్రభుత్వం మర్చిపోయింది ఏకోపాధ్యాయపాఠశాలలు ఉన్నాయి. ఏకోపాధ్యాయ పాఠశాలల్లో హైయ్యర్ గ్రేడ్ టీచర్స్ అని సెకండరీగ్రేడ్ టీచర్స్ అని వున్నాయి హైయ్యరేగ్రేడ్ టీచర్ థర్డ్ ఫారమ్ పాస్ అయివుండాలి ఎస్ ఎస్ ఎల్ సి. పాస్ అయి ట్రైనింగ్ అయినవారు సెంకండరీగ్రేడ్ అంటారు. కంపల్సరి ఎడ్యుకేషన్ పెట్టినప్పుడు ఒక సిలబస్ పెట్టారు. మూడవ క్లాసునుండి ఇంగ్లీషు, 5 వ తరగతినుండి హిందీ బోధించాలన్నారు. హైయ్యర్ గ్రేడ్ టీచర్గా ఏకోపాధ్యాయుడు ఈ రెంటిని ఎలా బోధించగలడో వీరు మర్చిపోయారని మనవిచేస్తున్నాను పైగా ఉన్న సిలబస్ బిడ్డలకు అనుగుణంగా వారు అర్థంచేసుకొనే రీతిగా లేదు పైగా బుక్స్ నేషనల్ ప్రింటర్స్ దగ్గర ప్రింట్ చేయిస్తారు సెప్టెంబరు అక్టోబరు నెల్లల్లో కాని పుస్తకాలు రావు. వచ్చిన పుస్తకం ఖరీదు భారతం, రామా యణం మాదిరి రేట్లు వుంటాయి బీద విద్యార్థులు కొనగలిగిన తాహతుకు అందు బాటులో వుండవు ఈ పుస్తకాలు రూపాయి, రూపాయిన్నర పెట్టడంకాక వీటికి గైయిడ్స్ కూడా ఏర్పాటు చేశారు. పుస్తకాలను విద్యార్థులకు సబ్సిడైజ్డ్ రేట్స్‌కు అందిస్తూ పుస్తకాలు సకాలంలో అందించేట్లు ప్రయత్నించాలి. ఎలిమెంటరీస్కూల్స్ తరువాత అప్పర్ ప్రైమరీస్కూల్స్ పెట్టారు ఈ అప్పర్ప్రైమరీ స్కూల్స్‌లో 6, 7 తరగతులు వుంటాయి. వాటికి హెడ్‌మాస్టర్స్‌ను బి యిడి. పాస్ అయిన వారిని వేయాలి. అక్కడ బొత్తిగా స్టాఫ్ యివ్వరు పైగా సెకండ్రీగ్రేడ్ టీచర్ అప్పర్ ప్రైమరీస్కూల్ హెడ్‌మాస్టరుగా పనిచేయవలసి వస్తుంది ఆ స్కూల్స్‌లో పిల్లలకున్న సిలబస్ప్రకారం టీచర్స్ వుండకపోతే విద్యార్థులు దెబ్బతింటారన్న విషయం ప్రభుత్వం మర్చిపోయింది. అప్పర్ ప్రైమరీ స్కూల్స్‌లో స్టాఫ్ చాలటంలేదు విద్యార్థులకు సక్రమంగా పాఠాలునేర్పబడటంలేదు అందువల్ల వారు 8క్లాసుకు ఎంట్రెన్స్ ఎగ్జామినేషన్‌కు, పబ్లిక్ ఎగ్జామినేషన్‌కు ఎటెండ్ అయి అందులో పాస్ అయితే న్యూ ఏయిత్ లో చేరతారు. న్యూ ఏయిత్ (న్యూ 8 క్లాసు) లో చేరిన తరువాత సెంకండరీ ఎడ్యుకేషన్‌కు ఎలిమెంటరీ ఎడ్యుకేషన్‌కు సంబంధం వుండదు. అక్కడ 75 పర్సెంటు పిల్లలకు పైగా ఫెయిల్ అవుతున్నారు. ఫెయిల్ కావడానికి కారణం ఉపాధ్యాయులా, విద్యార్థులా అని పరిశీలన చేస్తే విద్యార్థులు కారు, మన మేనేజిమెంటువారే కారకులు. అప్పర్ ప్రైమరీస్కూల్స్‌కు సంబంధించి ఈ సంవత్సరం ఒక ఆర్డర్ పాస్‌చేశారు.

ఎక్కడ 6 వ తరగతి వున్నా అక్కడివరకు అప్పర్ ప్రైమరీ స్కూలు అంటారని. 7 వ తరగతి పెట్టకూడదని అయితే ఆ స్కూల్స్‌ను ఎలిమెంటరీ స్కూల్స్ అని పిలవాలా, అప్పర్ ప్రైమరి స్కూల్స్అని పిలవాలా? సర్టిఫికెట్ ఇచ్చేటప్పుడు అప్పర్ ప్రైమరీ స్కూల్ అని ఇవ్వాలా, లేక ఎలిమెంటరీ స్కూల్ అని యివ్వాలా? కనీసం ఒక కమిట్‌మెంట్, ఫలానా గ్రామంలో అప్పర్ ప్రైమరీ స్కూల్ స్టార్టు చేశాము దానిని ఫుల్‌ఫ్లెడ్జు స్కూల్‌గా చేయవలసిన బాధ్యత వారికి వుందని మనవిచేస్తున్నాను. క్రొత్తస్కూల్సు పెట్టవద్దు ఉన్న schools ను upgrade చేయండి 6th class వరకు ఒకచోట చదువుకొని 7th class కు యింకోచోటుకు పోవలసివస్తున్నది. దీనిని full-fledged schools గా చేయాలని కోరుతున్నాను.

ఇక పరీక్షల సంగతి ఉన్నది. Papers కరెక్టుచేయుటకు నాలాంటి raw hands చేతులలోకి పోతున్నది వారికి ఆన్సర్ పేపర్లు యిస్తారు ఆ ఆన్సర్ పేపర్సుకు మార్చి వ్రాసినట్లయితే మార్కులు యివ్వడం లేదు. విద్యార్థియొక్క విజ్ఞానాన్ని తెలుసుకునే పద్ధతి ఎక్కడ ఉంది? అందుచేత విద్యార్థులు దెబ్బతింటున్నారు. అందుచేత local గా ఆ హెడ్మాస్టర్లు మార్కు, అరో కలపడానికి అధికారం యివ్వండి. ఆ విద్యార్థియొక్క performance ను బట్టి ఆయన కలుపుతాడు దీనినిగురించి ప్రభుత్వం ఆలోచించాలని కోరుతున్నాను పైగా new 8th class లో చేరడానికి హిందీలో 30 మార్కులు, ఇంగ్లీషులో 35 మార్కులు కావాలి ఎలిమెంటరీ విద్యావిధానంలో హిందీ, ఇంగ్లీషు నేర్పరు. అసలు ఉపాధ్యాయులకేరాదు. అలాంటప్పుడు విద్యార్థులు ఎలా నేర్చుకుంటారు? దీనినిగురించి ప్రభుత్వం ఆలోచించాలని కోరుతున్నాను.

డిగ్రీకోర్సుల గురించి చాలామంది చెప్పారు. ఈనాడు సివిలైజేషన్ ఎలా improve అయినదో అలాగే degree కోర్సులు improve అవుతున్నవి. అసలు foundation అనేది ఏ స్థాయిలోను లేదు. ఈ విద్యావిధానం ఎందుకు సాగుతున్నదో అర్థంకావడంలేదు పొట్టకూడు సంపాదించుకోవడానికి యిది ఉపయోగించుకోవడంలేదు మూడుభాషలు పెట్టడంవల్ల చాలా యిబ్బందిగాఉంది. పరాయిభాష ఇంగ్లీషును నేర్చుకోమంటున్నారు. National language హిందీని నేర్చుకోమంటున్నారు. ఇవన్నీ ఎప్పుడు నేర్చుకొంటారు ? తెలుగులో మాట్లాడడం సరిగారాదు ఇంగ్లీషు అసలేరాదు. Regional language improve చేయకపోతే మనం విద్యారంగంలో పైకి రాలేము

ట్రాన్స్‌ఫర్సు గురించి చాలమంది చెప్పారు. పంచాయతి సమితుల్లో, జిల్లా పరిషత్తులలో అనవసరంగా ట్రాన్స్‌ఫర్లు జరగడంలేదని మనవి చేస్తున్నాను. అక్కడ యే తప్పు జరిగిన ప్రజానీకానికి తెలుస్తుంది. వారు దానిని సరిదిద్దడానికి ముందుకు వస్తారు. అక్కడ ట్రాన్స్‌ఫర్లు సవ్యంగానే జరుగుతున్నాయి తప్పుచేస్తే వారిని ఎదిరించే శక్తి ప్రజలకు క్రిందిస్థాయిలో ఉంది. ప్రాథమిక విద్యగురించి ప్రభుత్వం ప్రత్యేకముగా శ్రద్ధ తీసుకోవాలి. సెకండరీ స్కూల్సులేనిచోట్ల అటువంటి స్కూళ్లు

పెట్టాలని కోరుతున్నాను. అటువంటి స్కూల్సు పెట్టి, విద్యార్థులకు ఉచితంగా పాఠ్య పుస్తకాలను యివ్వాలని కోరుతున్నాను

Sri M A. Ramachandra Reddy (Medak) :—Sir, I rise to support the demand presented by the Minister for Education with some humble suggestions and submissions In Medak district, which is one of the most neglected districts as far as college education is concerned, there is only one college in Siddipet Of course, with the kind help of our popular Chief Minister, now we are going to have another college at Jogipet At the same time I request the Government to allot a technical college to Medak

My most important suggestion is with regard to sports in schools Nowa-days, sports are most neglected in the school education In Vedic period, children were taught physical education side by side with general education. Even the modern and most developed countries are stressing more upon health like gymnastics and outdoor games. As the Telugu saying goes, we seem to be hanging in 'Trisankuswarga', we are neither following our old cultural heritage nor are we following the modern countries Sports are utterly neglected There is no provision for sports in this budget That is the state of presentation of our budget As the saying goes, health is wealth, and will an unhealthy person be able to serve the nation Why not our Government think in that light and make provision for providing play-fields in high schools and colleges It is very unfortunate that we find no mention of sports in our budget In the same way as awards are being given to First-Class students in any subject, why not the Government give similar awards to sportsmen also. Sportsmen must be encouraged and then only our national health will go up For instance, the Mysore Government has formed a separate hospital for student health Why? It is because their health day by day is deteriorating Why not we catch them in time? Our Andhra Pradesh Government also should come forward with a more constructive and helpful attitude towards sportmen and encourage sports in every school . As I have suggested above, they can give awards to the best sportsmen and the institutions which produce sportsmen must be given awards in the same way as institutions which produce the best scholar or the best student That way, I think we will be doing more service to the students.

I have made certain remarks about the Spors Council and its composition There is neither any mention of the Sports Council also here. On page 20 it is mentioned that there are a number of academies to which donations are given, but there is no mention of the Sports Council at all So utterly is the Sports in Andhra Pradesh neglected. I came to know privately that they have alloted about Rs. 3 lakhs– a very meagre sum--and that is not mentioned under any head. I request the Government to take it up under a separate branch which should be formed for maintaining the Sports Council. At the same time Rules should be made so that each Association or each Insitution should be given such and such amount. Now, what is happenning, Sir, is that a few people who are interested in certain ssociations are only getting the priority and are only getting all the

financial help but others are completely neglected That should not be there I request through you, that the Govenment should make certain rules and according to the rules they should go and they should give The All-India Sports Council regularly is sending their directions, but these people do not care at all and say that they are an independent body Their instruction is that there should not be any Minister as President or any Official and all non-officials and very popular sportsmen should be in charge of the Sports Council but they are having a deaf ear The All-India Sports Council is following one policy and our State Sports Council is following another policy May I ask through you, Sir, why the Government is behaving in such a way ?

I just informed you, Sir, that they are providing Rs 3 lakhs. It is a very meagre sum I think our hon Minister will know that they cannot satisfy any body If at all you give, give substantially, otherwise don't give at all What is the use of giving them half-heartedly the support ? I request them, Sir, to enhance this amount and at the same time make rules Then only it will serve our purpose

There are a number of old retired sportsmen Actually there are some people who are very poor without any body to support them Government should provide as old age pensions what they are doing to others They should give pension to the sportsmen in this field also.

As I have said, in the schools they should provide scholarships and awards So also in private circles, there are sports councils Persons who have talent are not able to go abroad because we do not have money Government should come forward to help them giving substantial help to go abroad and show their talents.

Finally, I want to express my regrets to the Government For your information, Sir the composition of 1964–65 Sports Council is full of officers Not a single non-official is there, except Mr K V Gopal Ratnam

Sri N Ramachandra Reddy, the then Minister--President

Sri Y Sivarama Prasad, the then Minister--Vice-President

Sri A K K Nambiar

Sri G V Chowdary

Sri Bhagwandas

Sri Ghulam Ahmed

Sri Ghouse Mohammed

Except Mr Ghulam Ahmed and Mr Ghouse Mohammed no body is a sportsman If that is the fate of the Sports Council, how are we going to improve ? I request the Government that it should consist of cent per cent sportsmen and majority should be from the non-officials A popular sportsman should be the President of this Association.

One more important thing, Sir This body's duty is to take revenge upon others I have mentioned some thing about the Swimming Association They have spent Rs. 3,000 to vacate the Swimming Association from the Swimming Pool They have spent the government money, i e the public money With whose sanction, may I ask the Government? Openly, if any body could go and pay certain formalities, they could swim in the Pool But, now it is handed over to the Fateh Maidan Club Except members, no body can go there That is the activity of the Sports Council. They want to spend money for nothing It is really disgraceful as far as the activities of the Sports Council are concerned

My final request is that the composition of this Sports Council should be of sportsmen You can include officials, but majority should be non-officials That is my humble submission and request

Thank you, Sir, for giving me this time

శ్రీ ఆర్. సత్యనారాయణరాజు :—అధ్యక్షా : మనదేశానికి ఇప్పటికి సుమారు 20 సం॥రాలకు పూర్వం స్వాతంత్ర్యం వచ్చినప్పటికీ మన రాష్ట్రానికి, దేశానికి విద్యా విధానంలో ఒక స్వతంత్ర విధానం గాని, ఒక నిర్దుష్ట కార్యక్రమం గాని యిప్పటి వరకూ లేదనే స్పష్టంగా చెప్పవలసిన అవసరం వచ్చింది అనేక సంవత్సరాల కాలం నుంచి బ్రిటీషువారు పరిపాలించినప్పుడు వారికనుకూలమైనటువంటి పరిధిలోనే విద్యారంగాన్ని విస్తృతపరచడం జరిగింది ఈ 20 సంవత్సరాల కాలంలో రోజుకొక మార్పు, వారానికొక కూర్పుగా వుంటున్నవి ఎంతకాలానికి ముందుకు పోగలము ? పరాయి భాష అయిన యింగ్లీషును పూర్తిగా తొలగించుకొని రాష్ట్రంలో వుండేటటువంటి ప్రాంతీయభాషలను అభివృద్ధి చేసుకొనేందుకు పథకాలు వేసుకున్నారా అంటే లేదు. మెల్లమెల్లగా advance ఔతుందా ! ఇతర దేశాలతో భారత దేశాన్ని పోల్చుకుంటే ఎన్నోరకాలుగా వెనుకబడి వున్నాం. మన దేశంలో వున్నటువంటి వివిధరాష్ట్రాలతో పోల్చుకున్నప్పుడు మన ఆంధ్రరాష్ట్రం విద్యారంగంలో ఏ స్థాయిలో వుందంటే-నిరక్షరాస్యతను తగ్గించడానికి చర్యలు తీసుకోవడం లేదు Percentage లో కొంత తక్కువగా కనుపించినా, సంఖ్యలో మన రాష్ట్రంలో నిరక్షరాస్యులు ఎక్కువ. ఆ విషయం ప్రభుత్వ లెక్కలే చెపుతున్నాయి వివిధ రాష్ట్రాలతో మన ఆంధ్రరాష్ట్రం విద్యాస్థాయిని పోల్చిచూస్తే 18 రాష్ట్రాలలోను 12 వ స్థానాన్ని ఆక్రమిస్తుంది. ఢిల్లీలో నూటికి 51 మందివుంటే, కేరళరాష్ట్రంలో 46. 2 శాతం అయితే, గుజరాత్‌లో 30 3 శాతం అయితే, ఈ రకంగా మద్రాసు మహారాష్ట్రలోకూడా వుంటే, మన ఆంధ్రరాష్ట్రం మాత్రం భారతదేశంలో 12 వ రాష్ట్రంగావుంది, నూటికి 20 8 మంది మాత్రం వున్నట్లు తెలియజేస్తున్నది అందువల్ల ఈరోజున మన రాష్ట్రంలో ఒక అంచనా వేసుకుంటే 1951 సంవత్సరంలో ఒక వెయ్యి మందికి 869 మంది చదువురానివారు వుంటే 1961 లో 792 కు సంఖ్య తగ్గింది. అంటే కొద్దిగా వారి స్థానం పెరిగివుండవచ్చు. అయితే అసలు మనం శాతమేకాకుండా, అసలు అనేక దేశాల్లో చదువురానివారి సంఖ్యను తగ్గించుకుంటూ వస్తూవుంటే మనరాష్ట్రంలో మాత్రం శాతంలో కొద్దిగా పెరిగినా, జనాభా పెరిగిన

స్థాయిలో చదువురానివారు పెరుగుతున్నట్లు స్పష్టంగా కనపడుతున్నది 1951 లో 3 కోట్ల, 10 లక్షల జనాభా వుంటే, చదువురానివారు 2 కోట్ల 69 లక్షల, 39 వేల మంది వున్నారు 1961 లో 3 కోట్ల 60 లక్షలు జనాభావుంటే చదువురానివారు 2 కోట్ల, 85 లక్షల, 12 వేలమంది వున్నారు రాను రాను ఈ సంఖ్య జనాభా పెరిగినకొలదీ పెరుగుతున్నదని మనకు స్పష్టంగా కనిపిస్తున్నది. అందువల్ల యితరదేశాల్లో - యే ఒక్క దేశంలో కూడా సంఖ్య పెరగడంలేదు, తగ్గుతూ వస్తూవుంటే మన రాష్ట్రంలో సంఖ్య పెరుగుతున్నదంటే చాలా విచారించవలసిన విషయం దానినిబట్టి మనం ఎంత వెనుకబడివున్నామో స్పష్టంగా కనపడుతున్నది అయితే దీనికి ప్రధాన కారణం ఏమంటే ప్రాంతీయ భాషను అభివృద్ధి చేసుకోకుండా, మనం ఎప్పుడు ఈ నిరక్షరాస్యతను తొలగించడానికి సాధ్యంకాదని, ఆచరణలో, మనకు 20 సంవత్సరాల విద్యారంగం చరిత్ర రుజువు చేస్తున్నది. ఈ రోజున యితరదేశాల్లో, సోషలిస్టు దేశాల్లోగాని, యితరదేశాల్లోగాని ముఖ్యంగా ప్రాంతీయ భాషను అభివృద్ధి చేసుకొంటూ, వారియొక్క పరిపాలనా విధానంలో ప్రాంతీయభాష కొనసాగించుకొంటూ, సాంకేతిక, శాస్త్రీయరంగాల్లో కూడా, ప్రాంతీయభాషను ఉపయోగించుతూ ముందుకు పురోగమిస్తూవుంటే మనంమాత్రం ముందుకుపోలేక పోతున్నాం దానికి కారణమేమంటే ప్రాంతీయభాషను సక్రమంగా వాడుకలోకి తీసుకురాకపోవడం, తగిన ప్రాముఖ్యత శ్రద్ధ తీసుకోని ఫలితం అవి మనకు స్పష్టంగా కనిపిస్తున్నది. ఈ రోజు ప్రాంతీయభాష పేరుతో – తెలుగు typewriters దొరకడంలేదని, - కొద్ది కొద్దిగా ఈ 10, 12 సంవత్సరాల్లో మన రాష్ట్రంలో కూడా ఏదో ఒక మోతాదుకు, మొత్తం అన్నిస్థాయిలలో తెలుగు ప్రవేశ పెట్టాలనే చర్య కొంతవరకు తీసుకున్నప్పటికీ, తగినంతగా మాత్రం తీసుకోవడం జరగలేదు ప్రాంతీయభాషకు తీసుకున్నప్పుడు మనం దానిని సమూలంగా నిరక్షరాస్యతను తొలగించడానికి అవకాశం వుంటుంది దానిద్వారా పరిపాలనా రంగంలో ప్రాంతీయభాషను కొనసాగించినపుడు మనం అభివృద్ధికావడానికి అవకాశంవుంటుంది ఇప్పుడు మూడవ తరగతివారు ఇంగ్లీషు నేర్చుకోవాలంటున్నారు. మూడవ తరగతి వారికి తెలుగు సరిగా మాట్లాడడంరాదు మాతృభాషలో అభివృద్ధిచేయకుండా, రెండవ భాష ఇంగ్లీషును ప్రవేశపెట్టడం చాలా దారుణమైన సంఘటన ఇప్పటికైనా దానిని తగ్గించి, అసలు యేదో ఒక పరిమితిలో స్పష్టమైన విద్యావిధానాన్ని ప్రవేశపెట్టుకుని, క్రిందివారు, University వరకు ప్రతి ఒక్క College లోను, ఈ మూడుస్థాయి లోను, ప్రాంతీయభాషలోనే విద్యాబోధనవిధానం అమలు జరపవలసిన అవసరంవుంది. ఆ రకంగా అటువంటి విధానం ప్రవేశపెట్టినప్పుడే మన రాష్ట్రంలో పూర్తిగా నిరక్షరాస్యత నిర్మూలించడానికి అవకాశం వుంటుంది అట్లాగే ఆరవతరగతి వారికి—వారి వయస్సు 10, 11 సంవత్సరాలు వుంటుంది — ఒక text book, 2 non-details, మరొక ఇంగ్లీషు book ఈ రకంగా 4 పుస్తకాలు ఇంగ్లీషులో పెట్టడం జరుగుతున్నది. అది వారియొక్క మానసిక పరిజ్ఞానానికి చాలా భారంతో కూడుకొన్న విషయం. ఈ రోజు తెలుగు సాంకేతిక పదాలులేని కారణంచేత కాలయాపన చేస్తున్నట్లు మనకు కనిపిస్తున్నది ఇంగ్లీషులో వున్న సాంకేతికపదాలు తెలుగులో దొరక్కపోవచ్చు. కాని ఆ పేరుతో కాలయాపన చేయడం మంచిదికాదు. అవసర

మైతే ఇంగ్లీషులో వున్న పదాలనే తెలుగుపదాలుగా తీసుకొంటే, ఆచరణలో దానిని మనం ప్రాంతీయభాషలోకి తీసుకుంటూ వెళ్ళాలి, ఇతరదేశాల్లో కూడా అట్లాగే చేస్తున్నారు అదేరకంగా మనంకూడా ఆ రూపంలో తీసుకొంటేనే, ఆచరణలో కొంతవరకైనా, పూర్తిచేయడానికి అవకాశం వుంటుందని మనవిజేస్తున్నాను. ఉత్తర ప్రదేశ్‌లో High Schools లోను, Intermeadiate college లోను ఇంగ్లీషు నిర్బంధంగా బోధించకూడదుఅని, యిష్టంవుంటేనే నేర్చుకోవచ్చుఅనిచెప్పారు. ఉత్తరప్రదేశ్ ప్రభుత్వం తీసుకున్న చర్య ఉన్నదాంట్లో కొంత మెరుగనే చెప్పాలి బీహారులో యింగ్లీషులో పోయినా పై తరగతి promotion యిచ్చే అవకాశాన్ని కల్పించారు మనం యింతవరకు ఆ అవకాశాన్ని కల్పించకపోవడం చాల విచారించదగిన విషయం ఈ మధ్య కేంద్ర విద్యామంత్రి శ్రీ త్రిగుణసేన నాయకత్వాన 30 మంది పార్లమెంటు సభ్యులతో ఒక committee యేర్పాటుచేశారు ఆ committee ఒక ప్రకటన చేసినట్లు పత్రికల్లో వచ్చింది. వాస్తవంగా ఆ కమిటి సారాంశం, సిఫార్సులు చూస్తే చాలావరకు అభ్యుదయంగా కనిపిస్తున్నాయి అన్ని రాష్ట్రాల్లో మాతృభాషలో బోధించాలని స్పష్టంగా చెప్పారు అట్లాగే 10 యేండ్ల course కూడా ప్రవేశ పెట్టారు ప్రాథమిక దశలో వున్నటువంటి విద్యార్థులందరకు, ఒక్క మాతృభాషలోనే నేర్పాలని, University లో మాతృభాషలోనే చెప్పాలని సిఫార్సు చేశారు. మన ప్రభుత్వంకూడా, దానిని మరింత ముందుకు తీసుకుపోవడానికి, వెంటనే సత్వర చర్యలు తీసుకోవలసిన అవసరంవుంది

అంతేకాదు ఈ రోజున ఆంధ్రరాష్ట్రంలో విద్యార్థులందరు అధికమైన ఫీజులతో సతమతమౌతున్నారు. మన రాష్ట్రంలో మూడు Universities కు గతంలో యిచ్చిన grants తగ్గించిన ఫలితంగా, బహుశః ప్రభుత్వంవారు వారికి సలహాయిచ్చి వుండవచ్చు—Osmania University వారు 20 per cent జీతాలుపెంచిన ఫలితంగా విద్యార్థులు రాయబారం వెళ్ళితే కొంతవరకు తగ్గించడం జరిగింది. అయినప్పటికీ, ఈ ప్రభుత్వ కళాశాలలో వున్నటువంటి fee ల కంటె private కళాశాలలో fees లు చాలా ఎక్కువగా వున్నాయి ఈ రోజు చిన్నచిన్న పాఠశాలలో, High Schools లో buildings పేరుతో, donations వసూలు చేస్తున్నారు. Free education అని చట్టరీత్యావున్నా, ఆచరణలో free education పేరుతో అనేక రూపాల్లో private fees రూపంలో వసూలుచేస్తున్నారు ఈ విషయం అనేక సార్లు ప్రభుత్వదృష్టికి తీసుకురావడం జరిగింది యిప్పటికైనా మంత్రిగారు వెంటనే యిటువంటి private fees వసూలు చేయకూడదని orders జారీచేయాలని మనవి చేస్తున్నాను. అదేవిధంగా schools మూసివేయడం జరుగుతున్నది. ఆంధ్రలో వున్నటువంటి విద్యార్థిలోకం ఆందోళనపడుతున్నది. Colleges లో seats దొరకడం లేదు. Education భారం పెరుగుతోంది. పుస్తకాల ధరలు పెరుగుతున్నాయి. మొత్తంమీద వీటన్నింటి ఫలితంగా ఆంధ్ర విద్యార్థిలోకం సతమతం అవుతున్నాది. అది అంతా చూస్తువుంటే రాష్ట్రంలో పెరుగుతున్న ఆర్థిక, విద్యా సంక్షోభాలకు ప్రతి రూపం అని చెబుతూ నేను సెలవు తీసుకుంటున్నాను.

سری سلطان صلاح الدین اویسی (چارمینار) :- مسٹر اسپیکر سر- آج جبکہ تعلیم کے ڈیمانڈ پر بحث ہورہی ہے میں خاص طور پر شہر حیدرآباد کے تعلق سے ہمارے منسٹر صاحب کو توجہ دلانا چاہتا ہوں کہ شہر حیدرآباد کے اندر آج طلباء کو جو نئے مشکلات پیش آرہے ہیں طلباء کیلئے اور خاص طور پر اردو کے طلباء کیلئے - اردو کے مدارس کو برخاست کردیا گیا ہے- لوگوں نے اسکے تعلق سے محکمہ تعلیم کے عہدہ داروں کو توجہ دلائی لیکن افسوس کے ساتھ کہنا پڑتا ہے کہ سٹی کے اندر جو مدارس ہیں انکے تعلق سے محکمہ تعلیم نے اپنی عجیب و غریب پالیسی بنالی ہے- اردو کی کلاسس کو برخاست کیا گیا - طلباء تعلیم کیلئے مشکلات میں مبتلا ہوگئے ہیں- شہر حیدرآباد کی آبادی بڑھتی جارہی ہے یہاں نئے مدارس نہیں کھولے جاتے طلباء کیلئے تعلیم کی سہولتیں نہیں ہیں اور کسی قسم کی امداد بھی بہم پہنچائی نہیں جاتی ہے- سرکاری مدارس سے ناامید ہوکر طلباء پرائیویٹ اسکول اور چرچ کے اسکولوں میں جاتے ہیں تو وہاں بھی عجیب و غریب ہنگامہ برپا ہے- کافی پیسے اور چندہ لیکر طلباء کو شریک کیا جاتا ہے- غریب لوگوں کو اسکے مواقع حاصل نہیں ہیں- وہاں کوئی سیریل نمبر داخلے کیلئے نہیں رہتا ہے- پانچ پانچسو روپیہ ہزار ہزار روپیہ چندہ لیکر داخلہ دیا جاتا ہے- لڑکوں کو اسکول سے بلا وجہ نکالدیا جاتا ہے چنانچہ رخصت پر ایک طالب علم گیا تھا - پندرہ دن کی رخصت اس نے مانگی اسکے باوجود اسکو نکالدیا گیا - نام کاٹ دیا گیا - اور اس سے کہا گیا کہ دوبارہ پیسے دیکر شریک ہو - ایسے عملیات کی روک تھام کیلئے آپ نے کیا کیا -

جاگیردار کالج کا نام بدل کر اب پبلک اسکول کر دیا گیا ہے- یہ اسکول اب سیاسی جاگیرداروں کا بن گیا ہے- آندھرا پردیش میں کیا کوئی قابل آدمی نہیں ہے جو مدراس سے ایک شخص کو لاکر پرنسپل مقرر کیا گیا ہے- اس اسکول کے تعلق سے جو مینیجنگ کمیٹی بنائی گئی ہے اس کے ارکان کے نام دیکھئے اسمیں کون ہیں- پانچ چھ لاکھ روپیہ جاگیرداروں کا وہاں ہے- پرنسپل کی تنخواہ بڑھاتے بڑھاتے اب دو ہزار تک پہنچ چکی ہے- مسٹر جیکب کو اٹھارہ سو تنخواہ دیجاتی ہے پبلک اسکول کا ایک مکان اور موٹر دیگئی ہے- وہاں سے تین سرکاری آئی - اے- ایس- عہدہ داروں کے بچوں کو وظیفہ دیا جاتا ہے- منسٹر صاحب اگر انکے نام جاننا چاہیں تو میں نام بتانے کیلئے تیار ہوں- کیا وہ غریب آدمی ہیں- نادار ہیں آخر کیا چیز ہے- ایجوکیشن کو گھٹا کر عثمانیہ میٹرک تک پہنچا دیا گیا ہے- اڈمنسٹریشن کی حالت بہت خراب ہے- چنانچہ ایک بچے کو شراب پینے کی وجہ سے اسکول سے نکالا گیا - ڈسپلن نہایت ناقص ہے- ملازمین سے دستخطیں

ایجا رہی ہیں کہ جسوقت چاہیں گے نکال دینگے۔ پچاس سے زائد ملازمین کو نکالا گیا ہے۔ مدراس اور آندھرا کے لوگوں کو لاکر یہاں رکھا گیا ہے۔ کیرالا کے پرنسپل صاحب کو کتنی مدت کیلئے یہاں لیا گیا ہے معلوم نہیں۔ چھ مہینے پہلے ہی انکو توسیع ہوجاتی ہے۔ فائیل دیکھیں تو معلوم ہوگا کہ چھ مہینے پہلے گورنر صاحب کی دستخط انکی توسیع کی فائیل پر ہوتی ہے۔ اسمبلی میں کہا جائے تو اعتراض کیا جاتا ہے کہ فلاں عہدہ دار کا نام کیوں لیا گیا۔ غریب اگر کچھ کرتا ہے تو اسکی گردن کاٹنے کیلئے تیار ہو جاتے ہیں امیر جو کچھ بھی کرتا ہے اسکی طرف توجہ نہیں کیجاتی۔ پبلک اسکول کے ہنگامے کی طرف کوئی توجہ نہیں کیجاتی۔ کون لوگ ہیں اسکی مینیجنگ کمیٹی میں۔ آج جاگیردار اپنے بچوں کو تعلیم نہیں دلاسکتے۔ جب جاگیرداروں کا پانچ چھ لاکھ روپیہ اسمیں لگا ہوا ہے تو ایسی صورت میں جاگیرداروں کو اس مینیجنگ کمیٹی میں شامل کیا جانا چاہئے بلکہ اسکول ان کے حوالے کرنا چاہئے۔

آندھرا اور تلنگانہ دونوں علاقوں کی تعلیمی حالت کا مقابلہ کیا جائے تو معلوم ہوگا کہ آندھرا میں کتنے کالجس کھولے گئے ہیں اور تلنگانہ میں کتنے کالجس کھولے گئے۔ ایک کالج تلنگانے میں کھولا گیا تو (۹) کالج آندھرا میں کھولے گئے ہیں۔ کیا آندھرا اور تلنگانے کے درمیان جو شریفانہ معاہدہ ہوا تھا اسپر اسطرح عمل ہو رہا ہے۔ تلنگانے میں ایک انجینیرنگ کالج ہے تو آندھرا میں دس ہیں۔ آندھرا کے لوگ شہر میں آتے ہیں تو وہ اور ہماری مشکلات میں اضافہ کا سبب ہوتے ہیں۔ ہمارے بچوں کی تعلیم کا انتظام نہیں ہوتا ہے اور انکی تعلیم کا فوراً انتظام ہو جاتا ہے۔ یہاں جو ذمہ دار لوگ ہیں جو ذمہ دار عہدہ دار ہیں اسطرف توجہ نہیں کرتے ہیں۔ آندھرا کیلئے (۹) کالج تو تلنگانے کے لئے ایک کالج کھولا جاتا ہے۔ شہر میں جو مدارس ہیں ان میں تعلیم کا خاطر خواہ انتظام نہیں ہے۔ مدارس میں لیڈی ٹیچرس رکھی جاتی ہیں اور وہ بھی اس عمر کی جتنی عمر کہ انکے شاگرد طالب علموں کی ہوتی ہے۔ اسطرح گویا یہ محکمہ تعلیم نہیں تعلیمی ادارے نہیں بلکہ عاشقی کے اڈے بن چکے ہیں۔ یہ محکمہ ایسا امپلائیمنٹ اکسچینج بن چکا ہے جہاں عورتوں کو لاکر رکھا جاتا ہے۔ ایسی عمر کی عورتیں لاکر رکھی جاتی ہیں جس عمر کے لڑکے پڑھتے ہیں۔ کیا وہ لڑکے وہاں آکر قدرت کے آرٹ کا معائنہ کرینگے۔

شہر میں اسکولوں کی حالت یہ ہیکہ بلڈنگس گر چکی ہیں۔ جب بلڈنگ گر جاتی ہے تو پندرہ پندرہ دن کی چھٹی اسکول کو دیدی جاتی ہے بعض جگہ مہینے مہینے کی چھٹی دیدی گئی ہے۔ بعض مدرسوں کی آدھی

عرب گر چکی ہے۔ مدرسوں کو چھٹی بھی دیجاتی ہے تو عجب قسم کی چھوٹی دیجاتی ہے۔ شاید چھٹی کا یہ طریقہ جمہوری ہے۔ یہ جمہوری چھٹی ہیکہ دستخط کرکے چلے جانا۔

چیچل گوڑہ اسکول کے بچوں نے اردو کے تعلق سے مطالبہ کیا تو وہاں کے پرنسپل صاحب نے کہا کہ آپ اپنا نام اسکول سے خارج کرالیجئے۔ کئی لوگ پرانے شہر میں اس صورت حال سے پریشان ہیں۔ ہمارا کام ہے کہ انکی سہولت کی طرف توجہ کریں۔ جتنے جرح اسکول ہیں جنکو گورنمنٹ گرانٹ دیتی ہے انکو اسکا پابند کرنا چاہئیے کہ سیریل نمبر کے لحاظ سے داخلے کا بندوبست کریں۔ مجھے آل سینٹس اسکول کے تعلق سے معلوم ہوا ہے کہ وہاں سیریل نمبر کے لحاظ سے داخلہ نہیں دیا گیا۔ پانچسو روپیہ چندہ لیکر داخلہ دیا گیا۔ اسلئے ایسے اسکولوں پر گورنمنٹ کا کنٹرول ہونا چاہئیے۔ میں آپکا شکریہ ادا کرتا ہوں کہ آپ نے مجھے تقریر کا موقع دیا۔

శ్రీ ఆర్. బుచ్చిరామ శేషయ్యశ్రేష్టి (జగ్గయ్యపేట) —అధ్యక్షా, విద్యాశాఖా మాత్యులు ప్రవేశపెట్టిన విద్యాశాఖ పద్దును నేను బలపరుస్తున్నాను విద్య అవశ్యకతను అందరు గుర్తించారు. విద్యగలవాడు సర్వత్ర పూజనీయుడు అనుకొంటున్నాము. కాని, ఎస్. ఎస్. ఎల్. సి పాసైనవారికి కాలేజీలలో సీట్స్‌లేక ఇంటిదగ్గర పనిచేయక చెడుతున్నాడు, అక్కడ కాలేజీలలో సీట్స్‌లేక చెడుతున్నాడు కాలేజీల్లో సీట్స్ ఎక్కువ లభించాలంటే, ఎక్కువ కాలేజీలు ఏర్పాటు చేయాలి పాఠ్య పుస్తకాలు కొరత చాలా ఎక్కువగా ఉంది ఫిఫ్త్‌ఫారమ్ ఇంగ్లీషు సెకండ్ నాన్‌డిటెయిల్డ్, తెలుగు పార్ట్ 1, 2 పుస్తకాలు దొరకక విద్యార్థులు బాధపడుతున్నారు ఈ పుస్తకాలు వచ్చే సంవత్సరం మారుస్తాః నే వార్త విని పుస్తకాలుప్రింట్ చేయించటంలేదని నాకుతెలిసింది. హైస్కూల్స్‌లో వీవింగ్‌క్రాఫ్‌గ్రికల్చర్ క్రాఫ్ కోర్సులు పెడుతున్నారు. ఈ గుంటలో కూర్చుని నేత నేర్చుకొనే విద్యార్థి ఒకడూ లేడని నేను మనవిచేస్తున్నాను ఏగ్రికల్చర్ క్రాఫ్ నేర్పటానికి స్కూల్స్‌లో ఏమి అవకాశాలు లేవు. అసలు స్కూల్సుకు ఉండే స్థలమే కొంత. అక్కడ నుయ్యి ఉండదు ఎగ్రికల్చర్ పరికరాలు ఉండవు. కాని మాస్టర్ మాత్రం ఉంటారు ఇక వారు ఎవరికి ఏమి నేర్పుతారో నాకు తెలియదు ఇవి నేర్చుకొంటే ఎన్ని మార్కులు రావాలో లేదు. పరీక్షా విధానంలో యీ కొరత వల్ల యీ గుంటలో కూర్చుని నేత నేసేవాడు అసలు పరీక్షకు వెళ్లడు కాని సంవత్సరం కాగానే కొన్ని గుడ్డలు వేలం వేస్తారు. ఆ మాస్టరే 10 గుడ్డలునేతనేసిపెడతాడు ఈ వీవింగ్ క్రాఫ్ట్, ఎగ్రికల్చర్ క్రాఫ్ట్‌లకు స్కూల్సులో కావలసినంత స్థలంలేనపుడు, అక్కడ నూతులు లేనపుడు ఆస్కూల్స్‌లో ఆ కోర్సులు పెట్టటం భావ్యంకాదని మనవిచేస్తున్నాను, జిల్లాపరిషత్‌లో ఆ సంవత్సరానికి ఆ జిల్లాలో కావలసిన ఉపాధ్యాయులు, క్లర్క్స్ అటెండర్స్ కోసం అప్లికేషన్స్ సెలక్షన్స్ కొరకు పిలుస్తారు కొన్ని వేల దరఖాస్తులు వస్తాయి. అక్కడి స్థానిక పరిస్థితులుబట్టి వారు కావలసినవానికంటె అదనంగా సెలక్ట్ చేస్తారు వందమంది టీచర్స్ కావలసి ఉంటే, 470 మందిని సెలక్ట్ చేశారు ఆ

సంవత్సరకాలంలో వారికి ఉద్యోగాలు రావు, మరుసటి సంవత్సరం ఇవన్నీ కేన్సిల్‌చేసి తిరిగి మళ్లీ పిలుస్తారు దీనివల్ల వేల రు ఖర్చు అవుతున్నది. వారు ఆ ఉద్యోగాలు సంపాదించటానికి ఎంతో కష్టపడుతున్నారు సర్వీసు కమీషన్‌లో ఒకసారి సెలెక్టు అయితే అతనికి ఉద్యోగం వచ్చేంతవరకు మళ్లీ అప్లికేషన్స్ పిలవటం అన్నదిలేదు అలాగే జిల్లా పరిషత్‌లలోకూడ సెలక్టు చేయబడినవారందరికి ఉద్యోగాలు లభించేవరకు మళ్ళీ సెలక్షన్స్‌కు పిలవకుండా ఉంటే, ఆ సెలక్టు అయినవారికి ఉద్యోగం దొరుకుతుందనే ఆశ కలుగుతుంది కాబట్టి సెలక్షన్ జరిగినవారందరికి ఉద్యోగాలు దొరికిన తర్వాతనే మళ్ళీ అప్లికేషన్స్ పిలవాలిగాని, ప్రతి సంవత్సరం పిలవటం న్యాయం కాదు. వారిని ఇబ్బంది కలుగజేసినవారు అవుతారని మనవిచేస్తున్నాను ఇవాళ పట్టణాలు చాలా అభివృద్ధి అవుతున్నాయి. అక్కడ కాలేజీలు ఉన్నత పాఠశాలలు ఏర్పాటు చేయాలంటే, ముందుగానే అక్కడ స్థలం సేకరించటానికి ప్రయత్నం చేయకపోతే రానున్న కాలంలో కాలేజీలుగాని, ఉన్నత పాఠశాలలుగాని, హైస్కూల్స్‌గాని, అప్పర్ ప్రయిమరీ స్కూల్సుగాని పెట్టటానికి స్థలంకూడ దొరకని పరిస్థితి ఏర్పడుతుంది. కాబట్టి వెంటనే స్థల సేకరణకు పూనుకోవాలి వయోజన విద్యా కార్యక్రమం అని రాత్రి పాఠశాలలు పెడుతున్నారు, ముడు మాసాల కోర్సు ఉంది. అక్కడ చదువుట వ్రాయుట నేర్పుతున్నారు మూడు మాసాలలో చదువుట వ్రాయుట అసాధ్యం కాబట్టి దాని కాలపరిమితి 6 మాసాలకు పెంచితే బాగుంటుంది. గ్రంథాలయాలు అభివృద్ధిపర్చాలి. గ్రంథాలయ ఉద్యమం చాలా చరిత్రప్రసిద్ధమైనది. కాని, చాలా కుంటుపడి అభివృద్ధిమాత్రం కావటంలేదని మనవిచేస్తున్నాను 5 వేల జనాభా ఉన్నచోట్లనే లోకల్‌లైబ్రరీ అధారిటీ క్రింద గ్రంథాలయాలు ఏర్పాటు చేయటానికి అవకాశం ఉంది 5 వేల జనాభా అంటే అది పెద్ద పట్టణం క్రింద లెక్క అవుతుంది. గ్రంథాలయాలద్వారా విజ్ఞానం పెంపొందింపజేయటానికి రెండు వేలు జనాభా కలిగిన ప్రాంతాలలో గ్రంథాలయాలు స్థాపించటానికి అవకాశం కలిగించాలి. పంచాయతీలు వసూలు చేసే గ్రంథాలయాలసెస్సు. మునిసిపాలిటీలు వసూలు చేసే గ్రంథాలయాలసెస్సు ఈ లోకల్ లైబ్రరీఅధారిటీస్‌కు సకాలంలో అందించకపోవటం వల్ల యీ లోకల్‌లైబ్రరీ అధారిటీవారి పరిపాలన స్థంభించిపోయి ఎడ్మినిస్ట్రేషన్ సరిగా జరిగటంలేదు. పంచాయితీ బోర్డువారైనా కొంత భయంతో గ్రంథాలయసెస్సు లోకల్ లైబ్రరీ అథారిటీ వారికి ఇస్తున్నారేమోగాని, మునిసిపాలిటీవారు మాత్రం వసూలుచేసిన సొమ్ముఖర్చు చేసుకోకూడదని ఆయాక్టులో ఉన్నప్పటికీ, సక్రమంగా ఇవ్వటంలేదు. ఉదాహరణకు విజయవాడ మునిసిపాలిటీ 64 నుండి 67 సం.ల వరకు 2 లక్షల 80 వేల రు లు గ్రథాలయసెస్సు యీనాడు జమకట్టకుండా బాకీ ఉన్నారంటే కృష్ణా జిల్లా లోకల్‌లైబ్రరీ అధారిటీ ఎట్లా పరిపాలన చేస్తారు? వారిసిబ్బందికి జీతాలు ఎట్లా ఇస్తారు? గ్రంథాలయాలకు పుస్తకాలు ఎట్లా సప్లయిచేస్తారు?—అన్నది నాకు అర్థం కావటంలేదు. దానిని కఠినమైన చర్యలు తీసుకోవాలి ఒక బాధ్యతగల ఉద్యోగి—కమీషనర్—అక్కడ ఉంది, గ్రంథాలయసెస్సు వసూలుచేసి జమకట్టకుండా బాధ్యతా రహితంగా నడిచారంటే—ఆ గ్రామాల అభివృద్ధి కుంటుపడుతుంది. గ్రంథాలయాలు ఏర్పాటుచేయటానికి అవకాశం లేకుండాపోతుంది, ఆ సిబ్బందికి జీతాలు ఇవ్వలేక

పరిపాలన స్థంభించిపోయి కుంటుపడుతుందని మనవిచేస్తున్నాను పంచాయితీలకు గ్రంధాలయ ఎయిడ్ 20 రు 30 రు, విరాళం ఇస్తున్నారు ఆ డబ్బుతో ఒక పుస్తకంకూడ రాదని మనవిచేస్తున్నాను ఎల్ ఎల్ ఎ కు ఎక్కువ సొమ్ము కేటాయించి అభివృద్ధిలోకి తీసుకురావాలి ప్రతి తాలూకా కేంద్రంలో సంచారక గ్రంధాలయాన్ని ఏర్పాటు చేయాలి శకటాలద్వారా ఆ గ్రంధాలయాలను ఏర్పాటు చేస్తే, గ్రామాలలో బయటకు రాని మహిళలకు ఎంతో ఉపయోగకారిగా ఉంటుంది. ఎల్. ఎల్. ఎ ఎన్నికల విధానంలో చాలా లోపాలు ఉన్నవి ప్రతి తాలుకాలోని పంచాయితీ బోర్డు ప్రెసిడెంట్స్ ద్వారా ఒకరు ఎన్నుకోబడాలి. ప్రతి డివిజన్‌లో ఉన్నటువంటి ప్రయివేట్ లైబ్రరీస్ నుండి ఇద్దరిని ఎన్నుకోవాలి గవర్నమెంట్ ఒకరిని నామినేట్ చేస్తారు ఈ డివిజన్‌ద్వారా ఎన్నికలు జరిపేదానిలో ఆ డివిజన్‌లో ఉన్న గ్రంధాలయాల యొక్క మెంబర్స్ ఒక డేట్ సమావేషమై ఆ నాడే. ఆ టైమ్ లోనే కేండిడేట్‌ను ప్రపోజ్‌చేసి, సెకండ్‌చేసి నామినేషన్ దాఖలు చేయాలి దానివల్ల ప్రచారం చేసుకొనటానికి వీల్లేకుండాపోతోంది ఆయనకు వోటర్ ఎవరో గుర్తించటానికి వీల్లేకుండా ఉంది దౌర్జన్యంగా రౌడీఇజంగా ఎవరో 20 మంది వెళ్ళి ఆ ఎన్నికల్లో పాల్గొంటే నీవు వోటర్ కాదు అని అనటానికి వీల్లేని స్థితి ఏర్పడుతున్నది కాబట్టి, ఆ తాలూకాలో ఉన్నటువంటి విద్యావిస్తరణ శాఖాధికారి ద్వారా యీ గుర్తింపు కార్డులు ఇస్తే-అటువంటి గుర్తింపు కార్డులు ఉన్నవారే వోటర్స్‌గా పాల్గొనే అవకాశం ఇవ్వాలని మనవిచేస్తున్నాను. ఎలక్షన్స్‌కుముందే ప్రభుత్వం ఒకరిని నామినేట్ చేయటం అవుతుంది నామినేటెడ్ మెంబరు పదవి కాలం ఐదు సంవత్సరాలు అలాగే ఎలక్టెడ్ మెంబర్స్ పదవికాలంకూడ ఐదు సంవత్సరాలు పెట్టాలి పంచాయితీ సమితి కాలపరిమితి5 సం లు జిల్లాపరిషత్ కాలపరిమితి 5 సం లు మన శాసనసభ కాలపరిమితి 5 సం. లు కాని యీ ఎల్. ఎల్. ఎ కాలపరిమితి 3 సం లే పెట్టారు దాని కాల పరిమితికూడ ఐదు సంవత్సరాలు చేస్తూ ఆ చట్టం మార్చాలని మనవిచేస్తున్నాను

శ్రీ ఎ మాధవరావు·—అధ్యక్షా ఈ డిమాండ్‌కు సంబంధించినంతవరకు జనసంఘానికి విద్యా విషయాన్నిగురించి ఒక నిశ్చితమైన ఒక పథకం ఉన్నది దేశ భక్తితో కూడినటువంటి చదువు యీ రోజుల్లో చెబుతున్నారా అని చూస్తే—అది చెప్పటంలేదని అనిపిస్తుంది పాశ్చాత్య చదువు చదివే రోజుల్లో కేసబియాంకా పాఠాన్ని దానిలో ఉన్న హృదయభావనలను విద్యార్థులు చదువుతూ ఉండేవారు మన విద్యావిధానంలో భారతీయ సంస్కృతి బోధిస్తున్నామా? ఇవాళ కాలగతి ఎంతవరకు వచ్చిందంటే —దేశభక్తి గురించి మనం ఆలోచించే పంథాలో లేమని అనిపిస్తున్నది. వందేమాతరం పాఠాన్ని యీనాడు చదువుతున్నాము దానిని ఆచరించాలనే భావంమనకు ఉన్నట్లు కనుపించదు. మాతృభక్తిని గురించి దేశభక్తినిగురించి ఈనాడు చెప్పటంలేదని అనిపిస్తుంది. ఈ రోజు దేశభక్తి కేవలం మాటలలో ఉండిపోతున్నది, ఆచరణరీత్యా కనుపించటంలేదు మోరల్ చూసినట్లయితే అది కనుపడటంలేదు ధర్మంగా ఆలోచిస్తున్నామా అంటే-ధర్మం అన్న పదం చాలా దూరంగా వెళ్లిపోయింది అనిపిస్తుంది. ఆ కాలంలో మనం దధీచి,శచి,బలి, ఇటువంటివారి విషయం ఆలోచించి నపుడు వారి హృదయాలన్నీ మన హృదయంలో హత్తుకొని మనం దానిని చూసేవారము

ఈరోజులలో అటువంటిది ఏమీ మనకు కనబడటంలేదేమోననిపిస్తుంది Nationalised scheme అనే పంథాలో మనం ఈరోజు చూడగలిగింది ఏమంటే Christians ను సంతృప్తి పరచాలి అని కొంత, హిందువులను సంతృప్తి పరచాలి అని కొంత ముస్లిమ్సను సంతృప్తి పరచాలి అని కొంత, ఈ మూడు సమ్మిశ్రితం చేసి చూచేటటువంటి భావాలతో, కేవలం conglomeration of ideas తో మనం ఏకీభవిస్తున్నాముగాని మనలో ఏమీ కనబడడంలేదు అనిపిస్తుంది ఇది నిజం అవునా కాదా అని చూచినట్లయితే పునాదులలోనే లోటు ఏర్పడింది ఈ లోటు ఎంతకాలం అయితే ఉంటుందో అంతకాలం విద్యావిధానములోన లోటు ఏర్పడుతుందని తమకు మనవి చేయదలచుకొన్నాను నిన్న సాయంత్రం నేను ఒక ఆఫీసరుతో మాట్లాడుతూ ఉన్నాను అది యిక్కడ చెప్పడం భావ్యం కాకపోయినప్పటికీ పరిస్థితులనుబట్టి చెప్తున్నాను వారు corruption విషయం గురించి మాట్లాడుతూ ఒకటి అన్నారు మేము తీసుకోము అనుకోండి మామీద కేసులు వస్తాయి ఇద్దరు కలిసి సాక్ష్యం, ఏదీలేనిది ఒకటి తయారుచేసి సృష్టిచేసి corruption Tribunal కు పంపించి నలుగురు సాక్షులచేత చెప్పించినట్లయితే మేము Anti-corruption Tribunal లో ఉండి పోవలసి వస్తుందేమోనని వారు అంటున్నారు దానిని కూడ కొంతవరకు సమర్థిస్తూ ఆయన ఏదో చెప్పారు ఏ సందర్భంలో బలిఅయిపోతాము అనే దృష్టి మనలో లోపించిపోతున్నది. మనం ఎంతసేపటికి selfish point of view తో చూస్తున్నామేగాని సమాజ దృష్టితో చూడగలటువంటి చదువు నేర్పిస్తున్నారేమో, అది పునాదిలోనే ఉన్నదేమో నాకు అనిపిస్తున్నది దేశంలో ఎక్కడ చూసినా అగ్ని ప్రమాదాలు కనబడుతున్నాయి. అటువంటప్పుడు N C C మిగతావన్నీ optional గా వారికి యిస్తున్నాము అటువంటి దృష్టితో కాకుండా second line of military defence అనే చదువు మనం యివ్వగలిగినరోజే దేశాన్ని సంరక్షించుకో గలుగుతాము, గాని లేకపోతే సంరక్షించుకోలేము. ఒక ఉదహారణ చెప్తాను ఢిల్లీలో పాకిస్తాన్‌తో యుద్ధం వచ్చినప్పుడు second line of persons కావలసివస్తే అటువంటి వారు లేక కొరత పడిపోయినారు కొంతమందిని సేకరించవలసిన పరిస్థితి ఏర్పడినప్పుడు అక్కడ ముందుకు వచ్చిన వారు ఎవరూ కనబడకపోయారు. తమరు కూడ paper లో చదివి ఉంటారు. దానిని బట్టి తెలుస్తున్నది ఇప్పుడు బహుశః 6%, 7% చదువుకోవడం జరుగుతున్నది. అంతకంటె తక్కువ ఉంటె ఉండవచ్చు. చదువుకొన్నవారు కొద్దిమంది అయినప్పటికీ, ఈ చదువు కేవలం, మెకాలే గారు letter లో వ్రాసినట్లు గుమాస్తాలను, సెక్రటరీలను తయారు చేస్తున్నది. అటువంటి విద్యా విధానం పెరిగిపోయినప్పుడు ఈరోజున మనం ఏమి చేయగలుగుతున్నాము? స్వతంత్రంవచ్చి 20 సంవత్సరాలు అయితే యిప్పుడు మనం కొంతే చూడగలుగుతున్నాము విద్యార్థులకు తగిన విద్యను యిచ్చి వారికి ఏదైన జీవనోపాధి కలిగించేది చూడగలుగుతున్నామా అంటే చూడలేకపోతున్నాము Engineering course చదువుకొన్నవారు ఎవరైన ఉంటే వారందరికి ఈ మధ్యనే ఉద్యోగాలు పోయినాయి. అదేకాకుండా ఈ మధ్య ఒక G O. చూశాను దానిలో వ్రాసి ఉన్నది Engineering లో ఎవరికైతే retrench చేయబడిందో వారికి stypend యిచ్చి type writing

నేర్చుకోమన్నారు Engineering, type writing ఈ రెండింటిని సమన్వయం చేసేది ఎలాగో నాకేమి అర్థం కాలేదు Employment కు యిప్పటికే అన్ని doors close అయి ఉన్నాయి మన చదువు ఎంతదూరం వెళ్ళింది అంటే-ఎక్కడ చూసినా చదువుకోసం ఆస్థులు అమ్ముకోవడం, అమ్ముకున్న తరువాత ఈ విద్యా విధానంలో పరుగెత్తడం, ఉద్యోగాలు వస్తాయనే వ్యామోహంతో పోవడం, ఉద్యోగాలు లేకుండా పోవడం, అన్యథా శరణం నాస్తి అని కేవలం ఎక్కడనో బికారిలాగా జీవనోపాధి కోసం తాపత్రయ-పడడం జరిగిపోతున్నది ఇటువంటి దుస్థితిలో ఈ దాస్య భావనలో ఎంతకాలం వాళ్ళను పెంచుతాము, ఎంతకాలం మనం చేయగలుగుతాము మీరు ఆలోచించండి. చదువుకొన్న వారిలో ఏ 2%, 3% influence ఉన్నవాళ్ళు అయితే అటువంటివారికి ఉద్యోగాలు వస్తున్నాయి వారు జీవితాన్ని అనుభవిస్తున్నారు. మిగతా వాళ్ళు అస్థిపాస్థులు పోగా ఆఖరికి జీవనోపాధికూడ లేకుండా ఉంటున్నారు అటువంటి దుఃస్థితిలో ఎంతకాలం మనం ఉండగలుగుతాము. అది ఆలోచించండి. Cottage industries పెట్టాము అని ప్రొద్దున విద్యా శాఖామాత్యులు చెప్పారు. Polytechnic schools పెట్టాము అంటున్నారు Engineering colleges పెట్టాము అంటున్నారు ఇవన్నీ సమన్వయమైన పథకంవేసి ఒక నిర్దుష్టమైన policy తో చేస్తున్నారా? కేవలం elections కోసం, నినాదాలకోసం ఎంతవరకు ఉపయోగపడుతున్నాయో తెలిక దానిని అమలు పెడుతున్నారో ఆలోచించడం లేదు M B B S, college లో ఈ సంవత్సరాల మంచి ఉన్న లెక్కలు మొన్ననే publish చేశారు. డాక్టర్లు ఎక్కువై పోయారు. ఎక్కడన్నా private practice పెట్టుకోండి అని Practice పెట్టుకొనే హుందాతనంగాని, practice పెట్టుకొనే ఆత్మవిశ్వాసం ఏ వకీలుకో గాని, ఏ డాక్టర్లో గాని ఈ రోజు చూడగలిగారా? చూడలేరు Practice వస్తుందో, రాదో ఆతనికే నమ్మకంలేదు పరిస్థితులన్నీ తారుమారు అయిపోతున్నాయి ఆటువంటి పరిస్థితులలో వారు జీవనాలు నడపవలసివస్తున్నది ఈరోజు మన ప్రభుత్వంవారు scholarships యిచ్చి విద్యార్థులను foreign పంపిస్తున్నారు. పంపించిన విద్యార్థులు అంతా మరల వెనుకకు తిరిగి వస్తున్నారా? ఇది చూచినట్లయితే హృదయాన్ని త్రుగుక్కొని పోతున్నది, జపాన్ నుంచి వెళ్ళినా రష్యానుంచి వెళ్ళినా, మిగతా ఏ దేశం నుంచి వెళ్ళినా వారు మరల తమ దేశానికి తిరిగివస్తున్నారు. దేశానికి ఉపయోగపడుతున్నారు ఇంత డబ్బు ఖర్చుపెట్టి పంపినా, విద్యార్థులు వెనకకురారు. వచ్చినా యిక్కడ ఉద్యోగాలు లేవు నీవు చదువుకుంటే చదువుకోవచ్చుగాని 300 రూపాయలపైన మాకు ఉద్యోగంలేదు కాబట్టి నీకు ఉద్యోగం యిచ్చే అధికారం మాకు లేదు, తాహతులేదు మీ యిష్టం ఎక్కడికైనా పొమ్మని వీరు అంటున్నారు అందు వల్ల ఈ రోజున technical side న గాని, industrialization లో గాని ఎక్కడ చూసినా foreign పోయివచ్చిన విద్యార్థులు ఉపయోగపడుతున్నట్లు నాకు తెలిసినంత వరకు ఎవరూ కనబడడంలేదు ఏ ఒకరో యిద్దరో తిరిగివస్తే, వారు యిక్కడికి వచ్చిన తరువాత సోమరిపోతులై పోతున్నారేమోననే భావన నాకువస్తున్నది ఆ మాట చెప్పినందుకు తమరు మన్నించాలి. ఈ రోజు పరిస్థితి అంతా తమ ముందు ఉంచవలసిన ఆగత్యం ఏర్పడినందువల్ల మనవి చేస్తున్నాను. ఈ విద్యా విధానంలో మార్పు

క్రిందనే రావాలి ఈ విద్యావిధానములో ఎంతవరకైతే మార్పు రాదో అంతకాలం కూడ దీనికి మోక్షం ఉండదేమోననిపిస్తున్నది Films వస్తున్నాయి ఈ films అన్నిటిలో నిశితమైన భావాలకు, సమాజానికి ఉపయోగపడేటటువంటివి. జీవితంలో దానిని యిమిడించేటటువంటివి వస్తున్నాయా అంటే ఏమీరావు మనకు వచ్చేటటు వంటివి అమెరికా నుంచో, రష్యా నుంచో, లేకపోతే so called fashions అనే ఈ వినాదాలలో మన జీవితాలు పోతూ ఉన్నాయి గాని ఈ రోజు సమాజంలో ఒక హాబీఫ్‌ను maintain చేసేటటువంటి, ఒక కుటుంబానికి ఉపయోగపడే వ్యక్తిగాని తయారు అవుతున్నాడా అంటే లేదు అనే చెప్పాల్సివస్తున్నది. ఈరోజు జీవితంలో యిదేగాని కనబడకుండా పోయినట్లయితే, ఈ జీవిత తరంగిణిఎంతకాలం ఈ మాదిరి పోతుంది అని ఆలోచించినట్లయితే, యిప్పటికే చెక్కచెదరు అయిపోతుంది ఇంకా కొంతకాలం చెదరగా అయిపోయినట్లయితే అప్పుడు గవర్నమెంటు వారుగాని కోర్టులు గాని, ఈ శాసనసభలుగాని వారికి ఉపయోగపడతాయి. వారిని నిలబెడతాయి అంటే నిలబెట్టలేరు. ఎప్పుడైతే శృంఖాలు తెగిపోతాయో అప్పుడు anarchy వస్తుంది కాబట్టి అదికూడ ఆలోచించండి Poor students కు scholarships అన్నారు ఈ రోజు వరకు వారికి scholarships యివ్వడంలేదు. నిన్న కూడ ఒకజాబు వ్రాశారు. Engineering college లో, Medical college లో seat వచ్చినవారికి ఈ రోజు వరకు scholarships యివ్వకపోతే, తల్లి తండ్రులు పోషించలేకపోతే అక్కడ జరగిరాని పరిస్థితులు ఉన్నాయి దానిని ఆలోచించమని కోరుతున్నాను అన్నిటి కన్న ముఖ్యమైనది హిందీ హిందీ పరీక్ష పెట్టినప్పుడు యిన్ని మార్కులు మీకు రావాలని Education department వారు గాని మన మినిష్టర్‌గారు గాని చెప్పరు పరీక్షలు అయిపోయిన తరువాత ఎప్పుడో ఒక కమిటి meet అయి 7 మార్కులు 8 మార్కులు వచ్చినట్లయితేనే pass చేస్తామని ఒక నిర్ణయం చేస్తారు అంటే ముందు చెప్పరు. ఈ తడవ 390 మార్కులువస్తే హిందీలో మేము 8 మార్కులునిర్ణయించాం నీకు 7 మార్కులు వచ్చాయి కాబట్టి 8 వ మార్కు రాలేదు కాబట్టి నిన్ను fail చేశాము అనే దృష్టితో fail చేసిన case నాదగ్గర ఉన్నది నీకు యిన్ని మార్కులు రావాలని ముందరే విద్యార్థులకు ఎందుకుచెప్పకూడదు? అది చెప్పరు. ఈ రోజు పరీక్ష విధానంలో 7th form తో పనిలేదు అని experiment అయిపోయింది. VI form experiment ఉన్నది Intermediate ఉన్నది. మనం అర్థంచేసుకోవలసింది ఏమిటంటే, ఈ రోజులలో పురోగమిస్తున్నాము అని experiment చేస్తూ కమిటీలు వేసి కావలసినంత డబ్బు ఖర్చుపెట్టిన తరువాత మళ్ళీ యథాస్థానంలో బ్రిటిష్‌వారి పరిపాలనలో ఉన్న intermediate కే వెడుతున్నామేమో ననిపిస్తున్నది. అది గమనించాలి. అది గమనించకపోవడం చాల విషాదకరంగా ఉన్నది మరొక ముఖ్యమైన విషయం మనం చెప్తూఉంటాము ఇంగ్లీషు ఉండవలెనని ఇంగ్లీషు గురించి నేను ఒక విషయం చెప్పదలచుకొన్నాను ఇంతకుపూర్వం మెకాలే, బ్రిటిష్ విధానంలో చదువు చెప్పకపోయినట్లయితే హిందూదేశాన్ని మనం పరిపాలించ లేము అని చెప్పిన విషయం తమకు తెలుసు. పార్లమెంటులో చదివారు. అటువం

టప్పుడు ఈ ఇంగ్లీషు విధానాన్ని మార్చగలిగిన శక్తి మహాత్మగాంధి వగైరాలలో ఉన్నందువల్ల మనం దానిలో పడలేకపోయినాము తప్పించుకొని బైటపడినాము. అయితే స్వతంత్రం వచ్చినతరువాత, మనం యోచించినట్లయితే ఇంగ్లీషు విధానం లోనే జరిగిపోతున్నది నేనుకూడ ఇంగ్లీషులోనే మాట్లాడుతూ ఉంటాను. చాలమంది సభ్యులు తప్పుపడుతూనే ఉంటారు అదికాదు నేను చెప్పేది. ఎప్పుడూకూడ భావ దాస్యం అనేది ఉండకుండా పోవాలంటే మనకు ఒక lingua franca ఉండాలి. అది హిందీ ఉండాలా, Sanskrit ఉండాలా అనే దానిలో నా అభిప్రాయం Sanskrit ఉండాలి మా జనసంఘంవారు మాత్రం హిందీ ఉండాలి అని చెపుతున్నారు. Lingua franca అనేది ఎప్పుడూ దేశాన్ని ఒకటిగా చేయడానికి ఏర్పడినటువంటిది. భావ communication చేసేటటువంటి భాషగా ఉండాలి ఈ రోజు మాకు ఇంగ్లీషు వచ్చుగాక చాలమందికి రాకపోవచ్చుగాక, తెలుగులోనే మాట్లాడవచ్చుగాక, ఎన్నో States ఉన్నాయి. అందువల్లనే పూర్వకాలం మనవాళ్ళు చెపుతూ ఉండేవారు. ఇది దేశంకాదు. కేవలం federation of units అని దీనివల్ల ఏమిలాభంలేదు. దేశం అంటే మనకు ఎప్పుడూ consciousness లేదని చెప్పేవారు. మనకు ఒక దేశం వుంది. మనకొక భావనవుంది. భాషవుంది. అందువల్లనే పూర్వం ఎవరైనా కాశీ వెడితే, రామేశ్వరంకూడా వెళ్లివచ్చేవారు. ఇప్పుడు ఆ భావనపోయి మృత శరీరం మాత్రం మిగిలింది. పెంట్లువేసినా, రెఫ్రిజిరేటర్‌లో వుంచినా అది మృత శరీరమే అవుతుంది అది మనం ముందు అర్థంచేసుకోవాలి ఈనాడు అంతా పల్లెటూళ్ళువదలి, పట్టణాలకు వస్తున్నారు. దీనివలన పరిస్థితులు ఏవిధంగా తారుమారు అవుతాయో కాస్త యోచించండి చదువుకున్నవారిలో ఫాల్స్ డిగ్నిటీ ఆఫ్ లేబర్ లేకుండా చూడాలి. ఇప్పుడు కాన్వెంటు స్కూల్సు చూడండి, ఏ భాషలోనయినా పెట్టుకోమనండి మనకు అభ్యంతరంలేదు, కాని తెలుగు ఉండాలి. ఆ విధంగా లేకపోయినట్లయితే మనం మాతృభాషకు న్యాయంచేసినవారంకాము, తద్వారా మనకు మనం న్యాయం చేసుకొన్నవారంకాము ఈ విషయాలన్నీ యోచించ వలసినదిగా కోరుతున్నాను. ఈ పదవకాశమును యిచ్చినందుకు ధన్యవాదాలు అర్పిస్తూ సెలవుతీసుకుంటున్నాను.

**Smt. J. Iswari Bai**–Speaker, Sir, the State Budget on Education is Rs. 34.06 crores, i.e., about1/3 of the expenditure of the State The Expenditure on Primary Education is Rs 13 26 crores and on Secondary Education, it is Rs 11 86 crores While it is Rs. 3 57 crores on Special Education, it is Rs 2 02 crores on General Education. On Teaching Education it is Rs. 1.74 crores.

(Dr. T S. Murthy in the Chair)

Now I will continue my speech in Telugu.

అధ్యక్షా, ఈ విధంగా యింత ఖర్చుపెట్టినప్పుడు దానివలన మన విద్యావిధానంలో ఎంత అభివృద్ధి సాధించామో చూడాలి. ఒకసారి కంపేర్‌చేసి చూస్తే తెలిసేదేమంటే– గవర్నమెంటు స్కూల్సులోకంటే ప్రైవేటు స్కూల్సులోనే పిల్లలు ఎక్కువ పర్సెంటేజ్‌లో పాస్ అవుతున్నారు. ప్రైవేటు స్కూల్సువారు చాలా శ్రద్ధ తీసుకుని

స్కూల్సు నడుపుతూ వుంటారు గవర్నమెంటు స్కూల్సులో అటువంటి శ్రద్ధ తీసుకొనడం ఏమీ కనబడడంలేదు ఎవరో వస్తూవుంటారు, పోతూవుంటారు అదిగాక, ఇవాళ రేపూ స్ట్రయిక్స్ ఎక్కువగా వున్నాయి తెలంగాణా ఏరియా చాలా వెనకబడినటువంటిది. అందుచేత నా ఉపన్యాసంలో కాస్త ఎక్కువగా తెలంగాణా తెలంగాణా అని వస్తూవుంటుంది తెలంగాణా ఏరియా విద్యలో చాలా వెనుకబడి వున్నది. ఈనాడు టీచర్సు పద్ధతికూడా ట్రేడ్ యూనియన్ పద్ధతిగా మారిపోయింది. ఇంక పిల్లలకు చదువు ఏమివస్తుంది? ప్రభుత్వంకూడా యీ పరిస్థితి గమనించాలి ఒక ప్రక్కన కరువుకాటకాలు వ్యాపిస్తున్నాయి వారు తమ జీత భత్యాలు చాలక పోరాడుతున్నారు. గవర్నమెంటు స్కూల్సుపై ఎటువంటి శ్రద్ధా కనబడడం లేదు. ఇంక, డి ఇ. ఓ తన ఆఫీసు పనిమాని ఎందాకా అక్కడికి వెళ్ళి చూడగలడు అందుచేత, మూడు సంవత్సరాలు దాటగానే ఆ యా టీచర్సును అక్కడనుండి బదిలీ చేస్తూవుంటే బాగుంటుందని మనవిజేస్తున్నాను. ఇంక, యీనాడు ప్రైవేటు స్కూల్సుకు వున్నంత ప్రాముఖ్యత మరి దేనికీలేదు చిన్న పిల్లలకు అడ్మిషన్ ఫీజువారు 37 రూపాయలు తీసుకుంటున్నారు అయినా క్యూలో తలిదండ్రులు నుంచుంటున్నారు. మంత్రులు, యితర పెద్దలు అంతాకూడా తమ పిల్లలను అక్కడికే పంపుతున్నారు వారు చదువు బాగా చెబుతారు. గవర్నమెంటునుండి గ్రాంట్సు తీసుకోరు అంత మాత్రంచేత వారు తమ యిష్టంవచ్చినట్లుగా ఫీజులు పెంచుకుంటూ పోకుండా గవర్నమెంటు చెక్ యీ స్కూల్సుపై వుండాలి. ఇంక, కొన్ని ప్రైవేటు స్కూల్సు బజారులో షాపులు పెట్టినట్లుగా స్కూల్సును నడుపుతున్నారు వారికి క్వాలిఫైడ్ ట్రయిన్డ్ టీచర్స్ అవసరంలేదు ఈ విషయాలపై ప్రభుత్వం తగు చర్య తీసుకోవాలని నేను కోరుతున్నాను

మనకు స్వాతంత్ర్యం వచ్చి 20 సంవత్సరాలైంది విద్యారంగంలో మనం ఎంతవరకు ముందంజ వేశామనేది గమనించాలి. రెవ్యూ చేయాలి. ఉమెన్స్ కాలేజ్ హైదరాబాదులో ఏనాటినుండో వున్న ఆ ఒక్క కాలేజీతప్ప మనకు మరేమీ లేదు. ప్రభుత్వం గరల్స్ విషయంలో ప్రత్యేకంగా కాలేజీ అవసరం లేదనుకుంటున్నదా? నిజానికి, ఆడపిల్లలే చాలా బాగా చదువుతారు, త్వరగా పైకివస్తారు శ్రద్ధగా చదువుతారు. కంపల్సరీగా మెట్రిక్‌వరకూ కులమత విచక్షణ లేకుండా అందరికీ గరల్స్‌కు ఉచిత విద్యా విధానాన్ని ప్రవేశపెట్టాలి. ఆదే ప్రకారంగా షెడ్యూల్డ్ కాస్ట్ వాళ్ళకుకూడా ఆ విధానాన్ని వర్తింపజేయాలి

ఇంక, ప్రతి తాలూకాకూ హాస్టెల్స్ వుండాలి నా తాలూకా, ఎల్లారెడ్డి చూడండి. ఆ జిల్లాకంతా హైస్కూలుకు వెళ్ళాలంటే కామారెడ్డికి వెళ్ళాలి. లేక, హైదరాబాదుకు రావాలి అందువలన, అక్కడ ఆ విద్యార్థులు తిండికి నానా కష్టాలు పడకుండా వుండే నిమిత్తం ప్రభుత్వమే—ప్రైవేటువారికి యివ్వకుండా —హాస్టల్సు ఏర్పాటు చేయాలి. ఆ సౌకర్యం యీనాడు చాలా అవసరమని మనవి జేస్తున్నాను ఆ పిల్లలు చదువుకొనడానికి అవకాశముంటుంది.

ప్రతి తాలూకాకూ ఒక హాస్టలు వుండాలి. నా తాలూకాలో గాంధారి అని ఒక ఏరియా వుంది. 30 మైళ్ళ దూరం అది. పిల్లలు అక్కడకు పోయి చదవాలంటే

కష్టము మూడు హాస్టల్సు—లింగంపేటలో ఒకటి, ఎల్లారెడ్డి ప్రాపర్‌లో ఒకటి, గాంధారిలో ఒకటి వుండాలని కోరుతున్నాను. షెడ్యూల్డు కాస్టు పిల్లలు థర్డు ఫారం ఫేయిల్ అయితే టెక్నికల్ స్కూల్సులో తీసుకోరు. అక్కడ పాస్ అయినవారినే తీసుకోవాలనే నియమం వుంది షెడ్యూల్డు కాస్టువారి కోసం సెపరేటుగా వుంటేనే బాగుంటుందని బూర్గుల రామకృష్ణారావుగారి టైములో మేము కోరాము. షెడ్యూల్డు కాస్టులోకూడ దినదినం సంఖ్య పెరుగుతోంది. చదువుతున్నారు, డాక్టరులు అవుతున్నారు, బారిష్టర్సుకూడ అవుతున్నారు షెడ్యూల్డు కాస్టు పిల్లలను చదివించడమనేది స్కాలర్‌షిప్సుమీద ఆధారపడి వుంది. వారి స్థితి అదోగతిలో వుంది ఒకసారి యీ పిల్లలు ఫెయిల్ అవుతే ఇక తలిదండ్రులకు చదివించే శక్తి లేదు ఆ పిల్లలు ఏ దొంగతనమో నేర్చుకొని—వేగబాండ్సులా తిరుగుతున్నారు ప్రభుత్వం షెడ్యూల్డు కాస్ట్సు పిల్లలకోసం సెపరేట్‌గా ఒక టెక్నికల్ సెంటరు తెరిచినట్లయితే బాగుంటుందనుకుంటాను ఇద్దరు డైరెక్టరులు వుండంవల్ల అన్నెససరీ ఎక్స్‌పెండిచర్ అవుతోంది ఈ ఉదయం మంత్రిగారిని అడిగితే సెపరేట్ క్వశ్చను వేయమన్నారు డైరెక్టరుక్రింద మిగతా స్టాఫు అంతా వున్నప్పుడు ఇద్దరుబదులు ఒక డైరెక్టరే వుంటే అన్నెససరీ వేస్టు లేకుండా వుంటుంది There is wasteful expenditure in having two separate Directorates There is no co-ordination between them Promotions in these Departments are being given to persons according to the whims and fancies of the concerned Directors without consideration of the seniority and service. Not only from the point of view of economy but also from the point of view of sound educational system there should be only one Director of Education It is unsound educational principle to put I A. S Officers as head of the Education Department, whose services are required elsewhere. It is high time that the Departments of Higher education and Secondary education are merged into one as early as possible ఇంజనీరింగు, మెడిసినులలో పిల్లలకు కోటాకూడా పెంచాలి. డిస్ట్రిక్టు కోటా, సిటీ కోటా అని వుంటుంది. సిటీలో పిల్లలకు స్థలం సరిపోవడం లేదు. కాలేజీలు, సీట్లు ఎందుకు పెంచకూడదు అని అడుగుతున్నాను. 20 సం॥ల లోపు ఏ కాలేజీలుకూడ పెంచలేదు సిటీ కోటా పెంచితే ఆడపిల్లలు ఎంతమందో మెడిసిన్ తీసుకుంటారు. సీట్సు దొరకకపోవడంవల్ల ఇంట్లో వుండిపోవలసి వస్తోంది ఇంజనీరింగులోను మెడిసిన్‌లోనుకూడ కోటా పెంచితే బాగుంటుందని చెబుతూ, యీ అవకాశ మిచ్చినందుకు ధన్యవాదాలు చెబుతూ విరమిస్తున్నాను.

శ్రీ జి వి చంద్రశేఖరరెడ్డి (పైలేరు) :—అధ్యక్షా, విద్యాశాఖా మాత్యులు ప్రవేశపెట్టిన డిమాండును సమర్థిస్తూ నేను యీ క్రింది సూచనలు చేయదలచాను. నిర్బంధ ప్రాథమిక విద్యా విధానాన్ని పంచాయతి సమితులు, జిల్లా పరిషత్తులు ఏర్పాటయినతరువాత ప్రభుత్వం అమలులో పెట్టడం జరిగింది. ఇంతకుముందు మాట్లాడిన గౌరవ సభ్యులు విద్య విస్తరణకాలేదని విమర్శ చేశారు 59లో పంచాయతి సమితులు, జిల్లా పరిషత్తులు ఏర్పాటయినతరువాత అంతకుముందు వున్న ప్రాథమిక పాఠశాలలు, మాధ్యమిక పాఠశాలలు, ఉన్నత పాఠశాలలు లెక్క తీసుకొని ఈనాడు ప్రతి జిల్లాలో కూడ ఎన్ని పాఠశాలలున్నాయనే లెక్కకూడా తీస్తు

కుంటే కొన్ని జిల్లాలలో నాలుగు, అయిదు, ఆరు రెట్లు కూడ పెరిగినట్లు తెలుస్తుంది పంచాయతి సమితులు, జిల్లా పరిషత్తులు వచ్చిన తరువాత ప్రజలందరిలో ఒకవిధమైన ఉత్సాహం కల్పించి మారుమూలలో వుండే గ్రామాలలో కూడ విద్య రావాలనే అవసరాన్ని చెప్పి, అక్కడ కూడ ప్రాథమిక పాఠశాలలు గాని మాధ్యమిక పాఠశాలలు గాని, ఉన్నత పాఠశాలలు గాని స్థాపించుకున్నాము. కావలసినన్ని పాఠశాలలు స్థాపించుకున్నామని చెప్పడం సత్య దూరంకాదని మనవిచేస్తున్నాను నిర్బంధ విద్యా విధానం అమలుపరచిన తరువాత విద్యార్థులే కాకుండా, విద్యార్థినులు కూడ—బాలబాలికలు—హాజరు కావడం చూస్తున్నాము సాధన సంపత్తి మనం సమకూర్చుకోలేకపోయాము నాలుగు సంవత్సరాల కాలంలో విపరీతంగా విద్య విస్తరింపజేసినందువల్ల, ప్రభుత్వంలో డబ్బు మాంద్యంవల్ల కావలసిన సాధన సంపత్తి సమకూర్చలేకపోయాము. ప్రభుత్వం యిప్పుడైనా జాగ్రత్త వహించి స్థాపించిన పాఠశాలలను సరైన పరిస్థితుల్లో పెట్టవలసిన ప్రమేయం ఎంతైనా యీనాడు వుంది విద్యాస్థాయి పడిపోయిందని కొందరు గౌరవ సభ్యులు చెప్పారు, నిజమే దీనికి కొంత కారణం ప్రాథమిక పాఠశాలలలో టీచరు విద్యార్థుల రేషియో 1:60 కి పెంచడమే అవుతుంది ఇది హృదయ విదారకమైన విషయం. మూడవ తరగతి నుంచి ఇంగ్లీషు వేర్పించడం, 5వ తరగతి నుంచి హిందీ నేర్పించడం, 60 మంది విద్యార్థులు వుండడం—ఒకే ఉపాధ్యాయుడు యీ క్లాసులు తీసుకొని విద్య నేర్పడం ఎట్లా సాధ్యం? మంత్రివర్యులు యీ విషయం యోచిస్తారని ఆశిస్తున్నాను హయ్యర్ గ్రేడు టీచర్సును సింగిల్ టీచర్ స్కూలులో వేస్తున్నాము. వారికి సరైన తర్ఫీదు లేదు. వారు 5 తరగతులకూ ఎట్లా బోధించడం అనేది ఆలోచించవలసిన అవసరం వుంది. వారికి రీ ఓరియంటేషను ట్రెయినింగు యివ్వడం సాధ్యమైతే యిస్తే బాగుంటుందని కూడ మనవిచేస్తున్నాను ఈ పంచాయతి సమితులు, జిల్లా పరిషత్తులవల్ల ఉపాధ్యాయులకు చాలా అన్యాయం జరుగుతోంది వీరందరిని కూడ విపరీతంగా మార్పిడులు చేస్తున్నారు ప్రాథమిక, అప్పర్ ప్రైమరీ స్కూల్సు పంచాయతి సమితుల నుంచి, ఉన్నత విద్య జిల్లా పరిషత్తుల నుంచి తీసేస్తే బాగుంటుందని సలహా యిస్తున్నారు ఇది పంచాయతి సమితుల మీద, జిల్లా పరిషత్తుల మీద చాల అన్‌ఛారిటబుల్ రిమార్కు అని మనవిచేస్తున్నాను. సమితులు జిల్లా పరిషత్తులు ఏర్పడినతరువాతనే యిన్ని పాఠశాలలు—ప్రాథమిక పాఠశాలలు గాని, మాధ్యమిక పాఠశాలలు గాని, ఉన్నత పాఠశాలలు గాని స్థాపించడం జరిగింది పాఠశాలలు ఎక్కువగా స్థాపించాలంటే ప్రజలనుంచి విరాళం రావాలి, వారిలో ఉత్సాహం వుండాలి. ప్రైమరీ బిల్డింగ్సు గ్రామస్థులు యివ్వవలసిన ప్రమేయం వుంది. వారిలో ఉత్సాహం కల్పించినది ఏ సంస్థలు అని ప్రశ్నిస్తున్నాను వారు అక్కడ వుండి [illegible] గ్రామాలన్నీ కూడ అభివృద్ధి చేస్తే పంచాయతి సమితులు, జిల్లా పరిషత్తులు యీ ఉపాధ్యాయుల మీద, కక్షబూని ట్రాన్స్‌ఫరులు చేస్తున్నారని ఆరోపించడం సమంజసం కాదు. రీజినల్ కాన్ఫరెన్సులలో కూడ ఒక సలహా యిచ్చారు. ఏ బ్లాకులకు సంబంధించిన ఉపాధ్యాయులను ఆ బ్లాకులలో వేయకపోతే ఎక్కువగా తెలియజేస్తున్నాము—5 సర్వీసు ట్రాన్స్‌ఫర్సు కూడ వుండవని మనవిచేస్తున్నాను. ఈ విమర్శకు పంచాయతి సమితులు, జిల్లా పరిషత్తులు గురికాకుండా వుంటాయని

మనవిచేస్తున్నాను. ఈ విషయం ప్రభుత్వం తీవ్రంగా ఆలోచించవలసి వుందని కూడ మనవిచేస్తున్నాను.

శ్రీ కె గోవిందరావు :—రాష్ట్రం అంతటి గురించి చెబుతున్నారా, లేక మీ ప్రాంతంలోని జిల్లాలోని పరిస్థితులు చెబుతున్నారా? రాష్ట్రం మొత్తం మీద అయితే నేను ఎన్ని కేసులు కావాలన్నా చెబుతాను

శ్రీ జి వి. చంద్రశేఖరరెడ్డి :—రాష్ట్రమంతటా ఒక్క instance లేదని చెప్పడం లేదు అక్కడక్కడ ఉండవచ్చును. ఎక్కడైనా ఏ సంస్థ అయినా పని చేస్తున్నది అంటే పంచాయతీ సమితులు, జిల్లా పరిషత్తులు తప్ప ఏ సంస్థ పని చేయడంలేదని మనవిచేస్తున్నాను అక్కడక్కడ defects ఉండవచ్చును. మిగతా డిపార్టుమెంటులలో అంతకంటె చాలా ఎక్కువగా ఉన్నాయని మనవిచేస్తున్నా ఈ విషయాలన్నీ చూడగలిగితే తెలుస్తుందని మనవిచేస్తున్నా. School improvements అమలుచేయడం చాలా మంచిఉద్దేశంతో అమలుచేసారు ఈ programme ను గౌరవ సభ్యులు చెప్పారు ఎవరు అమలుచేస్తారని నేను ప్రశ్నిస్తున్నాను. స్కూలు ఇంప్రువ్‌మెంటు ప్రోగ్రాం సందర్భంలో అక్కడ ఉన్న గ్రామస్థులు, పంచాయతీ సమితి అధ్యక్షులు, ఉపాధ్యాయులు అందరూ కలిసికట్టుగా పని చేస్తేనే పాఠశాల అభివృద్ధి అవుతుందికాని లేకపోతే కాదు ఒక వర్గం ఏదో సరిగా పని చేయలేదు ; అందువల్ల పాఠశాల అభివృద్ధి కాదు అనుకుంటే లాభం లేదని మనవిచేస్తున్నాను. ఏ గ్రామంలో పాఠశాల ఉంటుందో ఆ గ్రామములోని పెద్దలు, బిడ్డల తల్లి దండ్రులు, ఉపాధ్యాయులు, అనధికారులు, అధికారులు అందరూ కలిసికట్టుగా పని చేస్తేనే అభివృద్ధి అవుతుంది. ఒకే వర్గం పని చేయాలని చెప్పినంత మాత్రం చేత అభివృద్ధి సాధించడం కష్టం అని మనవిచేస్తున్నాను. ఈనాడు డైరక్టరేటును రెండుగా విభజించారు సమితి స్థాయిలో inspection side ఒక Extension Officer ను పెట్టారు. ఇది సమంజసమైన మార్పు కాదు, inspection side న ఇద్దరు ఇనస్పెక్టర్లను ఇస్తున్నారు పెద్ద సమితులలో ఇద్దరు. ముగ్గురు ఉండడం కూడా ఉన్నది. వారు inspect చేసిన విషయాలు సమితి దృష్టికి చాలా అరుదుగా వస్తున్నాయి. సమితి Extension Officer బైటకు పోవడానికిగాని పరస్పరం సమన్వయం చేసుకునే అవకాశంకాని లేదని మనవిచేస్తూ సమితి క్రిందనే పూర్తిగా ఉంచడం మంచిదని సలహా ఇస్తున్నాను. డైరక్టరేటును విభజించిన తరువాత సిబ్బందిని పెంచడం జరిగింది కాని పరిపాలనా దృష్ట్యా ఏ రకమైన అభివృద్ధి సాధించడం జరుగలేదని మనవిచేస్తున్నాను. ఉన్నత పాఠశాలల్లో scientific equipment సరఫరా చేయడం లేదు కావలిసిన బిల్డింగులు కూడా కట్టలేనిపరిస్థితిలో ఉన్నాము ఈ విషయాలన్నీ ప్రభుత్వం ఆలోచించాలని మనవిచేస్తున్నాను. నేను విద్యావేత్తను కానుకనుక పెద్ద సలహా లివ్వడానికి సాహసించడంలేదు ప్రాథమిక పాఠశాలల్లో భాషలో ప్రాముఖ్యం ఉండాలనే మీ సిద్ధాంతం తీసుకుని పెద్దబాలశిక్ష మొదలైన పుస్తకాలుపెట్టి భాషలో ప్రవేశం విద్యార్థులకు కలిగేటట్లు మంత్రిగారు ఆలోచిస్తారని తెలియజేస్తున్నాను. Physical training విషయం—విజయవాడనుంచి తీసివేసి హైదరాబాదుతో కలిపివేసారు తెలంగాణాకు 100, ఆంధ్రకు 100 అని మొత్తం

సీట్లను కేటాయించారు, జిల్లాలవారీగా నిష్పత్తి కేటాయిస్తే బాగుంటుంది. అదనంగా కొన్ని సీట్లు ఎక్కువచేయడం బాగుంటుందని మనవిచేస్తున్నాను అప్పర్ ప్రైమరీ స్కూల్సు విషయంలో గౌరవ సభ్యులు ఇదివరకే చెప్పారు ఆరవతరగతినుంచి 7 వ తరగతి ఎక్కువచేయడానికి వెంటనే మంత్రిగారు విశాలహృదయంతో ఆలోచిస్తారని సభ్యులు వెళ్ళినపుడు తెలియజేశారు ఏడవతరగతి ప్రారంభిస్తారా అని వారికి మనవి చేస్తున్నాను. అప్పర్ ప్రైమరీ స్కూల్సులో common examination పెట్టారు, సిబ్బందిలేకుండా common examination పెడితే ఏ విధంగా వ్రాస్తారో మంత్రిగారు ఆలోచన చేయాలని మనవిచేస్తూ సెలవుతీసుకుంటున్నాను.

శ్రీ జి బి. అప్పారావు (జామి) -—అధ్యక్షా, మన విద్యా విధానం చాలా అమానుషంగా ప్రమాద భరితంగా ఉందని చెప్పడానికి బాధపడుతున్నాను. పూర్వకాలం చదువవేస్తే ఉన్నమతి పోయిందని పల్లెప్రాంతాలలో అనుకునేవారు, ఇప్పటికి విద్యా విధానం ఆ రకంగా తయారైనది. 20 సంవత్సరాల స్వతంత్ర ప్రభుత్వ పరిపాలనా విధానంలో దానిని గమనించకపోవడం చాలా విచారకరమైన విషయం, ప్రజాస్వామిక పద్ధతిలో ప్రభుత్వం ఈ విద్యా విధానం ఏ విధంగా ఉండాలో ఇంతవరకు తరచి దిద్దకపోవడంకూడా చాలా దురదృష్టకరమైన విషయం, ఆంధ్రదేశానికి పూజనీయమై రసవత్తరమై భావగర్భితమై మధురాతి మధురమైన భాగవత గ్రంథాన్ని మనకు సి. పి బ్రవున్‌దొరగారు తెలియపరచవలసిన దుర్గతి 20 సంవత్సరాల స్వతంత్ర పరిపాలనవల్ల దక్కింది. భారతదేశ సంస్కృతిని తెలుసుకోవడం కోసం జర్మనీలోను రష్యాలోను ప్రతి యూనివర్సిటీలోను సంస్కృతభాష పెట్టుకోవడం తటస్థించింది. దానికి మనం సిగ్గుపడాలో, బాధపడాలో, దుఃఖపడాలో అర్థం కాదు. మన ప్రభుత్వ విధానం ఏ రకంగా ఉన్నదో ఒకటి రెండు విషయాలు చెబుతాను ఈ నాడు కాంగ్రెసు పార్టీపరిపాలనచేస్తోంది. మహాత్మాగాంధీగారి తాలూకు అనుచరులమని వారసులమని అవసరమైనప్పుడు చెప్పుకుంటున్నారు. దానికి మేము బాధపడలేదు విద్యా విధానం ఏ రకంగా ఉండాలో మహాత్మాగాంధీగారు చెప్పారు, ఆయన ఆయన జీవిత కాలంలో రామనామాన్ని ముందు, రాజకీయాలను వెనుకకు పెట్టారు. ప్రజాస్వామిక పద్ధతిలో ఆధ్యాత్మికంగాను, రాజకీయంగాను మానవుని పెంపుచేయగలిగినదే విద్యా విధానం, అందుకే మహాత్మాగాంధీ రెండువ్రేళ్లు చూపుతుండేవారేమో—రెండింటిని సమన్వయ పరచేదే విద్యా విధానమని, ఆయన పెద్ద మతప్రవక్త, అంతేకాదు, పెద్ద రాజకీయవేత్త, ఆ మహామహుడు ముందు రామనామాన్ని తరువాత రాజకీయాలను పెట్టారు. కనుకనే యావత్తు ప్రపంచాన్ని ఆ రోజులలో ఉర్రూతలూగించారు. ఆ ఆధ్యాత్మిక తత్వాన్ని ఇప్పుడు హుస్సేనుసాగర్‌లో పడవేసాము దానితో ప్రభుత్వం అనేక అవినీతులకు అక్రమాలకు ఆలవాలమైనది, విద్యావిధానంలో ఒక్క విషయం తమ దృష్టికి తెస్తున్నాను, మనదేశ సంస్కృతి ఏమిటి ? మనదేశ సంస్కృతి మనం చదువుకోడం విద్యయా. ఎవరికి పనికిరానిది ఎందుకు పొందనిది విద్యయా—ఏది విద్య, ఏది అవిద్య మనం తేల్చుకోవాలి, విద్య ఏదో తేల్చుకుని దానిని చదివించుకోవడం అవసరం. అటువంటి విధానాన్ని రూపొందించుకోవడం అవసరం ప్రభుత్వం చేయ వలసిన పని అటువంటి ఉన్నత స్థాయిని తీర్చిదిద్దటం, కాని ఎలిమెంటరీ స్కూలు

టీచర్లను transfer చేయడమేకాదు. ఇది అరాజకమైన పద్ధతి, ప్రభుత్వం చేయవలసింది—అటువంటి ఉన్నత స్థాయిని సృష్టించడం. ఏదివిద్య, ఏది అవిద్య? భాస్కరకవి రసజ్ఞత ఇంచుకచాలు అన్నాడు శంకరాచార్యులు 'సంప్రాప్తే సన్నిహితే కాలే నహి నహి రక్షతి డుకృఞ్కరణే' అన్నారు, ఏమిటి ఆ వ్యాకరణ సూత్రం? బమ్మెర పోతనగారు వ్రాసారు—ప్రహ్లాదుడు చెప్పాడు—"చదువులలోమర్మమెల్ల చదివితి' నని ఏమిటి ఆ essence? ఈ రకంగా ప్రారంభించుకుంటూ పోవాలి.

అందుకనే కాబోలు బహుశా వేమన కవి కూడా—

"చదివి చదివి చదివి చావంగ నేటికి
చావులేని చదువు చదువరాదా?"

అన్నారు అందుచేత యివన్నీ పరిశోధించడం అవసరం. దీనికోసం యూనివర్శిటీలు మనకు అవసరము. దీనికోసము విద్యావేత్తలు మనకు అవసరము. దీనికోసము మనకు రాజకీయ దురంధరులు అవసరం అంతేగాని యెలిమెంటరీ స్కూలు మాస్టర్సును ట్రాన్సుఫరు చేయడంకోసం కాదు. అధ్యక్షా, అని మనవి చేస్తున్నాను. అయితే దురదృష్టవశాత్తు యిది ఒక తప్పు మార్గంలో, వక్రమార్గంలో, వక్రపద్ధతిలో పోతున్నది ప్రభుత్వ విధానం. అయితే యిప్పుడు నేను ముఖ్యంగా తమ దృష్టికి తెచ్చే విషయం ఏమిటంటే ఈ రకంగా ఆధ్యాత్మిక పరమైన చదువు కూడా కొంత వరకు మనకు లోపభూయిష్టం అయిపోయింది మన విధానంలో. అయితే ఇప్పుడు మన ప్రజలు వేమనగారు చెప్పినట్లు చదివి, చదివి, చదివి చావంగ నేటికి అన్న దుర్గతి అనుభవిస్తున్నారు చదువు ఎంత వరకు పనికి వచ్చింది అంటే వరకట్నాలు కోరి సిష్టంకోసం మార్కెట్టులో వినియోగ పరుచుకొనడానికి, బి ఇ డిగ్రీలు యం బి బి యస్ చదువు పనికి వచ్చాయి ఈ నాడు కాంగ్రెసు ప్రభుత్వం ధర్మమా అని ఆ మార్కెట్టు చలగిలి పోయింది. బి ఇ, యం బి బి,యస్. డిగ్రీలకు విలువ లేకుండా చేసి పారేశారు వారి గత్యంతరం ఏమవుతుందని బాధాకరంగా ఉన్నది. ఇప్పుడిప్పుడే మాధవరావుగారు ఒక విషయం శలవిచ్చారు వారు చెప్పిన ఉపన్యాసములో యం.బి బి.యస్. ప్రయివేటు ప్రాక్టీసు పెట్టుకుంటే బాగుంటుందని ప్రభుత్వానికి సలహా యిచ్చారు. ప్రయివేటు ప్రాక్టీసు పెట్టడానికి వారి దగ్గర మిగిల్చిందా అంటే మిగల్చలేదు. యం బి బి యస్ క్వాలిఫై కావాలంటే 30 వేలు అయినా సం. ఖర్చు పెట్టవలసిన దుర్గతి పట్టింది. వారికి ఉన్నటువంటి ఆర్థిక స్థోమతు గుల్ల చేసి పారేసినది ప్రభుత్వం. వారి బ్రతుకు త్రిశంకు స్వర్గంమైంది మొత్తం ప్రభుత్వ విధానమే త్రిశంకు స్వర్గంలావుంది. అది చేయడమే ప్రభుత్వ యెచివ్‌మెంటు అంత వరకు తీసుకు పోయేవరకు ప్రభుత్వం నిద్రపోదు. మొత్తానికి యీ రకమైన విధానం తీసుకు వచ్చి పెట్టింది. చదువు ఎందుకు చదవాలి ఏమి చేయాలనేటటువంటి సమస్య ప్రతి ఒక్కరికి ఉత్పన్నమైనది ఈ చదువైనా సరే ఎట్లా జరుగుతున్నది, ఏమి చేస్తున్నారు అయ్యవార్లుంగారు అంటే చేసిన తప్పు దిద్దుకుంటున్నారన్నట్లున్నది. ఏమిటి యీ చదువు? ఒకటి స్థిరత్వం ఉన్నదా? ఇంటర్మీడియేటు తీసివేశాము అన్నారు. పి యు సీ. అన్నారు. మళ్లా పి.యూ సీ తీసివేసి ఇంటర్మీడియేటు పెడతామంటున్నారు.

ఆరో క్లాసు నుంచి ఇంగ్లీషు కంపల్సరీ అంటారు. అది కాదు మూడవ క్లాసు నుంచి ఇంగ్లీషు కంపల్సరీ అంటారు. ఇంకొక మంత్రి వచ్చిన తరువాత మొదటి క్లాసు నుంచి గుణింతం కావాలంటారు. మరొక మంత్రి వచ్చి తరువాత గుణింతం పనికి రాదు బొమ్మలతో పేర్లు నేర్పండి, కుర్రవాళ్లను ఎండలో నిలబెట్టి అక్షరాభ్యాసం చేయించడం అసభ్యం, ఓనమాలు రాకుండానే కవిత్వం రావాలి, పాండిత్యం రావాలి అని బొమ్మలు చూపించి పేర్లు నేర్పించాలని యింకొక మంత్రి చెబుతారు. ఈ రకంగా చాలా అసందిగ్ధంగాను అసభ్యంగాను కనిపిస్తున్నది ఈ విధానంలో మార్పు రావాలి అని మాధవరావుగారు చాలా చక్కని విషయం చెప్పారు అధ్యాత్మిక తత్వం లేని చదువు హుళక్కి, అది నిర్వీర్యం, నిరర్థకం మొన్న పత్రికలో చూశాము ఏదో ప్రభుత్వం యోగవిద్యాభ్యాసమును స్కూల్సులో ఒక పార్టుగా పెడుతున్నదని ఆ రకమైన అధ్యాత్మిక తత్పరతతో కూడిన విద్య మానవుడు చాలా పురోగమించ డానికి చాలా మంచి మార్గాన్ని చూపిస్తుందని అన్నారు మనం అనుభవిస్తున్నాము బి ఇ, యం బి బి యస్సు చదివి 25 సంవత్సరాలు, 30 సంవత్సరాలు కాలాన్ని వ్యర్థం చేసి చదివిన చదువు ఏ రకంగా తయారైనదో ఊహించుకుంటున్నాము అయితే యీ అధ్యాత్మిక చదువు మాత్రం ఎందుకు పనికి వస్తుందని సందేహం కలుగుతుంది చదువులలో మర్మమెల్ల చదివితి తండ్రి అన్నాడు ప్రహ్లాదుడు ఏస్సెన్సు చదివాడు కాబట్టే హిరణ్యకశ్యపుడు బాధలుపెట్టి పెట్టి, యెంత చెప్పినాసరె వినకుండా మన ఆంధ్రప్రభుత్వం బాధలు పెడుతున్నట్లు పెట్టి పెట్టి హిరణ్యకశ్యపుడు యేమి అన్నాడంటే 'చావడదేమి చిత్రమో, పలువురు దానవుల్ పొడువ బాలుని దేహము లేశమాత్రమున్ నాలియదు '' యోగవిద్యలో ఉన్న గొప్పతనం అదే. ఈ మధ్య చూశాము ఆంధ్ర రాష్ట్రంలో ఒక మహానుభావుడు రామానందయోగిగారు 20 రోజులు భూమిలో పాతిపెడితే బయటకు వచ్చినారు ఒక పౌనుకూడ తగ్గలేదు. పత్రికలో వచ్చింది అది తమ దృష్టికి తెస్తున్నాను. కొంతమంది సైంటిస్టులు వచ్చారు ఈ సైంటిస్టుల తాలూకు విధానం యేమిటి? వాల్మీకి రామాయణంలో చెప్పి ఉన్నారు

నందన్ త్యభ్యుదితే సూర్యే నందన్ త్యస్తమితరవౌ
ఆయుక్షీణం నజానంతే కిమాశ్చర్యమితః పరం

అని రాముడు చెబుతున్నాడు భరతునికి. సూర్యుడు ఉదయిస్తున్నాడని సంతోషిస్తు న్నాడు ప్రతి ఒక్కడు. సూర్యాస్తమానం అవుతున్నదని సంతోషిస్తున్నాడు ప్రతి ఒక్కడు సినిమాలకు పోవచ్చు కదా అని కాని ఆయుక్షీణం నజానంతే కిమా శ్చర్యమితఃపరం కాని ఆయువు తరిగి పోతున్నదనే ఆలోచన ఎవరికీ లేకుండా ఉందే భరతా, ఇది దురదృష్టకరమైన పద్ధతి అని ఆనాడు రాముడు చెబితే, ఎందుకు ఆయువు తరిగిపోతుందనే విచారం ఉండాలి? ఎందుకు ఉండాలంటే సర్వేక్షయంతా నిశ్చయః. ఊరికే రాజకీయ అధికారాన్ని భోగుచేసుకొని దేశాలపైన దేశాలు, రాజ్యానికి రాజ్యాన్ని కట్టుకుంటూ పోతూ ఉంటే దానివల్ల ఫలితం యేమిటి? సర్వే క్షయంతా నిశ్చయం అంటే సర్వం క్షయం ఆయితీరుతుంది అని ఆయువు క్షయము నిశ్చయము. పతనాంత సముచ్ఛ్రయః పైకి ఎక్కడం దేనికోసం క్రిందపడడం కోసమే మన ఎస్సెసు విద్యా విధానం క్షుమాత్నకు చేరింది. సైన్సు

ఎల్లుండి ఏమవుతుందో అందరికి తెలుసు. అది బరస్టు కాక తప్పదు. ఆ దుర్గతి తప్పదు యాటమిక్కు ఎనర్జీవల్ల మానవప్రపంచం, మానవ సంస్కృతి ఏమవుతుందో తెలియదు.- సంయోగా విప్రయోగాంత మరణాంతం చజీవితం అని వాల్మీకి రామాయణంలో రాముడు చెప్పిన మాటలు ఇవి. దీనిని పురస్కరించుకొని ఒకమారు కొంతమంది సైంటిస్టులు శివానంద సరస్వతిగారిదగ్గరకు వెళ్ళారు. ఆయన యాటమిక్కు ఎనర్జీ గురించి ఒక స్టేటుమెంటు యిచ్చారు. యాటమిక్కు ఎనర్జీని తట్టుకో గలిగినది యోగవిద్య మాత్రమే, మరొక గత్యంతరం లేదు, మార్గం లేదని శివానంద సరస్వతిగారు స్టేటుమెంటు యిచ్చినదానిపైన ఆ సైంటిస్టులు యాటమిక్కు ఎనర్జీ అంటే అర్థం తెలుసునా అని అడిగారు? నాకు తెలియదుగాని యాటమికు ఎనర్జీ ఏమి చేస్తుందని అడిగారు ఆటం బాంబు భూమిమీద పడితే సముద్రం అవుతుంది, సముద్రంమీద పడితే ఎడారి అవుతుందని చెప్పారు. ఆయిన అంతేకదా, యోగశక్తి గురించి మీకు ఏమి తెలుసును అని అడగారు తెలియదు, చెప్పండి అని వారు అడిగారు. భూమిలో పాతితే ఏమవుతారని అడిగారు. చచ్చిపోతారని వారు జవాబు చెప్పారు అగ్నిలో పెడితే ఏమవుతారని అడిగారు చచ్చిపోతారు అని వారు జవాబు చెప్పారు. సముద్రంలో త్రోసివేస్తే ఏమవుతారని అడిగారు. చచ్చిపోతారు అని జవాబు చెప్పారు. ఎవరెస్టు శిఖరం మిదనుంచి పడవేస్తే ఏమవుతారని అడిగారు. చచ్చిపోతారు అని జవాబు చెప్పారు. గాలిలేని ప్రదేశంలో ఉంచితే ఏమవుతారని [illegible] చెప్పారు. ఒక పరిపక్వ దశకు వచ్చిన యోగిని [illegible] చేసుకోండి. అతడు చావడానికి వీలులేదు. అది మన [illegible] చరిత్ర ఉదాహరణగా ఉన్నది. అందుచేత కనీసం యీ విషయంలో డబ్బు ఖర్చుపెట్టుకుని బాధపడి కాలాన్ని వ్యర్థం చేసుకుని, ఆయువు క్షీణింప చేసుకుని విద్యా విధానం యీ రకంగా తయారైన పద్ధతి లేకుండా కనీసం ఆ చదువు కొంత వరకైనా ఆధ్యాత్మిక విద్యమీదికి పోవడానికి అవకాశం ఉంటుంది. పూర్వకాలంలో చదువుకున్న అవకాశం ఏమిటంటే పూర్వకాలంలో ఆ సాంప్రదాయంలో ఆ సిద్ధాంతాల మీద చదువుకున్న చదువులో విద్యార్థి మాతృదేవో భవ పితృదేవో భవ అని నేర్చుకుంటాడు. ఈనాడు హైస్కూలు విద్యలో ప్రవేశించేసరికి యీ తల్లి వంటపుట్టి, యీ తండ్రి పాలికాపు అని తయారవుతాడు ఈ రకమైన దుర్గతి యీనాడు వస్తుంది. అందుచేత యీ దౌర్భాగ్య పరిస్థితి పోవాలంటే విద్యావిధానం అధ్యాత్మికపరంగా ఉండి [illegible] జీవితంలో అలవరచుకొనేటటువంటి మార్గాలు అన్వేషిస్తూ విద్యా విధానం [illegible] ఇప్పుడున్న విద్యావిధానంలోని పొరపాట్లుకూడా కొంతవరకు

( Mr. Deputy Speaker in the Chair )

తమ దృష్టికి తెస్తున్నాను ఫిజికల్ ట్రెయినింగు సీట్సు గురించి కొంతమంది మిత్రులు చెప్పారు. దీనిలో మొత్తంమీద అసలు విధానం గురించి నాకు వివాదం ఉంది కాబట్టి, అయినా ఆ విధానాన్ని ప్రభుత్వం అమలు జరుదు. అంగీకరించదు కాబట్టి ఉన్నదానిలో కొన్నిమార్పులు తీసుకురావాలని వారిదృష్టిలోకి తీసుకువస్తున్నాను. Physical Training seats జిల్లా జిల్లా వారీగా విభజించి పెట్టడము సముచితమని మనవిచేస్తున్నాను రాజకీయ బాధితుల బిడ్డలకు technical schools లో ప్రతిజిల్లాలో

1, 2 seats అయినా కేటాయించడము మంచిది Spiritual education ను introduce చేయాలి ఆధ్యాత్మిక విద్యా ప్రతి స్కూలులో ఒక subject గా వుండేటట్లు, కనీసము చిన్నతరగతులలో అయినా పెట్టడము అవసరమని మనవిచేస్తున్నాను విద్యా విధానములోవున్న అసభ్యత అవినీతి, అవిధేయత, అరాచక, అక్రమ పరిస్థితులు తొలగిపోవడానికి ప్రభుత్వము తగిన చర్యలు తీసుకొనడము అవసరమని మనవిచేస్తున్నాను ఇక డిగ్రీలు సంపాదించుకొనడములో black market జరుగుతున్నది అంటే చాల బాధాకరముగావుంది. కనీసము దాన్ని అయినా అరికట్టకపోతే విద్యాస్థాయి చాల వరకు deteriorate అయిపోతుందని మనవిచేస్తున్నాను బజారుకువెళ్లి కొనుక్కొనే మాదిరిగా తయారవుతుంది. ప్రభుత్వము దీనిని గురించి జాగ్రత్త అయిన చర్యలు తీసుకోవాలి కుటీర పరిశ్రమల స్థాయిని పెంచాలని ఒక ప్రశ్నకు సమాధానము మంత్రిగారు చెబుతూవుండగా విన్నాను సముచితముగాను సమయోచితముగాను శలవిచ్చారు సంతోషము. కుటీర పరిశ్రమలు అని ఈనాడు విద్యా విధానములో ఏదో allot చేసి ఖర్చు అవడముకోసము నామకః పెట్టారుగాని దానివల్ల ప్రయోజనము ఎవరికి కన్పించలేదు కుటీర పరిశ్రమలలో వారంతట వారు బ్రతికేదానికి అవకాశము కల్గించే స్థాయిని ఏర్పాటుచేయాలి Abolition of District Selection Cammittees ఇది పెద్ద nuisance గా వుంటనుకొంటాను ఈ selection committees ఎందుకు పెట్టారో తెలియదు ప్రభుత్వం recognise చేసిన institute లో certificate తీసుకొన్న తరువాత ఉద్యోగానికి అర్హుడు అని నిర్ణయము అయిన తరువాత మధ్యన మరల liaison officer లా ఈ selection committees తయారైనవి ఉద్యోగము సంపాదించుకోవాలంటే ఎన్ని దేవుళ్లకు మొక్కాలో చెప్పలేము. Training school నుంచి certificate తీసుకొన్న దగ్గరనుంచి కాలేజీలలో డిగ్రీలు పుచ్చుకొని బయలుదేరినప్పటి నుంచి ఎంతమందిని ఆశ్రయించాలో—ఎంత మందికి మొక్కాలో, ఎన్ని కమిటీల ముందు appear అవాలో ఎంత fees కట్టాలో చెప్పవలసిన పనిలేదు ఇవన్నీ ఎందుకు వచ్చినవో అర్థము కాలేదు Selection Committees చేస్తున్న అవకతవకలు, అరాచకాలు చాల వున్నవి. ఈ సెలక్షన్ కమిటీలు పెట్టి ప్రతి సవత్సరము వేలమందిని సెలక్టు చేయడము, రు 5/-లు జమకట్టుకొనడము మళ్లీ సంవత్సరం మరల అప్లికేషన్లు పిలవడము జరుగుతున్నది ఆఖరుకు ఉద్యోగము లేకుండా పోతున్నది ఉద్యోగము లేకపోతే అట్టే పోయింది, తిరిగి ఇంటికి పోవడానికి ఖర్చులైన వుంచుతారేమో అంటే రు. 5/-లు జమ కట్టుకొంటారు. అందువల్ల ఈ సెలక్షన్ కమిటీలు అనవసరము. వీటిని తీసివేయాలని మనవిచేస్తున్నాను. క్రమశిక్షణ పూర్తిగా పోతున్నది. పొదుపు పొదుపు అని పొలికేకలు వేయడమువల్ల ప్రయోజనములేదు. , Practical గా జరిగే వ్యవహారాన్ని ఊహించుకొనడము చాల అవసరము D P. I, Director of Higher Education Director of Technical Education, Director of Libraries ఇంతమంది పై రేకర్సు ఎందుకు కావలసివచ్చినదో అర్థము కావడము లేదు. ఇవన్నీ కలిపి ఒకే ఆఫీసులో వుంచడము సముచితమనుకొంటాను ఉద్యోగుల స్థాయి పెంచడము ఒక కార్యక్రమము అయినది. వారికి అవసరము వచ్చినదేమో తెలియదు. ఎన్నికల ముందు foundation stones వేసినట్లు posts announce చేయడము, తరువాత అప్లికేషన్లు పిలవడము, ఎన్నికలు అయిన తరువాత చూస్తామని చెప్పడము, దానికోసము

ఇక్కడ కార్యక్రమము పెట్టిన తరువాత వెనుకకు రావడానికి బాధగావుండి ఇవన్నీ చేస్తున్నారేమో అనిపిస్తున్నది. విపరీతముగా posts announce చేయడము, ఎవరికి ఏ రకమైన లాభము లేకుండా పోవడము జరుగుతున్నది. అందువల్ల విద్యా విధానములో కట్టుబాటు చేకోడానికి ప్రయత్నము చేస్తే దేశము బాగుపడడానికి అవకాశము వస్తుంది. ఇప్పటికే చాల తప్పు పనులు చేశాము. 20 సంవత్సరాల స్వాతంత్ర్యానంతరముకూడ దేశాన్ని బాగుచేసుకొనే మార్గాలను అనుసరించకుండా దేశాన్ని ఏ విధంగా అధోగతిలో పెట్టాలో ఆ రకమైన అధోగతిలో ఈ విద్యా విధానమువల్ల తీసుకునివచ్చి పెట్టడము జరుగుతున్నది ఇప్పుడైనా మేల్కొని విద్యా విధానములోని వక్రమార్గాలను త్రోసిపుచ్చి దేశపురోభివృద్ధికి ప్రభుత్వము తోడ్పడుతుందని ఆశిస్తూ శలవు తీసుకొంటున్నాను

Mrs M Godfrey (Nominated Anglo-Indian):— Mr Speaker, Sir, before I begin, I would like to answer Mr Owasi's statement Mr. Owasi said that the English medium schools are taking donations from the parents for admission of their children I would like to mention here that most of the English medium schools are not getting any grants from anywhere and even forced to take the children. I have begged the sisters and brothers to take some children and they said that their classes are over-crowded. When these people come with higher recommendations and beg of them, I do not think, how the Principals of Schools are going to extend their accommodation or manage with their schools, if they do not take donations from the parents Besides that, I can tell you very plainly that the Principals of these Schools do not go begging for donations It is the parents who come and beg them to take their children in I have been receiving so many people who come to me begging 'I will give Rs 100, please get my child admitted in so and so school and I am prepared to give Rs 200 or 500, please get my child admitted in so and so School etc ' It is not that the Principals of the Schools begging for donations, it is the parents who beg for admission and prepared to give the donations. Because they know that their children get good education They know that if they give Rs 200 or so their children are cared for 12 years They know that their children will get good education in these English medium schools I have told so many parents who come to me for admission to their children that there are so many Government Schools and other Schools and why do not they admit in that Schools and yet the people are begging me to get their children admitted in the English medium Schools I would like to say to Mr Owasi that it is not the fault of the Principals of the administration in taking the donations, it is the fault of the people who come and beg and give donations for admission of their children It is in the interest of the children that they take donations and their children will be well-housed and cared I am sure that the parents know that their children will be well-housed and cared without any inconvenience It is only for the comforts of our children these donations are taken by the Principals I can assure you that the education, the children are getting in these English medium Schools are much better than the education they get in any other School. It is for this reason, everybody admits in the English medium

Schools and are over-crowded I have visited several Schools and I have looked into their registers and the strength was from 60 to 70 The Brothers and Sisters were telling me "how do you expect a teacher to control so many pupils" Every time children come with recommendations either from the Minister or from the Director of Public Instruction or from some higher officials and these Principals of Schools naturally cannot refuse them So, I would like to say Mr Owasi to be present here and to take back his statement that the English Medium Schools are demanding for donations and taking from the parents It is not the Schools demanding the donations it is the parents who are begging them to take the donations

Smt J Eswari Bai —That is not begging That is requesting For their children, they are going out of way and requesting; they are not begging She has to withdraw the word begging

Mr Deputy Speaker :—What she says is that the parents come and request and request may not be taken as begging.

Mrs M Godfrey .—Anyway requesting.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య :— వీరు పోయి try చేయకపోతే వారెందుకు తీసుకొంటారు ? వారు కరెక్టు పదం వాడారనే నా అభిప్రాయం.

మిస్టర్ డిప్యూటీ స్పీకర్ .— ఫరవాలేదులెండి

Mrs M Godfrey.-Everyday they come to my door requesting me to get their children admitted and I know so many cases that brothers and sisters have refused admissions and they are still awaiting for the chance. Perhaps, they put a limit to the donations that they are taking. But as they are not getting any grant from anywhere, in the interests of our children, as the children have to be housed in a better condition, with good furniture and good teaching, I think they should allow these donations to be taken atleast for the sake of our children.

While agreeing to the Demand moved by the hon Minister for Education, I would like to give a b, c of my suggestions with regard to teaching and administration of the department in general. Let me begin with 'a'

"a" First, the school should be *attractive* Every child would like to have an attractive school The school should be a place where the child would long to go every day Most of our schools are in very dingy, dusty and dirty lanes I suggest that the schools should be situated in good places where the child would long to go without being forced to go there.

'b' : *Books and black-boards* The teachers should make use of the books and black-boards It is not only by telling and by teaching, it is also by seeing what is written on the black-board that a child can understand much better. I hope the theachers will make more and more use of black-boards As regards the books of children it is the duty of the teacher to see that the books of children are kept very neat, clean and tidy so that whoever looks at them gets very

good impression of the work done by the child I have noticed books of some children which are torn out The teachers should look to these details so that the children may also try to become very good citizens

'c' stands for correction The teachers must correct every article of work or every item of work that is done by the child This is very essential in the interest of the child The Child should not know that the teacher is not correcting his work The teachers should correct the work and punish the child for the mistakes. Besides, the character of the teacher should be such that the child must think that the teacher standing before him is less than a being sent down from the Heaven above The teachers should have that kind of character and it is this, I think, which would enable our children to come to our expectations The teachers's character will reflect upon the child and his character which is in a formative stage.

'd'. for discipline It is because of lack of discipline, I think, that our schools and colleges are turning out children so irresponsible and boisterous, we should not hear of strikes in colleges and schools if discipline is enforced and observed well. The child should be allowed to express himself freely The teacher should try to clear the doubts of the child Discipline can be enforced not by using sticks or making the child stand in one corner of the class or sending him out of the class-room; there are other ways of enforcing discipline.

'e': stands for expression. The child should be allowed to express himself freely and then only he will feel at home in the class-room. The child should feel that the class-room is exactly his home.

'f': stands for freedom of expression : The child should express himself or herself freely

'g' stands for good name of the school. This is very important Our children should be taught that a good name of the school is everything to them. They should be able to love their school, they should not love anything else more than their school, in which they are studying. They should not run down the school where they are studying.

'h'. stands for honesty Every child must be taught from the early s ages that he should be honest in his dealings with others. This will have a very good effect on him later

'i' stands for intelligence. The teacher must be capable of judging the intelligence of the child and improving any deficiency in the child, there is no use saying that the child is a dunce, or this child or that child has some sort of intelligence. The teacher should pay special attention to this so that the child will bring out his best qualities.

'j' stands for *justice* The teacher should be careful in the class-room Every child should be treated impartially and as every other child This spirit of justice should be shown by the teacher so that the children will feel that the teacher is impartial and there are no bickerings or feelings of injustice,

'k' stands for *kindness* A child must be taught that kindness begins at home, class-room is his home, the child should be taught to be kind and generous towards the teacher and their fellow-pupils This will greatly help them when they come out of the school. They must be kind to one another.

'l' for *lessons* The teacher should be careful in allotting lessons to the children I have noticed in some schools where teachers do not give lessons to be studied at home They think that what is said in the class is sufficient It is necessary for the child to apply his mind to what he has learnt in the class-room

'm' stands for *marks* The teacher must give marks to the child. This is the method by which the teacher comes to know the quality of work done by the child This is also necessary for the child to improve his standard.

'n' stands for *notes* The teachers must give notes to the child. If the child does not take attention to what is written in the book, it may be difficult for him to understand. And these notes should very carefully be corrected by the teacher so that the child may in turn correct himself.

'o' for *order* and disicpline A child should be taught that he should be orderly and disciplined. It is not difficult to be clean A child may not have so many pairs of uniform Yet the teacher should see that the child comes tidy It is the duty of the child to come to school in an orderly manner

'p' *Punishment* is absolutely necessary in the class-room.

'q' stands for *quality*. the child should be made to observe quality in every item of work done by him.

**Mr. Deputy Speaker** :—Sri K Buchirayudu

శ్రీ కె. బుచ్చిరాయుడు:—అధ్యక్షా. బాహ్యశరీరానికి ఆహారము ఎంత అవసరమో, మానవుడు వికసించాలంటే విద్య అంతఅవసరం విద్యలేని మానవుడు ఎంతడబ్బుకలిగి ఉన్నప్పటికిని వికసించలేడు విద్యలేనివానిని వింతపశువుగా మనం చెప్పుకొంటూ ఉంటాము విద్య చాలా అవసరం స్వాతంత్ర్యంవచ్చి 20 సంవత్సరాలు అయినప్పటికిని ఈ విద్యారంగం చాలా వెనుకబడి ఉన్నది. మానవ వికాసానికి విద్య అవసరమనే దృష్టితో దీనికి తగిన ప్రోత్సాహం లభించలేదు ఇంకా ఎప్పుడో బ్రిటిష్‌వారు ప్రవేశపెటిన విధానాలనే మనం అనుసరిస్తున్నాము ఆ విధానాన్ని మార్పుచేయాలని మనవి చేస్తున్నాను. ఏ పాఠశాలలో, యే కాలేజీలో, ఏ యూనివర్సిటీలో చూచినా క్రమశిక్షణ అనేది విద్యార్థులలో కనుపించడంలేదు ఆ మాటే పదేపదే మనం వింటున్నాం. చదువుకునే విద్యార్థులలో — ఆ చదువుమీద నమ్మకం లేకపోవడమే కారణం జీవితానికి ఈ చదువు ఉపయోగపడడం లేదు. చదువులు అనేది పెండ్లి కోసం, కట్నాలకోసం సాగుతోంది. విద్యార్థులలో క్రమశిక్షణ ఎక్కడా లేదు. ఈ విద్యా విధానం పూర్తిగా విఫలం అయిపోయింది. దీనికి బాధ్యత ప్రభుత్వానిదే. 20 సంవత్సరాలు చదువుకుంటే దాని సారాంశము ఏమిటో తెలియకుండా ఉంటోంది,

చదువు అనేది భావిజీవితానికి ఉపయోగపడేటట్లు ఉండాలి పొలంమీద మనం పెట్టుబడి పెడితే ఫలసాయం వస్తుందని ఆశిస్తాము. అలాగే విద్యతోకూడ సత్ఫలితాలు వస్తాయని ఆశిస్తాము కాని ఈ నాడు అటువంటి ఫలితాలు రావడంలేదు. ఏ కలెక్టరు ఆఫీసులేక తహశీల్ ఆఫీసులో గుమాస్తాగా పోవడానికి ఉపయోగిస్తున్నాయి ఈ చదువులు మానవ వికాసాభివృద్ధికి తోడ్పడేదిగా మాత్రం, ఈ విద్యలేదు పదిమందికి జీవితమార్గాన్ని చూపించగలిగిన పద్ధతిమాత్రం ప్రస్తుత విద్యావిధానంలో లేదు. కేవలం ఉద్యోగాలు చేయుటకే ఉపయోగపడుతోంది. మనకు స్వాతంత్ర్యం వచ్చిన తరువాత చూస్తే నిముషనిముషానికి ఈ విద్యావిధానాన్ని మారుస్తున్నారు. అందువల్లనే విద్యార్థులతో క్రమశిక్షణ లేకుండా ఉంది. సంవత్సరానికి ఒక G. O. ప్యాసు చేస్తున్నారు. 70 మందికి పిల్లలు మించకపోతే ఒక సెక్షన్ పెట్టమన్నారు. ఒకే ఉపాధ్యాయుడు 70 మందికి చదువుచెప్పడం అంటే, సాధ్యమయ్యే విషయమేనా? అది క్లాసు అవుతుందా? లేక సంతబజారు అవుతుందా? ఏ విద్యార్థి ఎవరో, ఉపాధ్యాయుడు తెలుసుకోనక్కరలేదా? విద్యార్థికి, ఉపాధ్యాయునికి అవి నాభావ సంబంధము ఉండాలి. ఉన్నప్పుడే విద్య వస్తుంది. జిల్లాపరిషత్తు, పంచాయతీ స్కూళ్ళకంటె, పబ్లిక్ స్కూల్సుకు, కాన్వెంటు స్కూళ్ళకు విద్యార్థులు ఎందుకు ఎగబడుతున్నారు? అక్కడ ఎందుకు మంచి ఫలితాలు వస్తున్నాయి? ఆ స్కూళ్లలో తక్కువమందితో ఓపికను పెట్టి శ్రద్ధగా చెప్పడంవలననే మంచిఫలితాలు వస్తున్నాయి. అప్పుడే విద్యార్థులలో చదువుకోవాలనే ఆకాంక్ష పెరుగుతుంది. రోజూ స్కూళ్ళకు పోతూండడమే విద్యావిధానమా? పంచాయతీ సమితులలోని బండ్లదొడ్లలాగ పాఠశాలలను తయారుచేయకండని, మనవిచేస్తున్నాను. మీరు దీనిని సరిచేయకపోతే, మీరు ఖర్చుపెట్టే కోట్లు, లక్షలు వృథాఅవుతాయి. పిల్లలకు సీట్లు దొరకక తల్లి దండ్రులుపడే బాధ చేప్పనక్కరల్లేదు. ఏ విధంగా చూచినప్పటికి, ఈ విద్యావిధానం పూర్తిగా విఫలమైనదని మనవిచేస్తున్నాను.

అధ్యక్షా ఈ రోజున నాలుగు ఇంగ్లీషు మాటలు మాట్లాడితే, అతనే చదువుకొన్నవాడుగా చెలామణి అవుతున్నాడు అది చాలా పొరబాటు. విద్య అనేది మానసిక వికాసానికి తోడ్పడాలి. అప్పుడే అది సార్థకం అవుతుంది మూడు భాషలు నేర్పుతున్నారు. ప్రాంతీయ భాషలకు తగు ప్రోత్సాహం యివ్వడంలేదు. ఎప్పుడైతే దేశం దాస్యవిముక్తి చెందిందో అప్పటినుంచే దేశభాషలకు ప్రాధాన్యం యివ్వాలి. అలా యిచ్చినప్పుడే వికాసవంతులు అవుతారు. అందుచేత ప్రాంతీయ భాషలలోనే విద్యాబోధన జరగాలని మనవిచేస్తున్నాను.

ఇక కాలేజీలలోగాని, పాఠశాలలోగాని cultural activities సరిగా ఉండడం లేదు. దానివల్ల culture కు నిజంగా నష్టంవస్తున్నది. మేము రాజమండ్రి Arts College లో చదువుకొన్నప్పుడు చక్కటి cultural activities ఉండేవి. ఆ కాలేజీలో చదువుకొన్నవారు ఎంతో చరిత్ర కలిగినవారు ఉన్నారు అటువంటి కాలేజీలో నేడు Morning session, Evening session పెట్టి ఒక ట్యుటోరియల్ కాలేజీలాగ తయారుచేశారు. చదువు చక్కగా సాగవలసినదే. చదువుతోపాటు ఆటపాటలుకూడ ఉండాలి. అప్పుడే విద్యార్థి పూర్తి వికాసాన్ని పొందకలుగుతాడు.

Morning session, Evening session పెట్టినట్లయితే morning చెప్పిన ఉపాధ్యాయుడే evening కూడ వచ్చి ఎట్లా పాఠాలు చెప్పి justice చేయకలుగుతాడు? వినోదం ఉన్నప్పుడే విజ్ఞానానికి తావు వస్తుంది అది లేనప్పుడు విద్యార్థి విజ్ఞానవంతుడు కాలేడు కావలసివస్తే ఇంకో రెండుమూడు కాలేజీలు ఎక్కువగా పెట్టండి అంతేకాని కాలేజీలలో shift system పెట్టి, దానిని ఫ్యాక్టరీలుగా తయారుచేయకండి అలా చేస్తే ప్రజాస్వామం failure అయిపోతుంది. మన విద్యావిధానం సరిగా లేనందుననే, అధికారపక్షం తిరిగి అధికారంలోనికి రావడం తటస్థిస్తున్నది ప్రజాస్వామ్యం సరిగా నడవాలంటే విద్యకు ప్రాధాన్యం యిచ్చి దీనిని తగు విధంగా, దేశ పరిస్థితులకు అనుగుణంగా చక్కజేయాలని మనవిజేస్తూ, ఈ అవకాశం యిచ్చిన తమకు ధన్యవాదములు.

The House then adjourned till Half-past-Eight of the clock on Saturday, the 15th July, 1967

## ఉన్నత విద్య

ప్రణాళికేతర బడ్జెటు రాష్ట్ర విద్యాపీఠం, రాష్ట్రీ విద్య, వృత్తి దర్శక సంస్థ, మూల్యీకరణ యూనిటు, విజ్ఞానశాస్త్ర విద్యా యూనిటు—ఈ నాలుగు ప్రభుత్వ సంస్థల నిర్వహణను 1966-67 నుండి ప్రణాళికేతర బడ్జెటు క్రింద రాష్ట్రప్రభుత్వము స్వాధీనం చేసుకున్నది. మూడవ ప్రణాళిక అంతం అయ్యేవరకు యావత్తు వ్యయాన్ని కేంద్ర ప్రభుత్వం భరిస్తూ వుండేది.

రాష్ట్ర ప్రభుత్వ ఆర్థిక పరిస్థితి క్లిష్టంగా వున్నందువల్ల ఖర్చుపద్దులన్నిటిపై 10 శాతం ప్రయాణభత్యం విషయంలో 20 శాతం) కోతవిధించబడింది. 10 శాతం పొదుపు చేయగలిగేటట్లుగా ఈ శాఖ అన్ని పద్దులవ్యయాన్ని హేతుబద్ధం చేస్తున్నది.

పౌర గ్రంథాలయాల శాఖ : పౌర గ్రంథాలయాల శాఖను 30-1-1967 నుండి ప్రత్యేక సంచాలకుని నియంత్రణలో ఉంచడం జరిగింది ఆ తేదీవరకు ఉన్నత విద్యాశాఖ సంచాలకుడు పౌర గ్రంథాలయాల సంచాలకుడుగా కూడా వుండేవారు.

## విద్యాశాఖ డిమాండు (నెం. XVII). 1967_68

డిమాండు నెం XVII - ఆంధ్రప్రదేశ శాసనసభలో XVII నంబరు విద్యాశాఖ డిమాండును ప్రతిపాదిస్తూ విద్యామంత్రిగారుచేసిన ప్రసంగము.

సభాపతి మహాశయా,

విద్యాశాఖ క్రింద 1967-68 సంవత్సరానికి బడ్జెటు డిమాండును సమర్పిస్తున్నాను.

విద్యాశాఖకు సంబంధించిన మొత్తం డిమాండు రూ 34,06,26,000 లు ఈ మొత్తంలో నాలుగవ ప్రణాళికా పథకాలకోసం రూ. 2,83,20,500 లు చేరి వున్నాయి ఉన్నతవిద్య సాధారణ విద్య, పౌర గ్రంథాలయాలు, ఎన్. సి. సి. సాంకేతిక విద్యాశాఖల ఖర్చు దీనిక్రింగికి వస్తుంది.

విశ్వవిద్యాలయ గ్రాంట్ల సంఘం వేతనపు స్కేళ్లు 1-4-1966 నుండి సాధారణ విద్యా (ప్రాచ్య విద్యాకళాశాలలతో సహా) ఉపాధ్యాయ శిక్షణకు సంబంధించిన అనుబంధ కళాశాలలన్నిటిలోను విశ్వవిద్యాలయ గ్రాంట్ల సంఘంయొక్క వేతనపు స్కేళ్ళను అమలు పర్చడానికి ప్రభుత్వం మంజూరు నిచ్చింది.

ప్రణాళికలో పరిణామాలు : 1966-67 లో అంటే నాలుగవ ప్రణాళిక మొదటి సంవత్సరంలో ఈ శాఖ చేపట్టిన పథకాలన్నిటిని కొనసాగించే నిమిత్తం 1967-68 ప్రణాళికలో కేటాయింపు చేయబడింది. 1967-68 లో ఈ క్రింది క్రొత్త పథకాలకోసం కేటాయింపు చేయడం జరిగింది.

1. 1966-67 లో క్రొత్తగా ప్రారంభించిన కళాశాలలన్నిటిలో తదుపరి ఉన్నత తరగతులు అంటే మొదటి సంవత్సరపు డిగ్రీ తరగితులను ప్రారంభించడం. (రూ. 10 లక్షలు).

2 మూడవ ప్రణాళిక చివరి రెండు సంవత్సరాలలో ప్రారంభించిన కళాశాలలలో సందర్భానుసారం రెండవ సంవత్సరపు డిగ్రీ తరగతులనుగాని మూడవ

సంవత్సరపు డిగ్రీ తరగతులనుగాని ప్రారంభించేందుకు కేటాయింపు చేయబడింది ఇప్పుడున్న సైన్సు హ్యూమానిటీస్ కళాశాలలలో చేర్చుకొనే అభ్యర్థుల సంఖ్యను పెంచడానికి కళాశాలలలో ప్రస్తుతం తక్కువగా వున్న పరికరాలను, సిబ్బందిని అదనంగా సమకూర్చడానికికూడా కేటాయింపు చేయబడింది (రూ 10 లక్షలు).

గుంటూరు, అనంతపురం, వరంగల్లులలో క్రొత్త విశ్వవిద్యాలయ కేంద్రాలు స్థాపించే నిమిత్తం రూ. 1 లక్ష నామమాత్రంగా కేటాయించడం జరిగింది.

రాష్ట్రంలో ప్రస్తుతంవున్న 10 ఉపాధ్యాయ శిక్షణ కళాశాలలలోను ఎనిమిదింటిలో బి యిడి.కి చేర్చుకొనే అభ్యర్థుల సంఖ్యను ఒక్కొక్క కళాశాలలో 200 కు ఇదివరకే పెంచడం జరిగింది. 1967–68 లో మిగతా రెండు కళాశాలల్లో (గుంటూరులోని స్త్రీల కళాశాల, సికింద్రాబాదులోని స్త్రీల కళాశాల) చేర్చుకొనే అభ్యర్థుల సంఖ్యను ఒక్కొక్క కళాశాలలో 200 కు పెంచాలని సంకల్పించబడింది

సాధారణ విద్యాకళాశాలల్లో చేర్చుకోబడుతున్న అభ్యర్థుల సంఖ్య పెరుగుతున్న సందర్భంగా ఏన్. సి. సి. కార్యక్రమాల ( సీనియర్ డివిజను ) క్రింద రు 2.00 లక్షలు కేటాయించబడింది.

1967-68 పరిమిత వ్యయం దృష్ట్యా క్రొత్త కళాశాలలు స్థాపించడంకోసం ఎట్టి కేటాయింపు చేయబడలేదు అయినప్పటికి సహాయక గ్రాంటు ఇవ్వకుండా ఈ క్రింది చోట్లలో ప్రయివేటు అనుబంధ కళాశాలలు ప్రారంభించడానికి అనుమతి ఇవ్వబడింది.

1. మార్కాపురం (పురుషుల కళాశాల)
2. జోగిపేట ,,
3. రాజమండ్రి (స్త్రీల కళాశాల)
4. నర్సాపూరు ,,
5. గుంటూరు ఏ పి. కళాశాలలో సాయంత్రపు తరగతులు
6. మహబూబునగరు ఆర్ట్సు, సైన్సు కళాశాలలో సాయంత్రపు తరగతులు.
7. హైదరాబాదులోని ఆంధ్ర మహిళా సభ స్త్రీల సాయం కళాశాల.

పాఠశాల విద్య :—పాఠశాల తాలూకు సాధారణ విద్యా పథకాల కోసం 1967–68 ప్రణాళికా వినియోగం రు. 170 41 లక్షలు. 1966-67 సవరించిన అంచనా రు. 155.05 లక్షలు.

1966–67 లో సాధించిన అభ్యుదయం.—1966–67 లో అమలు పరచిన పథకం ముఖ్యాంశాలు ఈ క్రింద ఇవ్వబడినాయి.

పిల్లల సగటు హాజరుమబట్టి అదనంగా ఉపాధ్యాయుల నియామకం అవసరమనిపించే చోట్ల ప్రాథమిక పాఠశాలల్లో 1966–67 లో రాష్ట్ర ప్రభుత్వ వనరులను దృష్టిలో వుంచుకొని 500 మంది ఉపాధ్యాయులను మాత్రమే అదనంగా నియమించడం జరిగింది. 7 వ తరగతి ప్రారంభించబడిన అప్పర్ ప్రాథమిక పాఠశాలలలో శిక్షణ

పొందిన గ్రాడ్యుయేటు ప్రధానోపాధ్యాయులను దశలవారీ కార్యక్రమం క్రింద సమకూర్చడం జరుగుతూ వచ్చింది. 1966-67 లో 600 మంది గ్రాడ్యుయేటు ఉపాధ్యాయులు నియమించ బడ్డారు వీరికి తోడు పండిట్లతో సహా 1510 మంది సెకండరీ గ్రేడు ఉపాధ్యాయులు నియమించ బడ్డారు. ప్రాథమిక పాఠశాలల్లో 50,000 మంది పిల్లలను, 6, 7 తరగతులలో 40,000 మంది పిల్లలను అదనంగా చేర్చుకోవాలని పెట్టుకొన్న లక్ష్యాలు కూడా సాధించినట్లు అంచనా వేయబడింది.

పిల్లల సంఖ్యను పెంచడం కంటె విద్యా ప్రమాణాలు అభివృద్ధి పర్చే అంశానికి ప్రాధాన్యం ఇవ్వబడుతున్నది అయితే ప్రణాళికా వ్యయాన్ని దృష్టిలో వుంచుకొని, పాఠశాలలు ఎక్కువగా తెరువాలనే న్యాయమైన, తప్పనిసరైన కోర్కెలను కూడా నెరవేర్చడం జరుగుతున్నది. దశలవారీ కార్యక్రమంలో ప్రాథమిక పాఠశాలలకు, అప్పర్ ప్రాథమిక పాఠశాలలకు సైన్సు పరికరాలు సరఫరా చేసే నిమిత్తం (ప్రతి ప్రాథమిక పాఠశాలకు రు. 100 లు ప్రతి అప్పర్ ప్రాథమిక పాఠశాలకు రు. 500 ల చొప్పున) స్థానిక సంస్థల మరియు ప్రయివేటు యాజమాన్యాలకు గ్రాంట్లు ఇవ్వడానికిగాను రు 9 00 లక్షల మొత్తం జిల్లా విద్యాశాఖాధికార్ల స్వాధీనంలో ఉంచబడింది

ఎలిమెంటరీ పాఠశాలలో ఇంగ్లీషు బోధనా ప్రమాణాన్ని అభివృద్ధి పరచడానికి గాను విశాఖపట్నం, నెల్లూరు, అనంతపురం, వరంగల్లు, మహబూబునగరులలో 5 ఇంగ్లీషు బోధనా ప్రచార కేంద్రాలు అదనంగా ప్రారంభించబడ్డాయి. ఎలిమెంటరీ పాఠశాలల్లో బోధనా ప్రమాణాన్ని పెంచే నిమిత్తం ఎలిమెంటరీ పాఠశాలల్లో పనిచేస్తున్న ఉపాధ్యాయులకు రాష్ట్ర విద్యా పీఠం శిక్షణ కోర్సులు కూడా ఏర్పాటు చేస్తూ వున్నది కొన్ని శిక్షణ పాఠశాలలకు పరికరాలు కొనుగోలు చేసేందుకు కూడా రు. 4 లక్షల మొత్తం ఆయా సంస్థల అధిపతుల స్వాధీనంలో వుంచడం కూడ జరిగింది.

సెకండరీ విద్యావిషయంలో అన్ని హంగులు గల, స్వతంత్ర ప్రతిపత్తిగల 26 క్రొత్త ఉన్నత పాఠశాలలు ప్రారంభించేందుకు అనుమతి ఇవ్వబడింది. వీటికి తోడు క్రొత్త 8వ తరగతి, పాత 9వ తరగతి తెరవడంద్వారా 92 అప్పర్ ప్రాథమిక పాఠశాలలను, 211 మాధ్యమిక పాఠశాలలను ఉన్నత పాఠశాలల స్థాయికి [illegible] అనుమతి ఇవ్వబడింది. అవసరమైన చోట్లలో 10, 11 తరగతులు తెరవడానికి కూడా అనుమతి ఇవ్వబడింది, 1966-67 లో దశలవారీ కార్యక్రమం క్రింద తెలంగాణా ప్రాంతంలోని సెకండరీ పాఠశాలల్లో ఆంధ్రప్రదేశ్ విద్యా నియమావళి ననుసరించి అదనపు సిబ్బందికూడా సమకూర్చబడింది. ఈ కార్యం నిమిత్తం తెలంగాణా ప్రాంతంలోని జిల్లాపరిషత్తులకు గ్రాంట్లు విడుదల చేయడానికిగాను రూ. 10 లక్షలు జిల్లా విద్యా శాఖాధికార్ల స్వాధీనంలో వుంచబడింది.

సెకండరీ పాఠశాలలకు ప్రయోగశాల పరికరాలు సరఫరా చేయడానికి ప్రభుత్వ రంగంక్రింద 1964-65 లో తెరువబడిన హైయ్యర్ సెకండరీ పాఠశాలల్లోవి గ్రంథాలయాల్లో 25 మంది గ్రంథాలయాధికారులను నియమించడానికి కూడా ప్రభుత్వం రూ. 17.25 లక్షల మొత్తాన్ని మంజూరు చేసింది.

సెకండరీ పాఠశాలలకు ప్రయోగశాల, పరికరాలను సరఫరా చేసేందుకు 100 శాతం కేంద్ర సహాయంతో కేంద్ర ప్రతిపాదిత పథకం క్రింద భారతప్రభుత్వం రూ 14 63 లక్షల ఖర్చుకు మంజూరు ఇచ్చింది ఒక్కొక్క బ్లాకులో వంద కేంద్రాలను ప్రారంభించి 14 బ్లాకులలో 1966-67 లో వయోజన విద్యా వ్యాప్తి చేయడంకోసం ప్రభుత్వం రూ 3 50 లక్షలు మంజూరుచేసింది.

1967-68· —1967-68 సంవత్సరపు ప్రణాళికావ్యయం రూ. 170.41 లక్షలు ఇందులో జూనియరు డివిజను ఎన్ సి సి. విస్తరణకు రూ 2.75 లక్షలు రాష్ట్ర అభిలేఖాలయ సంచాలకునికి చెందిన పథకాలకు రూ 2 75 లక్షలు, భవనాల పథకాలకు రూ 19 36 లక్షలు చేరివున్నాయి వ్యయకర్తన చర్యల ఫలితంగా ఈ క్రింది మూడు పథకాలు మినహా 1967-68 లో ఎట్టి క్రొత్త పథకాలనుగాని చేపట్టే సంకల్పం లేదు. ఈ మూడు పథకాల అంచనా ఖర్చు రూ 29.06 లక్షలు

1 అసంపూర్ణ ఉన్నతపాఠశాలలలో తదుపరి ఉన్నత తరగతులను ప్రారంభించడం.

2. 1965-66 లో ఉన్నత పాఠశాలలుగా స్థాయి పెంచబడిన మాధ్యమిక పాఠశాలలకు 1967-68 లో సహాయం అందజేయడానికి అనుమతించడం.

3 13వ జాతీయ ఛాంపియన్‌షిప్పు క్రీడోత్సవాలను ఏర్పాటుచేయడం.

పాఠశాల విద్యకు సంబంధించి 1967-68 వార్షిక ప్రణాళిక కార్యక్రమం ముఖ్యాంశాలు ఈ క్రింద ఇవ్వబడ్డాయి.

## ఎలిమెంటరీ విద్య

(1) నిర్బంధ ప్రాథమిక విద్య —1967-68 లో సార్వజనిక ఉచిత, నిర్బంధ ప్రాథమిక విద్యా పథకంక్రింద, ఉపాధ్యాయ విద్యార్థి దామాషాను పెంచడం ద్వారా ప్రస్తుతం వున్న ఉపాధ్యాయులతోనే పాఠశాలలలో 6-11 సంవత్సరాలమధ్య వయస్సుగల 50,000 మంది పిల్లలను అదనంగా చేర్చుకోవాలన్న లక్ష్యాన్ని సాధించడానికి సంకల్పించబడింది.

(2) పాఠశాల అభివృద్ధి కార్యక్రమము —రాష్ట్రంలో ఎలిమెంటరీవిద్య బాగా వ్యాప్తిచెందినందువల్ల తద్వారా విద్యాసంస్థల సంఖ్య పెరిగినందువల్ల పాఠశాల అభివృద్ధి కార్యక్రమాన్ని అమలుపరచడం తప్పనిసరి అయింది. దానిని రాష్ట్రంలో 1965 ఆగష్టులో ముఖ్యమంత్రిగారు ప్రారంభించారు. సాధ్యమైనంత గరిష్ఠ పరిమితి మేరకు పాఠశాలలలో భౌతిక సదుపాయాలను పెంపొందింపజేసే విషయంలో వదాన్యుల హృదయపూర్వక సహకారం పొందడమే ఈ కార్యక్రమం ఉద్దేశం. ఆ ప్రకారంగా పాఠశాల అభివృద్ధి కార్యక్రమం అమలు జరుపబడుతున్నది. ఈ విషయంలో కొన్ని సమితులు సాధించిన విజయాలు చాల సంతృప్తికరగా ఉన్నాయి పోతే మిగతా సమితులలో ఈ పని ఇంకా మెరుగు కావలసివుంది. అభివృద్ధి చెందిన సమితులు సాధించిన సత్ఫలితాలు 1967—68 లో ఈ కార్యక్రమాన్ని మరుకుగా అమలు పరచడానికి సంబంధించి ఇతర సమితులను పురిగొల్పేందుకు వినియోగించబడతాయి.

వ్యయకర్తనచర్య దృష్ట్యా, అదనపు ఉపాధ్యాయులను నియమించకుండానే, ప్రాథమిక పాఠశాలలలో అదనంగా 50,000 మంది పిల్లలను, 6,7 తరగతులలో అదనంగా 40,000 మంది పిల్లలను చేర్చుకోవడానికి సంకల్పించబడింది అప్పరు ప్రాథమిక పాఠశాలలకు సైన్సు పరికరాలను సరఫరాచేసే నిమిత్తం కేంద్ర ప్రతిపాదిత పథకం క్రింద కేటాయింపు చేయబడింది. ఈ పథకాన్ని అమలుపరచే విషయమై భారత ప్రభుత్వం వారి ఆమోదం ఇంకా అందవలసి వున్నందువల్ల బడ్జెటులో రూ 100 ల నామమాత్రపు కేటాయింపు మాత్రమే చేయబడింది.

శిక్షణ —పొదుపు చర్యగా, 5 శిక్షణ విభాగాలు మూసివేయబడినాయి' 1966–67 లో మంజూరు చేయబడిన వివిధ శిక్షణ పథకాల నిర్వహణకోసం రూ. 12 71 లక్షలు సమకూర్చబడింది.

## సెకండరీ విద్య

1965–66 లో సహాయం లేకుండానే ప్రారంభించబడిన కొన్ని మాధ్యమిక పాఠశాలలకు 1966–68 లో సహాయం అందజేయడానికి సంకల్పించబడింది. ఇందుకుగాను రూ. 13 80 లక్షలు ఖర్చవుతుందని అంచనా వేయబడింది. అసంపూర్ణ ఉన్నత పాఠశాలల్లో తదుపరి ఉన్నత తరగతులను ప్రారంభించటానికి, 750 మంది ఉపాధ్యాయులను అదనంగా నియమించడానికి రూ 15.01 లక్షల మొత్తం కేటాయించబడింది.

నిర్మాణం జరుగుతూవున్న ప్రభుత్వ సెకండరీ హైయ్యర్ సెకండరీ, బహుళార్థ సాధక పాఠశాలల భవనాల కోసం ప్రణాళికలో 1967–68 సంవత్సరానికి కేటాయింపు జరిగింది నాల్గవ పంచవర్ష ప్రణాళికా కాలంలో ఈ పథకాలను పూర్తి చేసిన తర్వాతనే క్రొత్త పథకాలను చేపట్టాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఇది పూర్తయ్యే వరకు క్రొత్త పథకాలేవీ చేపట్టబడబోవు.

కేంద్ర ప్రతిపాదిత పథకాల క్రింద ప్రత్యేకాభివృద్ధి కార్యక్రమంగా సెకండరీ పాఠశాలలకు సైన్సు పరికరాలను కొనుగోలు చేయడంద్వారా సైన్సు ప్రయోగశాలలను అభివృద్ధి పరచడం కోసం, రూ 14 63 లక్షల మొత్తం కేటాయించబడింది.

విద్యాభివృద్ధి కార్యక్రమము :—కనీస విద్యాభివృద్ధి కార్యక్రమం, అభిమాన పాఠశాలల స్వీకరణ, విద్యాశాఖ సంచాలకుని కార్యాలయం నుంచి కేవలం విద్యా విషయాలకు సంబంధించిన సమాచారపత్రిక "ఇన్‌స్ట్రక్షన్సు" ప్రచురణ—ఇవి సంవత్సరంలో జరిగిన పనిని గురించి సమీక్ష జరిపేటప్పుడు గోచరమయ్యే గణనీయమైన విషయాలు. ఈ అభిప్రాయాలన్ని సీనియరు అధికార్లు, ఇనస్పెక్టర్లు, ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు కలసి సమిష్టిగా జరిపిన సమాలోచనల నుండి వెలువడ్డాయి అన్ని విద్యా సమస్యలలోను, ప్రక్రియలలోను ఉపాధ్యాయులు సంపూర్ణంగా పాల్గొనేటందుకు ప్రథమసోపానంగా ఈ పథకాలు ఉపకరిస్తాయి. విద్యాభివృద్ధి కార్యక్రమానికి దోహదంచేసే మూలభావాలను అటుతరువాత వెలువడ్డ తమ నివేదికలో విద్యాసంఘంవారు పూర్తిగా బలపరచారు అవి జాతీయ విద్యాపరిశోధన, శిక్షణ మండలి తాలూకు క్షేత్ర సర్వీసులశాఖ మెప్పుకూడ పొందాయి. దేశంలోని

పాఠశాలలలో ప్రయోగించి చూచిన పద్ధతులను విస్తరింపచేసే ఉద్దేశ్యంతో, ఈ పథకపు ఫలితాలను నిర్ణయించేటందుకు వీరు 1967 జనవరి లో ఒక గోష్ఠి ఏర్పాటు చేశారు.

## వయోజన విద్యాకార్యక్రమం

రాష్ట్రంలో ఎంపికచేసిన మూడు బ్లాకులల్లో అంటే తెలంగాణా లోని ఆచ్చంపేట, ఆంధ్రలోని పొదలకూరు, రాయలసీమలోని కొడిగినహళ్ళిలలో వయోజనవిద్యకు సంబంధించి మూడు పైలటు ప్రాజెక్టులను జయప్రదంగా నిర్వహించి, పూర్తిచేయడం జరిగింది దీనిద్వారా మనరాష్ట్రం, మహారాష్ట్రతో పాటు దేశపటంలో వయోజన విద్యకు సంబంధించి స్థానమేర్పరచుకొన్నది అట్టి ప్రాజెక్టును స్వచ్ఛంద ప్రాతిపదికపై జయప్రదంగా అమలుజరిపిన రాష్ట్రం మహారాష్ట్రం ఒక్కటే అని 1965 వరకు జాతీయ సమావేశాలలో పేర్కొనడం జరిగింది. ఈ ప్రాజెక్టుల ఫలితంగా ఆరువేలమంది స్త్రీ పురుషులను అక్షరాస్యులను చేయడం జరిగింది అక్షరాస్యత అనేది వ్రాతలోను, చదువులోను ప్రాథమిక పరిజ్ఞానం పొందడానికే పరిమితమైవుండే సాంప్రదాయక అభిప్రాయం ప్రకారం కాకుండా, యునెస్కోచే వివరించబడి సిఫార్సు చేయబడినటువంటి పని చేసుకోవడానికి, ఉద్యోగం సంపాదించుకోవడానికి వీలుండే అక్షరాస్యతను వీరు పొందుతూ వున్నారు ఇదికూడా వందలాది అనధికార్లు, అధికార్లు, ఉపాధ్యాయుల సమిష్టి కృషిఫలితంగానే సాధించబడింది.

అక్షరాస్యత ప్రాజెక్టు 1966–67 లో అదనంగా ఎంపిక చేయబడిన 14 బ్లాకులకు విస్తరింపచేయబడింది. ఈ పథకాన్ని 1967–68 లో కూడా కొనసాగించడానికి సంకల్పించబడింది.

## హిందీ ప్రచారం, అభివృద్ధి

హైదరాబాదు, సికిందరాబాదు జంటనగరాలలో కేంద్ర ప్రతిపాదిత పథకంక్రింద మూడు హిందీ మీడియం పాఠశాలలను 1967–68 లో ప్రారంభించడానికి ఉద్దేశించబడింది. సంచాలకుని కార్యాలయంలో ఒక హిందీ ఇన్‌స్పెక్టరు కార్యాలయాన్ని ఏర్పాటుచేసే పథకంకూడ ప్రతిపాదించబడింది ఈ రెండు పథకాలు కాక, 1967–68 లో హిందీ అభివృద్ధికి సంబంధించిన స్వచ్ఛంద సంస్థలకు సహాయం చేయాలనే మరొక పథకంకూడ ప్రతిపాదించబడింది ఈ పథకాలను అమలుపరచే విషయమై కేంద్ర ప్రభుత్వంవారి ఆమోదం ఇంకా అందవలసి ఉన్నందువల్ల బడ్జెటులో రు. 100 లు మాత్రమే నామమాత్రపు కేటాయింపుచేయబడింది. గణితశాస్త్రంలోను విజ్ఞానశాస్త్రంలోను తెలుగులో వైజ్ఞానిక, సాంకేతిక పదజాలాన్ని ప్రమాణీకరించే నిపుణుల సంఘం 28-10–1965 తేదినుండి రెండు సంవత్సరాల కాలంపాటు కొనసాగుతుంది.

## వ్యాయామ విద్య

కేంద్ర ప్రతిపాదిత పథకం క్రింద నేషనల్ ఫిట్‌నెస్‌కోర్ కార్యకలాపాలను పెంపొందించడానికి అవకాశం కల్పించబడింది.

పథకం అమలుకు భారత ప్రభుత్వ అంగీకారం యింకా రావలసి వున్నందున బడ్జెటులో రు 100 ల నామమాత్రపు కేటాయింపు చేయటం జరిగింది

హైదరాబాదులో జరుగనున్న 13 వ జాతీయ ఛాంపియన్‌షిప్పు క్రీడోత్సవాల కోసం రు 0-25 లక్షలు కేటాయించటంకూడ జరిగింది

విద్యా సంఘం

1966-67 మధ్యకాలంలో కొఠారి కమిషను నివేదిక ప్రచురణ మూలంగా కమిషను సూచించిన కొన్ని అతి ఉత్తేజకరమైన భావాలను చర్చించడానికి, పరిశీలించడానికి విద్యా శాఖకు ఒక అపూర్వమైన అవకాశం లభించింది; ఈ చర్చలు ఎంతో ఉత్సాహకరంగా వున్నాయి రాష్ట్రస్థాయిలో సమ్మేళనం ఒకటి ఏర్పాటైంది. ఆందులో విద్యావేత్తలు, సాధారణ ప్రజలు పాల్గొన్నారు.

ఈ చర్చల మూలంగా ఉత్పన్నమైన కొన్ని నిర్ణయాలను యీ సంవత్సరం అమలుపర్చాలనేదే మా ప్రగాఢ వాంఛ.

రెండవ విద్యా సర్వే :— కేంద్ర ప్రభుత్వ విద్యా మంత్రాంగ శాఖ వారి కోరికపై 1965 అగష్టు మాసంలో రాష్ట్రంలో రెండవ విద్యా సర్వే ప్రారంభించబడింది.

సర్వే ప్రథమ దశ క్రింద యీ క్రింది వివరాలు బ్లాకు, జిల్లా మరియు రాష్ట్ర స్థాయిలలో సేకరించడం, పట్టీ రూపంలో వ్రాయడం, పరిశీలించడం జరిగింది.

1. నివాసాలు — వాటి సంఖ్య, జనాభా, ఒకటి కంటె ఎక్కువ నివాసం గల గ్రామాలవిషయంలో ప్రధాన నివాసంనుండి చిన్నచిన్న నివాసాలకు గల దూరాలు.

2 వివిధ దశలలో గల పాఠశాలల దగ్గర నివాసాలు.

3. ప్రాథమిక/మాధ్యమిక/సెకండరీ దశలలో విద్యా సౌకర్యాలు లేని నివాసాల విషయంలో పొరుగు గ్రామాలలో ఎంత దూరంలో పాఠశాల సౌకర్యాలు (ప్రాథమిక / మాధ్యమిక / సెకండరీ) లభ్యమవుతాయో ఆ దూరాలు.

పాఠశాలలు లేని నివాసాలలో వుండే పిల్లలు పాఠశాలలకు వెళ్ళడానికి నడవవలసిన దూరాలు.

5. పాఠశాలలు వాటిలో తరగతులు, వాటి నిర్వహణ, ఉపాధ్యాయులు, విద్యార్థులు, పాఠశాల భవనాలు, ఆటస్థలాలు.

సేకరించిన వివరాలను రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల విద్యా అవసరాలను దృష్టిలో వుంచుకొని, పాఠశాలలను నెలకొల్పడానికి సూత్రాలను రూపొందించడం జరిగింది. ప్రస్తుతం రాష్ట్ర సర్వే నివేదిక తయారవుతున్నది. అది త్వరలో పూర్తి చేయబడగలదని ఆశించబడుతున్నది

నాల్గవ పంచవర్ష ప్రణాళికా కాలంలో రాష్ట్ర సర్వే యూనిటు 40 శాతం కేంద్ర సహాయంతో కేంద్ర సహాయంచేసే పథకంగా కొనసాగుతున్నది.

రాష్ట్ర సర్వే యూనిట్టు రెండవ విద్యా సర్వే ప్రథమ దశనుబట్టి క్రొత్త పాఠశాలలను ఎక్కడ నెలకొల్పవలసిందనే విషయాన్ని నిర్ణయించడం, జిల్లా అభివృద్ధి

ప్రణాళికలను తయారుచేయడం, రెండవ అఖిల భారత విద్యాసర్వేయొక్క 2వ దశ క్రింద పనిని రూపొందించడం చేయగలదని ఆశించబడుతున్నది

పరిపాలన :—1966–67 సంవత్సర కాలంలో పరిపాలనాపరంగా సాధించినవి గణనీయంగానే వున్నాయి రాష్ట్రంలోని జిల్లా విద్యా శాఖాధికార్లు తాలూకు 21 కార్యాలయాల్లో ఒకటి మినహా అన్నింటిలోను విద్యాశాఖ సంచాలకుడు జరిపిన క్రమబద్ధమైన తనిఖీ మూలంగా ప్రధాన కార్యస్థానంలోను, జిల్లాలలోని భవిష్యత్తులో పరిపాలనకు ఉపయోగించడంకోసం ఒక సంపుటి రూపంలో తీసుకురావటానికి కొంత విలువైన సమాచారం లభించింది

సాంకేతిక విద్య :—అవసరమైవుండే పరికరాలను, వసతిని, సిబ్బందిని సమకూర్చడంద్వారా యింతకుముందు సంవత్సరాలలో ప్రారంభించిన సంస్థలను ఏకీకరించడానికి నాల్గవ ప్రణాళికా కాలంలో అత్యధిక ప్రాదాన్య మివ్వబడింది కళలతో సహా సాంకేతికవిద్యకు నాల్గవప్రణాళిక వినియోగం రు 4 25 కోట్లలోనుండి 1966-67కు రు 71 లక్షలు కేటాయించడం జరిగింది అయితే వ్యయకర్తల చర్యల మూలంగా నాల్గవ ప్రణాళికలో మొట్టమొదట చేర్చబడిన కొన్ని పథకాలను వదలివేయడంద్వారా యిది వాస్తవంగా రు. 63,48 లక్షలకు తగ్గించబడింది. అన్ని స్థాయిలలోను సంస్థలకు అవసరమైనపరికరాలను సమకూర్చడానికిగాను యిందులో సుమారు 5 శాతం ఖర్చుపెట్టబడింది మిగతా మొత్తం నిర్మాణ కార్యక్రమానికి, కొనసాగుతున్న పథకాలపైన, 1966-67 లో చేపట్టిన కొన్ని క్రొత్త పథకాలపైన ఇదివరకే నిర్ణయించు కొన్న వ్యయానికి వినియోగింపబడింది

ఏకీకృత కార్యక్రమంలో భాగంగా నాలుగవ ప్రణాళికా పథకాలలో ప్రమాణాభివృద్ధి పథకాలకు అత్యధిక ప్రాధాన్యం యివ్వబడింది. ఈ కారణాన్ని పురస్కరించుకొని భౌతిక లక్ష్యాల విషయంలో 1966–67 వార్షిక ప్రణాళికా కార్యక్రమం చాలా వరకు పరిమితం చేయబడింది. 1966-67 లో అదనంగా ఈక్రింది సీట్లు మాత్రమే కల్పించబడ్డాయి.

| | | |
|---|---|---|
| డిగ్రీ స్థాయి | ... | 120 సీట్లు |
